జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 07 ఆగస్టు 2025 | సంపుటి: 18 | సంచిక: 152 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , శ్రావణ మాసము , దక్షణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:05 AM , సూర్యాస్తమయం : 06:45 PM. దిన ఆనందాది యోగము : ధాత్రి యోగము, ఫలితము: కార్యజయం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ప్రధాని మోడీ చైనా పర్యటన

### ఆగస్టు 31నుంచి రెండ్రోజుల పర్యటన

న్యూఢిల్లీ,ఆగస్ట్6(ప్రజాజ్యోతి): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చైనా పర్యటన ఖరారైంది. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకూ.. రెండు రోజుల పాటూ చైనాలో ప్రధాని పర్యటించనున్నారు. అక్కడ టియాంజిన్‌లో జరగనున్న షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. ఇక చైనా పర్యటన అనంతరం ప్రధాని మోదీ జపాన్ పర్యటనకు

మిగతా1 2లో..

## సృష్టి ఫెర్టిలిటీ కేసులో 17 మంది అరెస్టు

హైదరాబాద్,ఆగస్టు6(ప్రజాజ్యోతి): గోపాలపురం సృష్టి ఫెర్టిలిటీ హాస్పిటల్ కేసులో తాజాగా 6 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు, వారిని రిమాండ్‌కు తరలించారు. ఇప్పటివరకు మొత్తం 17 మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు సమాచారం. అరెస్ట్ అయిన వారిలో డాక్టర్లు, ఏజెంట్లు ముఖ్యంగా మహిళా ఏజెంట్లు అధికంగా ఉన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా

మిగతా 2లో..

## భారత్‌పై మరోమారు ట్రంప్ బాంబు

- అదనంగా మరో 25శాతం సుంకాల విధింపు
- ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై అధ్యక్షుడి సంతకం

వాషింగ్టన్,ఆగస్ట్ 6(ప్రజాజ్యోతి): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో బాంబు పేల్చారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు జరుపుతున్న భారత్‌పై మరో 25 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే భారత్‌పై 25 శాతం ప్రతీకార సుంకం విధించారు. దీంతో భారత్ నుంచి దిగుమతయ్యే ఉత్పత్తులపై 50 శాతం సుంకం వర్తించనుంది. ఈ మేరకు బుధవారం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకం చేశారు. రష్యా చమురు కొనుగోళ్ల విషయంలో అక్కసు వెళ్లగక్కుతున్న ట్రంప్.. 24 గంటల్లో భారత్‌పై భారీ టారిఫ్ వేస్తానని మంగళవారం



మిగతా 2 లో..

## జాతీయ ప్రయోజనాల విషయంలో రాజీపడేది లేదు

- మా ప్రజల బాగోగులే మాకు ముఖ్యం
- విదేశాంగశాఖ ప్రతినిధి స్పష్టీకరణ
- ట్రంప్ అదనపు సంకాలపై మండిపడ్డ భారత్

న్యూఢిల్లీ,ఆగస్ట్ 6(ప్రజాజ్యోతి): భారత్ ఉత్పత్తులపై అదనపు సుంకాలు విధిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. దీన్ని దురదృష్టకరమైన చర్యగా పేర్కొంది.అదనపు సుంకాల విధింపును అన్యాయం, అసమంజసమైనవిగా భారత విదేశాంగశాఖ తన ప్రకటనలో పేర్కొంది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.రష్యా నుంచి భారత్ చమురు దిగుమతులను అమెరికా లక్ష్యంగా చేసుకుంది. ఈ వ్యవహారంపై మా వైఖరిని ఇప్పటికే స్పష్టం చేశాం.

మిగతా 2 లో..

# బీసీ రిజర్వేషన్లపై మీకెందుకు కక్ష?

- తెలంగాణపై గుజరాతీల పెత్తనం ఏంది?
- 42శాతం రిజర్వేషన్లు ఇస్తారా.. గద్దె దింపాలా?
- మోడీపై నేరుగా విమర్శలు గుప్పించిన రేవంత్
- జంతర్‌మంతర్ ధర్నాలో ఉద్వేగ పూరిత ప్రసంగం
- బీజేపీ, బీఆర్ఎస్ తీరును తూర్పారాపట్టిన సీఎం
- పార్లమెంట్‌లో బీసీ బిల్లుపై చర్చ జరగాలి
- మోడీని గద్దె దించితేనే బీసీ బిల్లు సాధ్యం
- ఢిల్లీలో మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ,ఆగస్ట్6(ప్రజాజ్యోతి): బీసీ రిజర్వేషన్ల బిల్లులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపకపోతే.. ప్రధాని మోడీని గద్దెదించి, రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుని బీసీ రిజర్వేషన్లు సాధించుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ మెడలు వంచేందుకే ఢిల్లీలో మహాధర్నా చేపట్టామని.. కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లులకు ఆమోదం తెలకపపోతే ప్రధాని మోడీని గద్దె దింపుతామని హెచ్చరించారు. బీజేపీ మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ చెప్పినా మోడీ ప్రధాని పదవి వదులుకోవడం లేదని.. 75 ఏళ్ల నిబంధన ఆయనకి వర్తించదా అని ప్రశ్నించారు. మోడీ గద్దె దిగినా.. దిగకపోయినా.. 2029లో మేమే ఆయనను గద్దె దింపి.. రాహల్ గాంధీని ప్రధానిని చేసుకుంటామని..ఇదే మా శపథమని

మిగతా 2 లో..

## బీసీ బిల్లును రాష్ట్రపతి ఆమోదిస్తే గొప్ప ముందడుగు

- ఎక్స్ వేదికగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ వెల్లడి
- బీసీ బిల్లుకు డీఎంకే ఎంపీ కనిమొళి మద్దతు
- తెలంగాణ రిజర్వేషన్ పోరాటానికి మా మద్దతు
- మహాధర్నాకు హాజరై సంఘీభావం ప్రకటన

న్యూఢిల్లీ,ఆగస్ట్6(ప్రజాజ్యోతి): కులగణన ఆధారంగా సామాజిక న్యాయం కోరుతున్నామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. దిల్లీలో తెలంగాణ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బీసీ ధర్నాపై ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. బీసీ బిల్లును రాష్ట్రపతి ఆమోదించాలనే డిమాండ్‌తో ధర్నా జరిగినట్లు

మిగతా 2 లో..

## బీసీలపై కాంగ్రెది దొంగ ప్రేమ

- 50ఏళ్ల పాలనలో బీసీలకు ఎనలేని నష్టం
- కేంద్ర మంత్రి బండిసంజయ్



హైదరాబాద్, ఆగస్టు6(ప్రజాజ్యోతి): 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఏనాడైనా బీసీలను పట్టించుకున్న దాఖలాలు ఉన్నాయా?.. సీఎంను చేసిన లెక్కలు ఉన్నాయా ఉంటే చెప్పాలని కేంద్ర మంత్రి బండిసంజయ్ ప్రశ్నించారు. ముస్లిం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ ధర్నా చేస్తోందని ఆరోపణలు చేశారు. ఇది కామారెడ్డి డిక్లరేషన్ కానే కాదని.. ముమ్మాటికీ ముస్లిం

మిగతా 2 లో..

## కాంగ్రెస్ ఢిల్లీ ధర్నా అట్టర్ ఫ్లాప్

- రాహుల్, ఖర్గేలు డుమ్మా కొట్టడమే నిదర్శనం
- మాజీమంత్రి హరీష్‌రావు విమర్శలు

హైదరాబాద్,ఆగస్ట్6(ప్రజాజ్యోతి): బీసీలకు 42శాతం కోటా పేరిట సీఎం రేవంత్ రెడ్డి అండ్ బ్యాచ్ ఢిల్లీ వెళ్లిన చేసిన డ్రామా అట్టర్ ఫ్లాప్ అయ్యిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ఢిల్లీ వేదికగా నిర్వహించిన దొంగ దీక్షకు.. కూతవేటు దూరంలో ఉండి రాహుల్ గాంధీ రాలేదని.. మాకు బీసీల కన్నా బిహారే ముఖ్యమని ఏఐసీసీ

మిగతా 2 లో..

## ఉత్తరాది రాష్ట్రాలను ముంచెత్తుతున్న వరదలు

- చిక్కుకుపోయిన యాత్రికులు
- వరదల్లో 28మంది కేరళ పర్యాటకుల గల్లంతు
- ధరాలీలో కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్



ఢిల్లీ, ఆగస్టు 6(ప్రజాజ్యోతి): హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలను ఆకస్మిక వరదలు చుట్టుముడుతున్నాయి. ఉత్తరకాశీ జిల్లాలో జలవిలయం బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా హిమాచల్ ప్రదేశ్‌లో మెరుపు వరదలు బీభత్సం సృష్టించాయి. హిమాచల్ రాష్ట్ర వ్యాప్తంగా గతకొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. టాంగ్లింగ్ ప్రాంతంలో కురిసిన వర్షం కారణంగా కిన్నెర్ కైలాష్ యాత్ర మార్గంలో ఆకస్మిక వరదలు సంభవించాయి. ఈ వరదల్లో వందలాది మంది యాత్రికులు పర్వత మార్గంలో చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. సాహసోపేతమైన ఆపరేషన్ చేపట్టారు. రోప్‌వే సాయంతో దాదాపు 413 మంది యాత్రికులను రక్షించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. కాగా, రెండు రోజుల నుంచి హిమాచల్‌లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు చాలాచోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి. ఈ కారణంగా దాదాపు 450 రోడ్లను అధికారులు మూసివేశారు. ముఖ్యంగా మండి జిల్లా

మిగతా 2 లో..

## ఓటర్ల లిస్టుపై వివరణ ఇవ్వండి

### ఈసీకి సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ, ఆగస్టు6(ప్రజాజ్యోతి): బిహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జరిపిన ఎన్నికల కమిషన్ ఈనెల 1న ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. 65 లక్షల మందిని

మిగతా 2 లో..



## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఆర్టీఏ

జగిత్యాల, ఆగస్టు6(ప్రజాజ్యోతి): తమ విధులను సక్రమంగా నిర్వర్తించటానికి కొందరు అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు పక్కా వల పన్ని ఓ అధికారిని పట్టుకున్నారు. మరికొద్ది రోజుల్లో పదవీ విరమణ చేయబోతున్న ఓ జిల్లా అధికారి లంచం తీసుకుంటూ ఏసీబీక చిక్కారు. జగిత్యాల జిల్లాలో జరిగిన ఘటన వివరాలు.. జిల్లా రవాణాశాఖాధికారి భద్రునాయక్

మిగతా 2 లో..

## సంధ్యథియేటర్ తొక్కిసలాట ఘటన

### తెలంగాణ సీఎస్‌కు ఎన్‌హెచ్ఆర్‌సీ నోటీసు

హైదరాబాద్,ఆగస్ట్6(ప్రజాజ్యోతి): అల్లు అర్జున్ పుష్ప-2' సినిమా విడుదల సందర్భంగా హీరో అల్లు అర్జున్ అతిథిగా వచ్చారు. దీంతో తమ అభిమాన హీరోను చూస్తేందుకు వేల సంఖ్యలో ఫ్యాన్స్ అక్కడకు వచ్చారు. ఈ క్రమంలో తొక్కిసలాట జరిగి.. ఒక మహిళ ప్రాణాలు కోల్పోయింది. తాజాగా

మిగతా 2 లో..

## సీఎం పదవి ఆయనకే.. నిధులు కొడంగల్ కేనా..!?

- అవసరమైతే మళ్లీ మునుగోడు ఉప ఎన్నికకు సిద్ధం
- నిదిలివ్వకుంటే సెక్రటేరియట్ వద్ద రాస్తారోకో చేస్తా
- యుద్ధానికి పదివేల మంది సిద్ధంగా ఉండాలి
- నాకంటే జూనియర్లకు మంత్రి పదవులు ఇచ్చారు
- నాకు మంత్రి ఇస్తానని హై కమాండ్ మాటతప్పింది
- సీఎం రేవంత్ రెడ్డి చుట్టూ 20 మంది ఆంధ్ర దోపిడీదారులు
- రాష్ట్రాన్ని దోచుకు తింటున్న రేవంత్ రెడ్డి అనుచరులు
- సమయం వచ్చినప్పుడు సీఎం బండారం బయటపెడతా

12 లో

సీఎం రేవంత్ పై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాట్ కామెంట్స్

అధికార కాంగ్రెస్ పార్టీలో రాజగోపాల్ రెడ్డి రాజకీయ దుమారం




## పార్టీ ఆదేశాల మేరకు పనిచేశా

- ఫామ్‌హౌజ్‌లో వందకోట్లకు అమ్ముడుపోలే
- ప్రజలను మరచి విన్యాసాలు చేస్తున్న పార్టీలు
- మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సంచలన వ్యాఖ్యలు

నాగర్ కర్నూలు,ఆగస్ట్ 6(ప్రజాజ్యోతి): గతంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఏం ఆదేశిస్తే అదే తాను చేశానని బీఆర్ఎస్‌ను వీడిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు.. ఆ పార్టీపై సంచలన వ్యాఖలు చేశారు. పేదరిక నిర్మూలన.. ప్రజల పక్షమే తన పంతమని పేర్కొన్నారు. తనకు.. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల అది నాయకత్వం నుంచి పిలుపు వచ్చిందన్నారు. కానీ తన వాయిస్ ప్రజల పక్షాన బతికి ఉండాలంటే.. స్వేచ్ఛ ఉన్న పార్టీ తనకు కావాలని పేర్కొన్నారు. తొందరలో తన దారి ఏమిటో నిర్ణయిస్తానని స్పష్టం చేశారు. బుధవారం నాగర్ కర్నూలులో గువ్వల బాలరాజు విలేకర్లతో మాట్లాడుతూ.. అసమర్థ నాయకత్వం కుట్రలు చేసి



మిగతా 2 లో..

# సంపాదకీయం

## ట్రంప్ విపరీత ధోరణులకు సవాల్ విసరాలి !

ట్రంప్ విపరీత ధోరణి ప్రపంచానికి పెను సవాల్ కానుంది. ట్రంప్ అనుసరిస్తున్న విధానాలు చూస్తుంటే అమెరికాకు గులాంగిరీ చేయాలన్న ధోరణి కనిపిస్తోంది. వివిధ దేశాలపై అక్కసు వెళ్లగక్కడం, విపరీతంగా సుంకాలు విధించడం, మేం చెప్పినట్లుగానే నడచుకోవాలనడం, ఫలానాదేశంతో వాణిజ్యం చేయవద్దు, అమెరికా వచ్చే విద్యార్థులపై ఆంక్షలు పెట్టడం వంటివన్నీ పిచ్చోడి చేతిలో రాయిలా ఉన్నాయి. ఇంత దారుణంగా గతంలో ఏ రాజ్యాధినేతా వ్యవహరించలేదు. ఎవరు ఎవరితో వ్యాపార్యం చేయాలో నిర్ణయించ డానికి ట్రంప్ ఎవరు. మార్కెట్లో సరుకులు ఎక్కడ కొనాలన్నది ట్రంప్ ఆదేశిస్తే ఎలా? ఏ దేశమైనా తాను ఉత్పత్తి చేసే సరుకులను ఇతర దేశాలకు ఎగుమతి చేస్తుంది. తనకు అవసరమైన వస్తువులను అనువైన ధరలకు ఇచ్చే దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. వ్యాపారా, వాణిజ్య పరంగా ఆయా దేశాలకు ఉన్న స్వేచ్ఛ ఇది. ఎక్కడి నుంచి ఎంతకు కొనాలో, సుంకాలు ఎంతెంత ఉండాలో ఏ దేశమూ ఏకపక్షంగా నిర్ణయించజాలదు. అమెరికా ఆధిపత్య ధోరణి ఈ ప్రాథమిక నియమానికి భిన్నంగా ఉంది. ఇతర దేశాలతో పోలిస్తే రష్యా అత్యంత చౌకగా ముడి చమురు, సహజ వాయువును సరఫరా చేస్తోంది. భారత్, చైనా తమ అవసరాలకు రష్యా నుంచి కొనుగోలు చేస్తున్నాయి. అమెరికా అనుంగు ఆయిల్ కంపెనీలకు ఇది నష్టదాయకంగా పరిణమించి ఉండవచ్చు. దీంతో, రష్యాతో ఎలాంటి వాణిజ్య లావాదేవీలు జరిపినా ఊరుకునేది లేదని నెలరోజుల క్రితం అమెరికా హూంకరించింది. అమెరికా బెదరింపులకు అనుకూలంగా తలూపితే మన వ్యవసాయ, పాడి పరిశ్రమ రంగాలకు తీవ్రమైన నష్టం జరుగుతుంది. పెట్రో ధరలు పెచ్చు పెరిగి, నిత్యావసరాలపైనా ఆ భారం పడుతుంది. ఇప్పటికే నిరుద్యోగం, అల్పాదాయాలు, అధిక ధరలతో సతమతమవుతున్న దేశ ప్రజానీకానికి ఇది మరింత దుర్భర స్థితిని కలిగిస్తుంది. కాబట్టి మోడీ ప్రభుత్వం దేశ సార్వభౌమత్వాన్ని నిలబెట్టేలా అమెరికాకు గట్టి సమాధానం చెప్పాలి. దేశ ప్రగతికి, ప్రజలకు నష్టం కలిగించే వాణిజ్య ఒప్పందాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించకూడదు. నష్టదాయక ఒప్పందాలకు లొంగకుండా గొంతెత్తాలి! అమెరికాను బ్యాన్ చేసే దాకా పోరాడాలి. ఇదే సందర్భంలో నాటో కూటమి సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే కూడా తీవ్రమైన పరిభాషతో మన దేశాన్ని హెచ్చరించాడు. రష్యాతో వాణిజ్య వ్యాపారాలను వెంటనే నిలిపేయాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి వస్తుందని బెదిరింపులకు తెగించాడు. ఒక సర్వ సత్తాక స్వతంత్ర దేశాన్ని ఇలా బెదిరించటానికి అతడికున్న హక్కు ఏమిటి. ఇలాంటి పెడ ధోరణులను సహించడం సరికాదు. ఆదిలోనే తుంచేయాలి. అంతేనా అంటే మనతో శతృత్వం పెంచుకున్న పాక్‌ను చేరదీయడం, దానికి ఆయుధ సంపత్తిని, ఆయిల్‌ను పంపడం, ఆర్థిక సాయం చేయడం పాముకు పాలు పోసి పెంచడం తప్ప మరోటి కాదు. అమెరికాలో ట్విన్ టవ్స్ కూల్చివేతను ట్రంప్ మరచినట్టు ఉన్నాడు. పాక్‌ను పెంచి పోషిస్తున్న ట్రంప్‌కు గుణపాటం తప్పదు. ఒకపక్క మోడీ తానే ట్రంప్‌కు ప్రియమైన మిత్రుడైనట్టు పోజులిస్తుంటే- అమెరికా నుంచి ఈ తరహా పరోక్ష, ప్రత్యక్ష అదిలిం పులూ, ఒత్తిళ్లలో అర్థమేమిటన్నది విశ్లేషించాలి. ఇలాంటి ధోరణులపై భారత్ తక్షణం స్పందించాలి. ఆధిపత్య ధోరణికి అహంకారమూ, అరాచకమూ తోడైతే ఎలా ఉంటుందో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీరుతెన్నులను పరికిస్తే అర్థమవుతుంది. ట్రంప్‌ను మోసిన ఎలాన్ మస్క్‌నే మోసం చేసిన ఘనుడు ట్రంప్. ఎన్నికల ముందు మస్క్‌తో దోస్తానా కట్టి డబ్బులు ఖర్చు పెట్టించి ఇప్పుడు మస్క్‌కే మస్కా కొట్టాడంటే ట్రంప్ ఎంతటి ద్రోహియో అర్థం చేసుకోవాలి. తాను అనుకుంటున్నట్టుగా ప్రపంచాన్ని నడిపించాలని అనుకుంటున్నాడు. అందుకే సుంకాలతో బెదరిస్తూ.. కర్రపెత్తనం చెలాయించాలని చూస్తున్నట్లుగా ఉంది. దీనికి ప్రపంచ దేశాలు ఏకమై ఎదురుదాడికి దిగాలి. నిజానికి భారత్ గట్టిగా పిలుపునిస్తే ఎక్కడో పడిపోతాడు. రెండోసారి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచీ పేట్రేగుతున్న తీరును మొగ్గలోనే తుంచేయాలి. అధిక సుంకాలు విధిస్తానని గత ఏప్రిల్‌లోనే ఇండియా, చైనా, బ్రెజిల్, మెక్సికో, కెనడా సహా 30 దేశాలను బెదిరించిన ట్రంప్ చైనా తదితర దేశాల నుంచి ఎదురు సుంకాలు గొంతెత్తటంతో- అమలుకు 90 రోజులు గడువంటూ మిన్నకున్నాడు. ఒకపక్క ఇండియా - అమెరికా మధ్య చర్చలు జరుగుతుండగానే- మన ఎగుమతులపై 25 శాతం సుంకాలను విధించటం, ఇది ఆగస్టు 1 నుంచే అమల్లోకి వస్తుందంటూ ఏకపక్షంగా ప్రకటించటం అమెరికా ఆధిపత్య ధోరణికి, ట్రంప్ అహంకార వైఖరికి నిదర్శనంగా చూడాలి. ఏదోవిధంగా మనదేశంపై తీవ్ర ఒత్తిడి తెచ్చి, తమ వాణిజ్య ప్రయోజనాలను సాధించాలన్నది అమెరికా వ్యూహంగా ఉన్నట్లుగా ఉంది. అయితే ట్రంప్ పెడధోరణిని అక్కడి ప్రజలే సహించడం లేదు. దీనికి భారత్ నుంచి సరైన, దీటైన సమాధానం ఇవ్వటం చాలా అవసరం. అవసరమైతే అన్నదేశాలను కూడగట్టాలి. ట్రంప్ తెంపరితనాన్ని ఎండగట్టాలి. అమెరికా ఫస్ట్ అన్న నినాదం తలకెత్తుకున్న ట్రంప్... ముంచుకొస్తున్న ఆర్థికమాంద్యం నుంచి తప్పించుకోవటానికి అధిక సుంకాలు విధించటం, యుద్ధ భయాలను పెంచటం ఓ గొప్ప పరిష్కారంగా ఎంచుకొని ఆ దిశగా పావులు కదుపుతున్నాడు. ఇది సహించాల్సిన అవసరం లేదు. విస్తారమైన వ్యాపార అవకాశాలు ఉండడంతో మనదేశంలోకి తమ వ్యవసాయ, డైరీ ఉత్పత్తులతో ముంచెత్తాలని అమెరికా తీవ్ర ఒత్తిడి తెస్తోంది. మోడీ ప్రభుత్వం ఆ ఒత్తిళ్లకు తలొగ్గి, ఇప్పటికే లక్షల కోట్ల విలువైన ఆయుధాల కొను గోలుకు, చమురు దిగుమతికి అంగీకరించింది. మరింత వాణిజ్య చొరబాటుకు ట్రంప్ పరివారం మంత్రాంగం నడుపుతోంది. వ్యవసాయ, పాల ఉత్పత్తులు, ఔషధ రంగాల్లోకి తన కార్పొరేట్ తాబేదార్లను దించాలని ప్రయత్నిస్తోంది. ఈ పన్నాగంతోనే తీవ్ర ఒత్తిళ్లకు, పెత్తందారీ పోకడలకు దిగుతోందని అర్థం చేసుకోవచ్చు. వీటికి తలొగ్గకుండా మేకిన్ ఇండియా అంటున్న మోడీ గట్టిగా స్వదేశీ నినాదంతో ముందుకు సాగాలి. నిలబడి కొట్లాడాలి. మనదేశంలో మన వస్తువులే వాడితే ప్రపంచ దేశాల పెత్తనం ఉండదు. ట్రంప్ తలనొప్పి ఉండదు. భారత టెక్కీలు అమెరికా వీడితే మన పవర్ ఏమిటో తెలుస్తుంది.

# ఉత్తరాది రాష్ట్రాలను ముంచెత్తుతున్న వరదలు

మొదటిపేజీ తరువాయి..

అత్యంత ప్రభావితమైంది. ఇక్కడ దాదాపు 295 రోడ్లు మూసుకుపోయాయి. ఇక సిమ్లాలోని చక్కీమోర్ వద్ద కొండచరియలు విరిగిపడటంతో కీలకమైన చండీగఢ్-సిమ్లా జాతీయ రహదారిని అధికారులు మూసివేయాల్సి వచ్చింది. రాష్ట్రంలో రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉనా, కాంగ్రా, మండి, సిర్మౌర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ మేరకు ఆ నాలుగు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఉత్తరాఖండ్ రాష్ట్రం ఉత్తరకాశీ జిల్లాలోని ధరాలీ గ్రామంలో సంభవించిన జలప్రళయంలో ఇండ్లకు ఇండ్లే కొట్టుకుపోయాయి. ఆ ఇండ్ల స్థానంలో భారీగా బురద పేరుకుపోయింది. ప్రళయంలో ఇప్పటికే నలుగురు మరణించారు. దాదాపు 60 మంది గల్లంతయ్యారు. దాంతో గల్లంతైన వారి ఆచూకీ కోసం ఇండియన్ ఆర్మీ గాలిస్తోంది. మంగళవారం క్లౌడ్‌బస్ట్ కారణంగా ఖీర్ గంగా నది ఉప్పొంగింది. దాంతో నది పక్కనే ఉన్న ధరాలీ గ్రామాన్ని వరద ముంచెత్తింది. అకస్మాత్తుగా వచ్చిన వరదతో ఆ గ్రామంలో ఇళ్లకుఇళ్లే కొట్టుకుపోయాయి. పలు ఇళ్లను బురద కప్పేసింది. భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. ఊహించని జలప్రళయంతో ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పరుగులు తీశారు. ఈ విపత్తువల్ల ధరాలీ గ్రామానికి చెందిన దాదాపు 60 మంది గల్లంతయ్యారు. నలుగురు మృతిచెందారు. సమాచారం అందుకున్న ఆర్మీ, ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి. గల్లంతైన వారి కోసం గాలిస్తున్నారు. బుధవారం కూడా రెస్క్యూ టీమ్స్ గాలింపులు కొనసాగిస్తున్నాయి. ఈ ఘటనలో కేరళకు చెందిన 28 మంది పర్యాటకుల బృందం గల్లంతు అయినట్లు- తెలుస్తోంది. ఉత్తరకాశి నుండి గంగోత్రికి బయలుదేరుతున్న సమయంలో వారు చివరిసారిగా తమతో మాట్లాడారని.. ఇప్పుడు వారి ఫోన్లు పనిచేయడం లేదని పర్యాటకుల బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంఘటనాస్థలంలో ప్రస్తుతం భారత సైన్యం, సహాయక బృందాల నేతృత్వంలో సహాయక చర్యలు ముమ్మరంగా జరుగుతున్నాయి. భారీ వరదలతో కొట్టు-కుపోయిన రోడ్లు, కూలిపోయిన వంతెనల కారణంగా సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. ధరాలి నుండి ఇప్పటివరకు 130 మందికి పైగా ప్రజలను రక్షించారు. అయితే, కేరళ పర్యాటక బృందం ఆచూకీ ఇంకా తెలియలేదు.

# భారత్‌పై మరోమారు ట్రంప్ బాంబు

మొదటిపేజీ తరువాయి..

ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా అన్నంత పనీ చేశారు. రష్యా నుంచి ప్రత్యక్షంగా, పరోక్షంగా చమురు కొనుగోళ్లు జరుపుతున్నందునే ఈ టారిఫ్ విధిస్తున్నట్లు- ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో ట్రంప్ స్పష్టంగా పేర్కొన్నారు. ప్రతీకార సుంకాల్లో భాగంగా ఇప్పటికే విధించిన 25 శాతం సుంకాలు ఆగస్టు 7 నుంచి అమల్లోకి రానుండగా.. కొత్తగా విధించిన 25 శాతం అదనపు సుంకాలు ఆగస్టు 27 నుంచి వర్తింపజేస్తున్నట్లు ట్రంప్ తన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో పేర్కొన్నారు. ఒకవేళ ఈ సుంకాలకు ప్రతీకారంగా భారత్ ఏదైనా సుంకాలు వడ్డించాలని ప్రయత్నిస్తే ఈ టారిఫ్‌లను అధ్యక్షుడు సవరించొచ్చని వైట్‌హౌస్ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడంలో ఒక్కో దేశాన్ని తన దారికి తెచ్చుకునే ఎత్తుగడలో భాగంగా ట్రంప్ ఇప్పటికే పలు దేశాలపై సుంకాలు విధించారు. తాజాగా రష్యా చమురును కొనుగోళ్లను నిలిపివేయలేదన్న కారణంతో భారత్‌పై ఏకంగా 50 శాతం టారిఫ్ మోపారు. దీంతో చైనా తర్వాత ఆసియాలో అత్యధిక టారిఫ్‌లు ఎదుర్కొంటు-న్న దేశంగా భారత్ నిలిచింది. ప్రస్తుతం చైనా ఉత్పత్తులపై 51 శాతం సుంకం అమెరికా విధిస్తోంది. మలేసియాపై 25 శాతం, శ్రీలంకపై 30, వియత్నాంపై 20 శాతం, ఇండోనేసియాపై 19 శాతం చొప్పున ట్రంప్ టారిఫ్ విధించారు. వాణిజ్య ఒప్పందంలో భాగంగా జపాన్‌పై 15 శాతం టారిఫ్ ప్రకటించారు. ఈ మేరకు బుధవారం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకం చేశారు. రష్యా చమురు కొనుగోళ్ల విషయంలో భారత్‌పై అక్కసు వెళ్లగక్కుతున్న ట్రంప్.. 24 గంటల్లో భారత్‌పై భారీ టారిఫ్ వేస్తానని మంగళవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రతీకార సుంకాల్లో భాగంగా ఇప్పటికే విధించిన 25 శాతం సుంకాలు ఆగస్టు 7 నుంచి అమల్లోకి రానుండగా.. కొత్తగా విధించిన 25 శాతం అదనపు సుంకాలు ఆగస్టు 27 నుంచి వర్తింపజేస్తున్నట్లు- ట్రంప్ తన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో పేర్కొన్నారు.

# ఓటర్ల లిస్టుపై వివరణ ఇవ్వండి

మొదటిపేజీ తరువాయి..

ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించినట్టు ప్రకటించింది. దీనిపై సుప్రీంకోర్టు బుధవారంనాడు ఈసీకి ఆదేశాలు జారీ చేసింది. తొలగించిన 65 లక్షల ఓటర్ల వివరాలను ఆగస్టు 9వ తేదీలోగా తమకు సమర్పించాలని ఆదేశించింది. బిహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్‌ను అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ అనే ఎన్‌జీఓ గతంలో సుప్రీంకోర్టులో సవాలు చేసింది. ముసాయిదా ఓటర్ల జాబితా అనంతరం మరోసారి కోర్టును ఆశ్రయించింది. రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితాను ఇచ్చినప్పటికీ ఓటర్ల తొలగింపునకు కారణాలు చెప్పలేదని ఎన్‌జీపీ తరఫు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టుకు తమ వాదనలు వినిపించారు.

# పార్టీ ఆదేశాల మేరకు పనిచేశా

మొదటిపేజీ తరువాయి..

తనను ఓడించిందంటూ బీఆర్ఎస్ పార్టీపై మండిపడ్డారు. అన్యాయాన్ని ఎదిరించే పాత్రను ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ పోషించడం లేదన్ని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్యకర్తలకు కష్టకాలంలో పార్టీ అధినాయకత్వం అండగా ఉండాలని అభిప్రాయపడ్డారు. ప్రజలు ఏమి ఆశిస్తున్నారో అది చేయకుండా.. అధికార, ప్రతిపక్ష పార్టీలు మాటల యుద్ధం చేసుకుంటున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జీబీఆర్ రూ. 100 కోట్లకు అమ్ముడు పోలేదని స్పష్టం చేశారు. గువ్వల బాలరాజు అంటేనే ఒక సెన్సేషన్..జీబీఆర్ ఉన్నది ఉన్నట్టుగా మాట్లాడకూడదంటే ఒప్పుకోడంటూ తన అభిప్రాయాన్ని ఈ సందర్భంగా కుండ బద్దలు కొట్టారు. తనతో కలిసి రవాలంటూ ప్రజలకు ఈ సందర్భంగా గువ్వల బాలరాజు పిలుపునిచ్చారు. భారత రాష్ట్ర సమితికి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆగస్ట్ 4వ తేదీ అంటే సోమవారం రాజీనామా చేశారు. ఆ రాజీనామా లేఖను ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు పంపారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా బాలరాజు ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఆ పదవికి సైతం ఆయన రాజీనామా చేశారు. బిఆర్ఎస్‌కి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సోమవారం రాజీనామా చేశారు. ఆ రాజీనామా లేఖను ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు పంపారు. ఆ లేఖలో ఆయన కీలక విషయాలను ప్రస్తావించారు. పార్టీకి కు రాజీనామా నిర్ణయం అంత ఈజీగా తీసుకున్నది కాదన్నారు. ఎంతో ఆలోచించి.. ఎన్నో విషయాలను పరిగణలోకి తీసుకుని అనంతరం బాధతో పార్టీని వీడుతున్నట్లు- ఆ లేఖలో పేర్కొన్నారు. అయితే గత రెండు దశాబ్దాలుగా కేసీఆర్ నాయకత్వంలో పని చేయడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఆ సమయంలో తాను ఎన్నో విషయాలు నేర్చుకున్నానని పేర్కొన్నారు. కేసీఆర్ వల్లే తాను ఈ స్థాయికి వచ్చానని స్పష్టం చేశారు. కష్ట సమయంలో పార్టీని వీడడం బాధగా ఉన్నా.. భవిష్యత్తు కోసం తప్పడం లేదంటూ ఆ లేఖలో గువ్వల బాలరాజు వివరించారు. మరోవైపు.. గువ్వల బాలరాజు ఆడియో అంటూ ఒక కథనం మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అదీకాక మరికొద్ది రోజుల్లో భారతీయ జనతా పార్టీ కండువా కప్పుకోనున్నారన ప్రచారం సాగుతోంది. ఆయనతో పార్టీ బీఆర్ఎస్ పార్టీని వీడిన మాజీ ఎమ్మెల్యేలు ఇద్దరు సైతం గువ్వల బాలరాజు బాటలోనే నడవనున్నారనే ఒక చర్చ సైతం సాగుతోంది. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా బాలరాజు ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఆ పదవికి సైతం ఆయన రాజీనామా చేశారు.

# బీసీ బిల్లును రాష్ట్రపతి ఆమోదిస్తే గొప్ప ముందడుగు

మొదటిపేజీ తరువాయి..

చెప్పారు. కాంగ్రెస్ మహాధర్నాకు రాష్ట్రపతి స్పందిస్తారని ఆశిస్తున్నా. బీసీ బిల్లును రాష్ట్రపతి ఆమోదిస్తే గొప్ప ముందడుగు అవుతుంది. ఈ పోరాటం కేవలం తెలంగాణ కోసమే కాదు.. దేశంలోని అణగారిన వర్గాలందరి కోసం. ఈ ధర్నాకు హాజరైన ఇండియా కూటమి నేతలకు ధన్యవాదాలని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లు పెంపుకోసం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న పోరాటానికి డీఎంకే మద్దతు ఇస్తోందని ఆ పార్టీ ఎంపీ కనిమొళి అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ కోటా కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర జరుగుతోన్న మహాధర్నాకు హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన కనిమొళి.. రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాలకు అన్ని స్థాయిల్లో తమ మద్దతు ఉంటుందన్నారు. కాంగ్రెస్ చేస్తున్న ఈ పోరాటంలో తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్‌కు డీఎంకే మద్దతు ఉంటుందన్నారు. కాంగ్రెస్ ఒక పెద్ద తప్పును సరి చేస్తోందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కేంద్రం అభివృద్ధిని అడ్డుకుం టోందని విమర్శించారు. ప్రజల యోగక్షేమం కోసం తాము ఎల్లప్పుడూ మద్దత్తుగా ఉంటామన్నారు. రిజర్వేషన్ల పరిమితిని తక్షణమే సవరించాలని డిమాండ్ చేశారు కనిమొళి.. తరతరాలుగా వెనుకబడిన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయని చెప్పారు. పెరియార్ కాలం నుంచి రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ ఉందన్నారు. దేశంలో పోరాటం చేసి రిజర్వేషన్లు పెంచుకున్న ఏ-కై-క రాష్ట్రం తమిళనాడు అని తెలిపారు.



# బీసీ రిజర్వేషన్లపై మీకెందుకు కక్ష?

మొదటిపేజీ తరువాయి..

ఘాటు వ్యాఖ్యలు చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని 150 సీట్లకే పరిమితం చేస్తామని సవాల్ విసిరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ టీ-పీసీసీ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..రిజర్వేషన్లు 42 శాతం ఇవ్వాలని రెండు బిల్లులను ఆమోదించాం. ఆనాటి సీఎం కేసీఆర్ బీసీలపై కక్ష్య గట్టి తెలంగాణలో 50 శాతం మించకుండా చట్టం చేశారు. బలహీన వర్గాలకు అన్యాయం చేసే చట్టాన్ని తొలగించేందుకు ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును చట్టం చేసి గవర్నర్ రాష్ట్రపతికి పంపించారు. 50 శాతం క్యాప్‌ను తొలగించే ఆర్డినెన్స్ కూడా రాష్ట్రపతి దగ్గరకు వచ్చింది. నాలుగు నెలలు గడిచినా ఆమోదం లేదు. బీసీలకు అన్యాయం చేస్తుంటే గల్లీ నుంచి ఢిల్లీకి వచ్చి ధర్నా చేపట్టాం అని అన్నారు. హైదరాబాద్‌లో, తెలంగాణలో చేస్తే తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు మాత్రమే ఉంటుంది. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చేస్తే దేశ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు ఇస్తున్నారు. అదే విధంగా ఇండియా కూటమి పార్టీలు, నేతలు కూడా మద్దతు ఇస్తున్నారు. తెలంగాణ కోసం పార్లమెంటులో మోదీ సర్కార్?తో కొట్లాడుతామని ధర్నాకు వచ్చి అండగా నిలిచారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జోడో యాత్ర చేసి దేశానికి రాహుల్ హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో కులగణన చేస్తామని తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చారని అంటూ, ఆ హామీ మేరకు 42శాతం చట్టం చేశామని అన్నారు. కామారెడ్డిలో 42 శాతం బీసీ డిక్లరేషన్ ఇచ్చాం. రాహుల్ గాంధీ, సిద్ధరామయ్య కామారెడ్డిలో హామీ ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఏ ఒక్క ముఖ్యమంత్రి చేయని సాహసం మేము చేశాం. కేబినెట్ మంత్రులు నాకు అండగా నిలిచి 300 మంది సీఎంలు చేయలేని పనిని చేసే అవకాశం నాకు కల్పించారు. దేశానికే ఆదర్శంగా నిలబడటానికి తెలంగాణ సీఎంగా నాకు అవకాశం వచ్చింది. రాహుల్ గాంధీ సందేశాన్ని అందిపుచ్చుకుని.. జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించాం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. మోదీ సర్కార్ బిల్లులకు ఆమోదం తెలిపే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ, భాజపా నేతలు బీసీ రిజర్వేషన్ బిల్లులను అడ్డుకొని బలహీనవర్గాలకు అన్యాయం చేస్తున్నారని

రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు ఇస్తామంటే గుజరాత్ వారికి కడుపుమంట ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. గల్లీలో ఉండలేక దిల్లీలోనే తేల్చుకుందామని 'చలో దిల్లీ' చేపట్టామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎలాగైనా సాధిస్తామన్నారు. దిల్లీలో ధర్నాకు వంద మంది ఎంపీలు, ఇండియా కూటమి పార్టీలు మద్దతు ఇచ్చాయన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం 4 కోట్ల మంది ముక్త కంఠంతో విజ్ఞప్తి చేశారు. జంతర్ మంతర్ వేదికగా మోదీ, ఎన్డీయేకు సవాల్ విసురుతున్నా. మా డిమాండ్‌ను ఆమోదిస్తారా?మిమ్మల్ని గద్దె దించాలా? మా ఆలోచనలు, బిల్లులను తుంగలో తొక్కే అధికారం మీకు ఎవరిచ్చారు? మోదీ మన బద్ధశత్రువు.. బలహీనవర్గాలకు న్యాయం చేసే ఆలోచన ఆయనకు లేదు. ఆయన మోచేతి నీళ్లు తాగే కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రామచంద్రరావుకు ఏమైంది?తెలంగాణలో మీరు బలహీనవర్గాలను ఓట్లు అడగలేదా?ప్రజలతో మీ అవసరం తీరిపోయిందా?పేరు బంధం తెగిన తెరాస పేగు బంధం కూడా తెలంగాణతో తెగిందా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈసందర్భంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై మరోసారి విరుచుపడ్డారు సీఎం రేవంత్ రెడ్డి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పిస్తే.. ఆ రెండు పార్టీలు మోకాలడ్డేస్తున్నాయని ఫైర్ అయ్యారు. బలహీన వర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీలో మేం బిల్లులు ఆమోదిస్తే.. మా బిల్లును తుంగలో తొక్కే హక్కు మీకు ఎవరిచ్చారని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీసీ పేరుతో కాంగ్రెస్ డ్రామాలేస్తుందని డ్రామారావు అంటుండు. కానీ డ్రామాలు ఆడేదే కల్వకుంట్ల ఫ్యామిలీ అని తెలంగాణ రాష్ట్రమంతా తెలుసని రేవంత్ కౌంటర్ ఇచ్చారు. డ్రామా మీ కుటుంబంలో ఉంటే.. బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలనే చిత్తశుద్ధి మాకుందన్నారు. మీ ఇంట్లనే పరిస్థితి సక్కగ లేదు. ఒకరు బీసీలకు మద్ధతు అంటారు.. ఇంకొకాయన అసలు మాట్లాడరు.. మరొకరు మధ్యరకం అంటారు.. అటు- ఇటు- గానీ వాళ్లు నా గురించి మాట్లాతారా అని ఫైర్ అయ్యారు. వంద మీటర్ల గోతి తొవ్వి పాతిపెట్టినా మీకు బుద్ధి రాలేదని బీఆర్ఎస్‌ను కడిగిపారేశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లులకు అసెంబ్లీలో మద్దతు తెలిపిన బీఆర్ఎస్.. ఆ బిల్లులకు కేంద్రం ఆమోదం తెలపాలని ఢిల్లీలో కాంగ్రెస్ చేపట్టిన మహాధర్నాకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. బీసీల ఓట్లు- మీకు అవసరం లేదా.. బలహీనవర్గాల పట్ల ఇదేనా మీ చిత్తశుద్ధి అని నిలదీశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదించాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు నిలదీయట్లేదని ప్రశ్నించారు.

బలహీన వర్గాలకు అన్యాయం చేసే ఆ చట్టాన్ని తొలగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చిందని.. ఆ ఆర్డినెన్స్‌ను కూడా కేంద్ర ప్రభుత్వం తొక్కిపెట్టిందన్నారు. ఈ ధర్నాలు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యలే తదితరులు పాల్గొన్నారు. బీసీ బిల్లును కేంద్రం ఆమోదించకపోతే మోదీని గద్దె దించుతామని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. రాహుల్‌ను ప్రధానిని చేసి బిల్లు ఆమోదింప చేసుకుంటామని అన్నారు.

# సృష్టి ఫెర్టిలిటీ కేసులో 17 మంది అరెస్టు

మొదటిపేజీ తరువాయి..

ఉన్న డాక్టర్ నమ్రతపై ఒక్క గోపాలపురం పోలీస్ స్టేషన్‌లోనే 8 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఆమెతో పాటు ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ విద్యులతను కూడా పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు డాక్టర్ నమ్రతకు చెందిన బ్యాంక్ ఖాతాలు, హాస్పిటల్ అకౌంట్లు ఫ్రీజ్ చేశారు.

# ప్రధాని మోడీ చైనా పర్యటన

మొదటిపేజీ తరువాయి..

వెళ్లనున్నారు. 2019 గాల్వాన్ ఘటన తర్వాత ప్రధాని మోదీ చైనా పర్యటకు వెళ్తుండటం ఇదే తొలిసారి. మరోవైపు భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అదనపు సుంకాల వేళ మోదీ చైనా పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఆర్టీఏ

మొదటిపేజీ తరువాయి..

ఈనెల 31న రిటైర్‌మెంట్ కాబోతున్నారు. అయితే పట్టుకున్న జేసీబీని విడిచిపెట్టేందుకు శశిధర్ అనే వ్యక్తి అధికారిని ఆశ్రయించాడు. ఇద్దరి మధ్య చివరకు రూ. 22 వేలు లంచంగా తీసుకునేందుకు డీటీవో అంగీకారం చేసుకున్నాడు. బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా బుధవారం జగిత్యాల రవాణాశాఖ కార్యాలయంలో లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడులు చేశారు. డీటీవో వద్ద లభించిన రూ.22 వేలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

# సంధ్యథియేటర్ తొక్కిసలాట ఘటన

మొదటిపేజీ తరువాయి..

ఈ ఘటనకు సంబంధించి తెలంగాణ సిఎస్‌కు జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) షోకాజ్ నోటీసులు జారీ చేసింది. సంధ్య థియేటర్ ఘటన దర్యాప్తుపై ఎన్‌హెచ్‌ఆర్‌సి అసహనం వ్యక్తం చేసింది. ఈ ఘటనపై పోలీసులు సమర్పించిన నివేదికపై అసంతృప్తి తెలిపింది. బాధిత కుటు-ంబానికి పరిహారం రూ.5 లక్షలు ఇచ్చేలా ఆదేశాలు ఎందుకు ఇవ్వకూడదో చెప్పాలని కమిషన్ అడిగింది. షోకు పోలీసులు అనుమతి లేదని రిపోర్టులో తెలిపారని.. అనుమతి లేకుంటే నటు-డు, అభిమానులు ఎందుకు వచ్చారో తెలియట్లేదు అని పేర్కొంది. ముందే చర్యలు తీసుకుంటే తొక్కిసలాట జరిగేది కాదని తెలిపింది. పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి ఆరు వారాల్లో మరో నివేదిక ఇవ్వాలని.. దర్యాప్తు నిష్పక్షపాతంగా చేయాలని హైదరాబాద్ సిపికి ఆదేశాలు జారీ చేసింది.

# బీసీలపై కాంగ్రెది దొంగ ప్రేమ

మొదటిపేజీ తరువాయి..

డిక్లరేషనేనని విమర్శలు చేశారు. బీసీలకు 5శాతం పెంచి.. ముస్లింలకు అదనంగా పదిశాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కుట్ర చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఢిల్లీ వేదికగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. బీసీ ముసుగులో ముస్లింలకు వంద శాతం రిజర్వేషన్లను అమలు చేసే కుట్ర జరుగుతోందని ఆక్షేపించారు. కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైందని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తామని క్లారిటీ ఇచ్చారు. బీసీలకు ఏ పార్టీ ఏం చేసిందో బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు బండి సంజయ్. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎన్నడైనా బీసీని ప్రధాని చేశారా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 48 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా? అని నిలదీశారు. తెలంగాణ కేబినెట్, నామినేటెడ్ పదవుల్లో ఎంతమంది బీసీలకు ఇచ్చారో చర్చిద్దామా? అని సవాల్ విసిరారు. లోక్‌సభ సభ్యుల్లో ఎంతమంది బీసీలకు సీట్లిచ్చారో సమాధానమివ్వగలరా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ పార్టీనా బీసీల గురించి తమకు నీతులు చెప్పేది? అని నిలదీశారు. బీసీని ప్రధాని చేసిన ఘనత బీజేపీదేనని ఉద్ఘాటించారు బండి సంజయ్. 27మంది బీసీ కేంద్రమంత్రులను, అనేక రాష్ట్రాలకు బీసీ సీఎంలను నియమించిన ఘనత బీజేపీదేనని బండి సంజయ్ కేంద్రంపై నెపం మోసిందని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల నుంచి కాంగ్రెస్ నేతలు తప్పుకోవాలనుకుంటున్నారని ధ్వజమెత్తారు. యూపీ, బెంగాల్, బిహార్ తరహాలో తెలంగాణలోనూ కాంగ్రెస్ కనుమరుగవడం తథ్యమని బండి సంజయ్ హెచ్చరించారు. ఈరోజు న్యూఢిల్లీలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముస్లింలకు వంద శాతం రిజర్వేషన్లు కల్పించేందుకే జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తోందే తప్పా బీసీల కోసం కానేకాదని స్పష్టం చేశారు. కామారెడ్డి డిక్లరేషన్‌పై కాంగ్రెస్ మాట తప్పిందని విమర్శించారు. మైనార్టీ ఓట్ల కోసం ముస్లిం డిక్లరేషన్‌ను అమలు చేయాలనుకుంటోందని విమర్శించారు. బీసీలను ఘోరంగా మోసం చేస్తోంది. అందుకే కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైందని బండి సంజయ్ ఆక్షేపించారు.

# కాంగ్రెస్ ఢిల్లీ ధర్నా అట్టర్ ఫ్లాప్

మొదటిపేజీ తరువాయి..

అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రాలేదని తెలిపారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన బీసీ ధర్నాపై హరీశ్‌రావు ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. మీ ధర్నాలో నిజాయితీ లేదని, బీసీలకు 42శాతం కోటా అమలు చేస్తారనే మాటలపై నమ్మకం రాహుల్ గాంధీ, ఖర్గే లతో పాటు-, తెలంగాణ ప్రజలకు కూడా లేదని సుస్పష్టం అయ్యిందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. మేం గుజరాత్ లో అడగలేదు, ఉత్తర్ ప్రదేశ్ లో అడగలేదు, మహారాష్ట్రలో అడగలేదు తెలంగాణలోనే బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అడుగుతున్నాం అని రేవంత్ రెడ్డి ప్రసంగిస్తే.. అదే సమయంలో రాహుల్ గాంధీ గారూ.. ఈ పోరాటం తెలంగాణ కోసం మాత్రమే కాదు, యావత్ దేశం కోసం చేస్తున్న పోరాటం అని ట్వీట్ చేస్తరు.

# ఉత్తరాది రాష్ట్రాలను ముంచెత్తుతున్న వరదలు

మొదటిపేజీ తరువాయి..

అత్యంత ప్రభావితమైంది. ఇక్కడ దాదాపు 295 రోడ్లు మూసుకుపోయాయి. ఇక సిమ్లాలోని చక్కీమోర్ వద్ద కొండచరియలు విరిగిపడటంతో కీలకమైన చండీగఢ్-సిమ్లా జాతీయ రహదారిని అధికారులు మూసివేయాల్సి వచ్చింది. రాష్ట్రంలో రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉనా, కాంగ్రా, మండి, సిర్మౌర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ మేరకు ఆ నాలుగు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఉత్తరాఖండ్ రాష్ట్రం ఉత్తరకాశీ జిల్లాలోని ధరాలీ గ్రామంలో సంభవించిన జలప్రళయంలో ఇండ్లకు ఇండ్లే కొట్టుకుపోయాయి. ఆ ఇండ్ల స్థానంలో భారీగా బురద పేరుకుపోయింది.



ప్రళయంలో ఇప్పటికే నలుగురు మరణించారు. దాదాపు 60 మంది గల్లంతయ్యారు. దాంతో గల్లంతైన వారి ఆచూకీ కోసం ఇండియన్ ఆర్మీ గాలిస్తోంది. మంగళవారం క్లౌడ్‌బస్ట్ కారణంగా ఖీర్ గంగా నది ఉప్పొంగింది. దాంతో నది పక్కనే ఉన్న ధరాలీ గ్రామాన్ని వరద ముంచెత్తింది. అకస్మాత్తుగా వచ్చిన వరదతో ఆ గ్రామంలో ఇళ్లకుఇళ్లే కొట్టుకుపోయాయి. పలు ఇళ్లను బురద కప్పేసింది. భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. ఊహించని జలప్రళయంతో ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పరుగులు తీశారు. ఈ విపత్తువల్ల ధరాలీ గ్రామానికి చెందిన దాదాపు 60 మంది గల్లంతయ్యారు. నలుగురు మృతిచెందారు. సమాచారం అందుకున్న ఆర్మీ, ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి. గల్లంతైన వారి కోసం గాలిస్తున్నారు. బుధవారం కూడా రెస్క్యూ టీమ్స్ గాలింపులు కొనసాగిస్తున్నాయి. ఈ ఘటనలో కేరళకు చెందిన 28 మంది పర్యాటకుల బృందం గల్లంతు అయినట్లు- తెలుస్తోంది. ఉత్తరకాశి నుండి గంగోత్రికి బయలుదేరుతున్న సమయంలో వారు చివరిసారిగా తమతో మాట్లాడారని.. ఇప్పుడు వారి ఫోన్లు పనిచేయడం లేదని పర్యాటకుల బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంఘటనాస్థలంలో ప్రస్తుతం భారత సైన్యం, సహాయక బృందాల నేతృత్వంలో సహాయక చర్యలు ముమ్మరంగా జరుగుతున్నాయి. భారీ వరదలతో కొట్టు-కుపోయిన రోడ్లు, కూలిపోయిన వంతెనల కారణంగా సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. ధరాలి నుండి ఇప్పటివరకు 130 మందికి పైగా ప్రజలను రక్షించారు. అయితే, కేరళ పర్యాటక బృందం ఆచూకీ ఇంకా తెలియలేదు.

# వన మహోత్సవం లక్ష్యాలను పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 6 (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం -2025 కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని లక్సెట్టిపేట మండలం చందారం, దౌడేపల్లి, వెంకట్రావుపేట, కొత్తూరు గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద నిర్వహిస్తున్న నర్సరీలు, మొక్కలు నాటే పనులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో కృషిచేసి మొక్కలు నాటి సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని తెలిపారు. లబ్ధిదారులు నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని, 4 దశలలో బిల్లులు సంబంధిత లబ్ధిదారుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ దశలవారీగా పనుల పురోగతి ఫోటోలను పోర్టల్ లో నవీకరించాలని తెలిపారు. చందారం, దౌడేపల్లి గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, వంటశాల, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, వంట సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దౌడేపల్లి పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలను స్వయంగా బోధించి ప్రశ్నలు అడిగి వారి పఠన సామర్థ్యాన్ని తెలుసుకున్నారు. వెంకట్రావుపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల



నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున అంటువ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించి వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజ, ఎ.పి.ఓ. వేణుగోపాల్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాదారంలో అన్న ప్రసన్న కార్యక్రమం

**తాండూర్ ఆగస్టు 6 (ప్రజాజ్యోతి) :** తాండూర్ మండలం మాదారం అంగన్వాడి సెంటర్ త్రీ లో రంగా శ్రీదేవి తిరుపతి దంపతుల మనవరాలు అయిన ఆర్నికా శ్రీ అన్నప్రాసన వేడుక ఘనంగా జరిగింది . అదేవిధంగా తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా పిల్లలకు సంబంధించిన పౌష్టికాహారంపై ఏ విధంగా తీసుకోవాలో వారికి అర్థమయ్యే రీతిలో బోధించడం జరిగింది అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లలకు అర్థమయ్యే రీతిలో వారికి ఆటపాటలతో విద్యను అభ్యసించడంతోపాటు వారికి నాణ్యమైన భోజనాన్ని కూడా అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కుశన పల్లి మీనా పోషకులు, పిల్లలు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వచ్చినవారికి తల్లిపాల ప్రాముఖ్యతపై అంగన్వాడీ టీచర్ కుసనపల్లి మీనా అవగాహన కల్పించారు

## ఆదివాసి దినోత్సవ సభను విజయవంతం చేయండి



**తాండూర్ ఆగస్టు 6 (ప్రజా జ్యోతి) :** ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల తొమ్మిదవ తేదీన తాండూర్ మండలం కిష్టంపేట బస్టాండ్ గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ప్రక్కన గల ప్రాంగణంలో జరగనున్న ఆదివాసి దినోత్సవ సభకు పెద్ద ఎత్తున గిరిజన ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమానికి కోరారు. తుడుం దెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మండిగ రవీందర్, మండల అధ్యక్షులు కురిసింగ బాబురావు ప్రధాన కార్యదర్శి సమ్మయ్య తెలిపారు. తాండూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు .ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా తాండూర్ మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని దీనికి పెద్ద ఎత్తున గిరిజన ప్రజలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడమైనది ఈ కార్యక్రమంలో గడ్డం మణికుమార్, శంకర్, పోషన్న బాపు, మల్లేష్, మహేష్ తిరుపతి, పర్ పతి రావు, మాణిక్ రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రం గుండా భారీ వాహనాలు అనుమతించాలి - సిపిఐ డిమాండ్



**జన్నారం, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి) :** గవ్వాల్ టైగర్ జోన్ పేరిట విధించిన అటవీశాఖ ఆంక్షలు ఎత్తివేసి జన్నారం మండల కేంద్రం గుండా భారీ వాహనాలను అనుమతించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కలిందర్ అలీ ఖాన్ డిమాండ్ చేశారు. భారీ వాహనాలు అనుమతించాలని కోరుతూ 23 రోజులుగా సామాజిక కార్యకర్తలు శ్రీరాముల భూమాచారి బద్రి నాయక్ లు చేస్తున్న రిలే నిరాహార దీక్షకు భారత కమ్యూనిస్టు పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ఖలేందర్ అలీ ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ శాఖ ఆంక్షల వలన దండెపెల్లి, జన్నారం, కడెం మండలాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని, ఎంతోమంది వ్యాపారస్తులు, యువత,మండలవాసులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఏ ప్రభుత్వాలు అయినా గాని ప్రజలకు ఉపయోగపడే చట్టాలు తేవాలే గానీ ప్రజా వ్యతిరేక చట్టాల ద్వారా ప్రజలను ఇబ్బందులకు గురి చేసే చట్టాలు తేవద్దని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అటవీ శాఖ అంశాలను రద్దుచేసి మూడు మండలాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రజా ఉపయోగకరమైన తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దాసరి తిరుపతి, జిల్లా సమితి సభ్యులు దేవి పోచన్న, కన్వీనర్ మామిడి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలి







### - కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 6, (ప్రజాజ్యోతి) :** విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందేలా బోధన కొనసాగించాలన్నారు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్. బుధవారం నిర్మల్ గ్రామీణ మండలంలోని రత్నాపూర్ కాండ్లి గ్రామ ప్రభుత్వ జడ్పీ హై స్కూల్‌ను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతులను పరిశీలించి, విద్యార్థుల హాజరుతోపాటు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంల సరఫరాపై ఆరా తీశారు. విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, వారికి పాఠాలు చదివించడంతో పాటు లెక్కలు చేయించారు. పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి బోర్డు పరీక్షల్లో ఉత్తమ ఫలితాల కోసం ఇప్పటినుంచే పకడ్బందీగా సన్నద్ధమవాలని సూచించారు. విద్యార్థులు రూపొందించిన భారతదేశ భౌగోళిక పటాన్ని పరిశీలించి మెచ్చుకున్న కలెక్టర్, ప్రతి పాఠశాలలో ఇలాంటి పటాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించారు. నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని ప్రతిరోజూ అందించాలన్నారు. వంటకు కట్టెల పొయ్యి బదులుగా ఎల్పీజీ వాడాలని సూచించారు. వంటగది, డైనింగ్ హాల్, నిల్వ గదులు పరిశుభ్రంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆరవ తరగతి విద్యార్థిని అక్షయ కలెక్టర్ ఫోటో ఆధారంగా గీసిన బొమ్మను అందించగా, కలెక్టర్ విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి నీరు పోసిన కలెక్టర్, వాటి సంరక్షణలో విద్యార్థుల భాగస్వామ్యం కీలకమన్నారు. కిచెన్ గార్డెన్‌లో విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి కూరగాయల విత్తనాలను నాటారు. అక్కడ పండే కూరగాయలను మధ్యాహ్న భోజనంలో వినియోగించాలని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు, తహసిల్దార్ సంతోష్, ఎంపీడీవో గజానన్, ఎంఈఓ వెంకటేశ్వర్లు, అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## 2 లక్షల రూపాయల బీమా చెక్కును అందజేసిన తాండూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్



**తాండూర్ ఆగస్టు 6 ప్రజాజ్యోతి :** తాండూర్ మండలంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో ఉట్నూరి రోజా ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన పాలసీ తీసుకొని కొద్ది రోజుల తర్వాత ఆమె మరణించడం వలన నామినీ అయిన ఉట్నూరి ఆశాలు కు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ద్వారా 2 లక్షల రూపాయల చెక్కును అందజేయడం జరిగింది అని మేనేజర్ ఇందాల్ గూగులోతు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ చేసుకోవడం వలన కుటుంబానికి కొండంత అండగా ఉంటుందని అన్నారు. మహిళా సంఘాలే కాకుండా ఖాతా కలిగిన ప్రతి ఒక్కరు పి.ఎం. జె.జె.బి. వై మరియు పి.ఎం. ఎస్.బి.వై. చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అశోక్ సి.ఎఫ్.ఎల్, రవి సి.ఎఫ్.ఎల్, ఎ.పి.ఎం శ్యామల, ఫీల్డ్ ఆఫీసర్ ఉదయ్, సిసిలు, వి వివోలు మరియు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం



**రామకృష్ణాపూర్, ఆగస్టు 06 (ప్రజాజ్యోతి) :** రామకృష్ణాపూర్ పట్టణం లోని బీజోన్ వ్యాపారస్తుల గణేష్ మండపం వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ రామ కృష్ణాపూర్ ఆధ్వర్యంలో బుధవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మందమరి దీపక్ నగర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మానస ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు మురిపాలు తాగించడం వలన వ్యాధి నిరోధక శక్తి పెంపొందించడానికి దోహదపడుతుందని అన్నారు. అనంతరం లైన్స్ క్లబ్ పట్టణ అధ్యక్షులు ఆడపు తిరుపతి ఆధ్వర్యంలో గర్భవతులైన మహిళలకు పండ్లు, బ్రెడ్, పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రెటరీ బత్తుల శ్రీనివాస్, కోశాధికారి పిల్లి సతీష్, పి.జెడ్.సి మంద వేణుగోపాల్, ఐపిపి గాజుల రాజేష్ కన్నా, పీపీ వేముల వెంకటేశం, పిపి వనం సత్యం, పిటీ వేముల దేవేందర్ రెడ్డి, గోక శ్రీనివాస్, కొండ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి



**మంచిర్యాల, 6, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల మున్సిపల్ కార్యాలయం ఆవరణలో బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారము ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని జయశంకర్ సార్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా అయన తెలంగాణా రాష్ట్ర సాధన కోసం చేసిన పోరాట కృషిని, ఆయన సేవలను కొనియాడారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే సంపత్ కుమార్ మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ మీ రాజగోపాల్ మేనేజర్ ఎస్ కరుణాకర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వర్ణకారుల ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జై శంకర్ జయంతి



**ఖానాపూర్ ఆగస్టు 6(ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ స్వర్ణకారసంగం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జై శంకర్ జయంతి జగన్తచౌక్ లో ఘనంగా నిర్వహించారు తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాట కార్యక్రమాల్లో నిలిచిన జయశంకర్ను మరువలేమని ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలోస్వర్ణ కార సంఘ నాయకులు పిసారరాంచేందర్ తుమ్మణ పల్లి లక్ష్మి మన్ కడార్ల వెంకటేష్ రాజేశ్వర్ వేంకటాద్రి ప్రవీణ్ ఎనిగంటి అజయ్తుదితరులు పాల్గొన్నారు.

## మాజీ కేంద్రమంత్రి సుష్మా స్వరాజ్‌కు ఘన నివాళులు





**మంచిర్యాల రూరల్ ఆగష్టు 06(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల బిజెపి జిల్లా కార్యాలయంలో పద్మ విభూషణ్ దివంగత మాజీ కేంద్రమంత్రి సుష్మా స్వరాజ్ వర్ధంతి సందర్భంగా బిజెపి నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు అమీరిశెట్టి రాజ్ కుమార్ మాట్లాడుతూ అనాడు కేంద్రంలో ప్రధాన ప్రతిపక్షంలో ఉండి ఆనాటి అధికార పార్టీ కాంగ్రెస్ పై తెలంగాణ బిల్లు ప్రవేశ పెట్టె దిశగా పార్లమెంటులో తన గళం వినిపించిన మహోన్నత వ్యక్తి, తెలంగాణ ప్రజలారా ఎవరు కూడా బలిదానాలు చేసుకోవద్దని, తెలంగాణ ఆవిర్భావం జరుగుతుందని భరోసా కల్పించారని, ప్రజల్లో మనోధైర్యాన్ని ఆత్మస్థైర్యాన్ని నింపారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎనగందుల కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శులు మేరడికొండ శ్రీనివాస్ , బింగి సత్యనారాయణ, బొద్దున మల్లేష్, డాక్టర్ రఘునందన్, ఆవిడపు రాజబాబు, రాకేష్ రెన్వా, దుర్గా ప్రసాద్, గుండా రాజబాబు, తరుణ్ సింగ్, తాజ్ ఖాన్, పోనవేణి రవీందర్, కిషోర్ గౌడ్, దేవేందర్, పుదారి రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఆర్‌గా కమ్మరి నర్సయ్య 38ఎండ్ల సేవలు మరువలేనివి

### మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్



**ఖానాపూర్, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి) :** గ్రామ పంచాయతి స్థాయిలో ఎన్ఎంఆర్‌గా విధులు నిర్వహిస్తూ మేజర్ పంచాయతీ మున్సిపాలిటీగా మారిన ఇప్పటివరకు 38 సంవత్సరాల కమ్మరి( కామోజీ )నర్సయ్య సేవలు మరువలేనివని ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ అన్నారు సుదీర్ఘకాలంగా ఎలాంటి ఆరోపణలు లేకుండా పనులు చేయడం హర్షణీయమన్నారు. ఖానాపూర్ శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన కామోజీ నర్సయ్య బుధవారం పదవి విరమణ కార్యక్రమం మున్సిపల్ అధికా కారులు సిబ్బంది సమక్షంలో జరిగింది ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కార్యాలయ నిర్వహణతో పాటు ప్రజల్లోనూ మమేకంగా మెలిగి సేవలందించారని నరసయ్యను కొనియాడారు. కార్యక్రమంలో సిబ్బంది సురేందర్, ఫిరోజ్ చేతన్ సాయి అరుణ్ భూమన్న తదితరులు పాల్గొని, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంలో రేవంత్ రెడ్డి విఫలం....

### - బిజెపి మండల అధ్యక్షులు భిక్కు రాథోడ్



**నార్నూర్ ఆగస్టు 06 (ప్రజాజ్యోతి) :** ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నార్నూర్ మండల కేంద్రంలో గంగాపూర్ తదిహాట్నూర్ భీంపూర్ నార్నూర్ గ్రామాల ప్రజలతో కలిసి నిరసన చేపట్టారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీని మర్చిపోయారన్నారు ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ నాయకులూ లబ్ది పొందుతున్నారు ఇందిరమ్మ కమిటీ సభ్యులకు నచ్చిన వారికే ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడం జరుగుతున్నదని విమర్శించారు ఇందిరమ్మ ఇళ్ళ పేరుతో కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికలలో తిరుగుతే ప్రజలు మీ భరతం పడతరని మండిపడ్డారు ఇళ్ళు కట్టడానికి స్థలం లేనివారికి స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇల్లుని కట్టిస్తానని చెప్పి మరిచిపోయిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది రేవంత్ రెడ్డి గారే రాబోయే రోజులలో పేద వారికీ ఇళ్లను మంజూరు చేయకుంటే బారి ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతారని ఆరోపించారు బారి వర్షాన్ని కూడా లెక్క చేయకుండా నిరసన తెలిపారు బిక్కు రాథోడ్ ఈ నిరసనలో జిల్లా నాయకులూ చాటుర్కర్ ప్రకాష్ దేవిదాస్ తెలంగారావు రాహుల్ శ్రీధర్ ధర్మరక్షక్ సంతోష్ రాజబాబు సావన్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## గైర్హాజరు సింగరేణి ఉద్యోగులకు ఫ్యామిలీ కౌన్సిలింగ్



**మంచిర్యాల, 6, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** శ్రీరాంపూర్ ఎస్ఆర్పి 3 గనిలో గైర్హాజరు ఉద్యోగులకు ఫ్యామిలీ కౌన్సిలింగ్.. విధులకు హాజరు కాకుండా గైర్హాజరు అవుతున్న సింగరేణి ఉద్యోగుల కుటుంబాలను పిలిచి ఉద్యోగులకు, వారి కుటుంబాలకు బుధవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పి 3 గని మేనేజర్ కార్యాలయంలో ఉద్యోగులకు ఫ్యామిలీ కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గైరావసర్ అవుతున్న ఉద్యోగులకు శ్రీరాంపూర్ గ్రూప్ ఆఫ్ మైన్స్ ఏజెంటు జి రవికుమార్ ఫ్యామిలీ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఇందులో భాగంగా విధులకు హాజరు కాకుండా గైర్హాజరు అవుతున్న ఉద్యోగుల కుటుంబాలను పిలిచి ఉద్యోగులు గైర్హాజరు కావడానికి గల కారణాలను తెలుసుకున్నారు గైరాహార వలన ఉద్యోగికి కలిగే ఆర్థిక నష్టాలను గురించి వారికి వివరించారు. హాజరును మెరుగు మెరుగుపరుచుకోవడానికి ఏజెంట్ తగు సూచనలు తెలియజేశారు. ఉద్యోగులు తమ హాజరును మెరుగుపరుచుకోకుండా ఇలాగే గైరహాజరు అయితే యజమాన్యం తీసుకునే క్రమశిక్షణ చర్యల గురించి కూడా కుటుంబ సభ్యులకు వివరించారు. ఈ ఫ్యామిలీ కౌన్సిలింగ్లో మొత్తం 30 మంది ఉద్యోగుల కుటుంబాలకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ ఫ్యామిలీ కౌన్సిలింగ్ కార్యక్రమంలో గని అధికారులు మేనేజర్ సిహెచ్ వెంకట్రావు వెల్ఫేర్ ఆఫీసర్ జి వెంకన్న సీనియర్ అసిస్టెంట్ టి క్రాంతి కుమార్ గుర్తింపు కార్మిక సంఘం ఫిట్ సెక్రటరీ ఏ మురళి చౌదరి లు పాల్గొని కౌన్సిలింగ్ నిర్వహించారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకత, అస్తిత్వం ఆత్మగౌరవంతో కూడిన తెలంగాణనినాదాన్ని విశ్వవ్యాప్తం చేశారు

### బిజెపి నాయకులు బీసీ కుల సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు తుల మధుసూదన్ రావు

**మంచిర్యాల, 6, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకత, అస్తిత్వం ఆత్మగౌరవం తో కూడిన తెలంగాణనినాదాన్ని తెలంగాణ ప్రాంతంలోనే కాకుండా విశ్వవ్యాప్తం చేశారని బిజెపి నాయకులు బీసీ కుల సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు తుల మధుసూదన్ రావు అన్నారు . ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 91 వ జయంతి కార్యక్రమాన్ని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆనంద నిలయము ఆశ్రమంలో అనాథల సమక్షంలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రావు మాట్లాడుతూ,జయశంకర్ సార్ తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్తనే కాకుండా 1954లో విశాలాంధ్ర ప్రతిపాదన ఎండగట్టిన తెలంగాణ వాదే కాకుండా 1952లో నాన్ ముల్కీ గో బ్యాక్, తర్వాత వచ్చిన ఇడ్లీ సాంబార్ గో బ్యాక్ ఉద్యమంలో చురుకైన పాత్ర తో పాటు 1969లో తెలంగాణ తొలి దశ ఉద్యమంలో క్రియాశీల




పాత్ర పోషించి ఎప్పటికప్పుడు తెలంగాణ వాదాన్ని బలపరుస్తూ వచ్చారన్నారు మాటలతో ఉద్యమాన్ని ఉదృతం చేస్తూ, పల్లె పల్లెకు యాక్షన్ చేసే స్థితి నుంచి శాసించే స్థితికి తెలంగాణ రావాలని, దానికోసం మా రాష్ట్రం మాకుకావాలని నినదీస్తూ నీళ్ల నిధులు నియామకాలపై స్పష్టమైన విశ్లేషణతో తెలంగాణ ప్రజల ముందు ఆవిష్కరించినటువంటి ఉద్యమ సిద్ధాంతకర్త అయన అని అన్నారు. తన జీవిత మొత్తం తెలంగాణ రాష్ట్ర సాధనకై అంకితం చేసిన ఈ మహానుభావుడికి తెలంగాణ జాతిపితగా గౌరవించి, చరిత్రలో సముచిత స్థానం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ స్మారక కాన్సా విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, బీసీ కుల సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు తులా మధుసూదన్ రావు, లింగన్నపేట విజయకుమార్, బీసీ జిల్లా నాయకుడు గుమ్ముల శ్రీనివాస్,నస్పూర్ శ్రీనివాస్, శివశంకర్ తో పాటు అనాధ వృద్ధ మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 6 (ప్రజా జ్యోతి):** తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ కీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య పాల్గొని నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం అహర్నిశలు పాటుపడిన గొప్పవ్యక్తి జయశంకర్ అని కొనియాడారు. స్వరాష్ట్ర ఏర్పాటే ఏకైక లక్ష్యంగా తెలంగాణ భావజాల వ్యాప్తికి నిరంతరం కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో భాను ప్రకాష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం సాధన కోసం పోరాడిన గొప్ప యోధుడు ప్రొఫెసర్ జయశంకర్

– జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్





**గద్వాల ఆగస్టు06(ప్రజా జ్యోతి ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనే శ్వాసగా,ఆశయంగా భావించి తన జీవితాంతం తెలంగాణ రాష్ట్రం సాధన కోసం పోరాడిన గొప్ప యోధుడు ప్రొఫెసర్ జయశంకర్ అని అన్నారు.ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఉద్యమ నాయకుడిగానే కాక,తెలంగాణ ఆత్మగౌరవాన్ని పరిరక్షిస్తూ,రాష్ట్ర భవిష్యత్ దిశను సైద్ధాంతికంగా నిర్దేశించిన మహా మేధావి అని కొనియాడారు.ప్రొఫెసర్ జయశంకర్ రచనలు,ఉపన్యాసాలు,పరిశోధనలు తెలంగాణ ఉద్యమానికి మేధస్సుతో పాటు మార్గదర్శకత్వాన్ని కూడా అందించాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నిర్మాణం వెనుక ఉన్న శక్తి అయిన జయశంకర్ విద్యారంగంలో చేసిన కృషి,సమానత్వం,ప్రాంతీయ న్యాయం వంటి అంశాలపై ఆయన చేసిన అధ్యయనాలు ఈతరం విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు.కొత్తపల్లి జయశంకర్ జీవితాంతం తెలంగాణ హక్కుల కోసం పోరాడిన మహానేతలలో ప్రముఖులుగా నిలిచారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ,జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి నుషిత,జిల్లా అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి





**దేవరకద్ర ఆగస్టు 6 ప్రజా జ్యోతి** వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు గ్రామాలలో పనిచేయాలని మండల పార్టీ అధ్యక్షులు అంజిల్ రెడ్డి కోరారు. బుధవారము స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, అధ్యక్షతన దేవరకద్ర మండల సమన్వయ కమిటీ సమావేశము గోపాన్ పల్లి %౦% గుడిబండ గ్రామాలలో నిర్వహించడం జరిగింది. మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, మాట్లాడుతూ గోపాన్ పల్లి %౦% గుడిబండ గ్రామాలలో సమన్వయంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఘన విజయంతో గెలిపించుటకు ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల సమన్వయ కమిటీ సభ్యులు హనుమంత్ రెడ్డి. శ్రీకాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి, చంద్రమౌళి. కుమ్మరి రాంబాబు, ఉసెనప్ప, సత్యనారాయణ , జాఫర్, పూర్ణిత, జైపాల్ రెడ్డి, గోపాన్ పల్లి గ్రామ అధ్యక్షుడు కుమ్మరి రాంబాబు, సురేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఫాకిరప్ప, మహేందర్ రెడ్డి, బుచ్చన్న, శ్రీనివాస్, గోవింద్, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు. గుడిబండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, జైపాల్ రెడ్డి,అమరేశ్వర్ రెడ్డి, శ్రీనువాసులు,నర్సిములు, మన్యం, రాజేశ్వర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, బాలరాజ్, చంద్రన్న, మదన్ మోహన్,,గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్





**మహబూబ్ నగర్ ఆగస్టు 06 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం లో ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించుకుంటూ, తెలంగాణ భావజాల వ్యాప్తికి జయశంకర్ తన జీవితాన్ని ధారపోశారని ఆయన సేవలను కొనియాడారు. ప్రత్యేక రాష్ట్ర సాధనకు జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరం లో కలెక్టరేట్ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పూల.మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి డా.మధు సూదన్ గౌడ్, డి.పి.ఆర్. ఓ శ్రీనివాస్,జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి అధికారిణి ఇందిర, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్స్పెక్షన్ ఇంజనీర్ ఇస్తా నాయక్, కలెక్టరేట్ ఏ. ఓ.సువర్ణ రాజ్, టి.ఎన్.జి. ఓ అధ్యక్షులు రాజీవ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# వాల్మీకి కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజ



**అడ్డాకుల. ఆగస్టు 06( ప్రజా జ్యోతి )** అడ్డాకుల మండల కేంద్రంలో బుధవారం వాల్మీకి కమ్యూనిటీ భవన నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో అడ్డాకుల మండల కాంగ్రెస్ నాయకులు దశరథ్ రెడ్డి , వేగనాథ్, జగదీశాచారి,హోర్టికల్చర్ ఆదిబ కొండన్న, కురుమూర్తి, వెంకట్, శంకర్, అంజి, మన్యంకొండ పాల్గొన్నారు.

# స్వల్పంగా తగ్గిన ఉల్లి ధరలు



**దేవరకద్ర ఆగస్టు 6 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం ఉల్లి ధరలు స్వల్పంగా తగ్గినట్లు అధికారులు తెలిపారు. వివిధ గ్రామాల నుంచి రైతులు పండించిన ఉల్లిని మార్కెట్ యార్డ్ లో విక్రయించడానికి పెద్ద ఎత్తున తీసుకుని వచ్చారు. దుకాణం యజమానులు ఈరోజు ఉల్లికి వేయగా గరిష్ట ధర 1800, కనిష్టధర 900, ఈ ధర పలికిందని అధికారులు చెప్పారు. గతవారం మాదిరిగానే ఈవారం కూడా ధరలు అలాగే ఉన్నాయని అధికారులు అన్నారు. ఈ వేలం పాటలో దుకాణం యజమానులు సుదర్శన్ సంజీవరెడ్డి నరేందర్ విశ్వనాథం ఆంజనేయులు బుచ్చిబాబు గణేష్ నర్సింలు రఘు సాయిబాబా మార్కెట్ అధికారులు రైతులు పాల్గొన్నారు.

### మహా ధర్నా కార్యక్రమంలో

# పాల్గొన్న మండల నాయకులు

**దేవరకద్ర ఆగస్టు 6 ప్రజా జ్యోతి** బిసి రిజర్వేషన్ కొరకై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారము ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగిన మహాధర్నా కార్యక్రమంలో దేవరకద్ర మండల కేంద్రం నుంచి కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లారు. బీసీ రిజర్వేషన్ సాధన కోసం తమ పార్టీ నిరంతరంగా పోరాటం చేస్తుందని ఈ విషయమై కేంద్రం పై ఒత్తిడి తీసుకురావడం జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ మహా ధర్నా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దేవరకద్ర సీనియర్ నాయకులు కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ టీపీసీసీ ఓబీసీ ఉపాధ్యక్షులు రాజా మూరి శ్రీనివాసులు, కోన రాజశేఖర్, ప్రేమ్ కుమార్ గోపాల్ శివ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### రైల్వే డబ్లింగ్ పనులను

# పరిశీలించిన అదనపు కలెక్టర్

**దేవరకద్ర ఆగస్టు 6 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని వెంకటాయపల్లి బలుసుపల్లి గ్రామాలలో జరుగుతున్న రైల్వే డబ్లింగ్ పనులకు సంబంధించి రైతుల వద్ద బుధవారము జిల్లా అదనపు కలెక్టర్ ఎం నరసింహారెడ్డి సమావేశం నిర్వహించారు. భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. పనులు కూడా త్వరగా పూర్తి అయ్యేవిధంగా అధికారులు అన్ని విధాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఆయన వెంట ఆర్డీవో నవీన్, తహసీల్దార్ కృష్ణయ్య, ఆర్ ఐ శరత్ నాయక్, గోవర్ధన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఆసుపత్రిని

# తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్





**దేవరకద్ర ఆగస్టు 6 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో బుధవారం ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా అదనపు కలెక్టర్ నరసింహారెడ్డి, ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓపీ, ఐపీ సేవలు మరియు ప్రసూతి కేసుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీ స్టోర్, లేబర్ రూమ్, ల్యాబ్ తదితరాలను పరిశీలించారు. వైద్య, పారామెడికల్ సిబ్బందితో పాటు రోగులతో మాట్లాడారు. రికార్డులను పరిశీలించి, అవసరమైన ఔషధాలు మరియు డయాగ్నొస్టిక్ సౌకర్యాల అందుబాటులో ఉండాలని ఆయన వైద్యాధికారులను కోరారు. ఆయన వెంట వైద్యాధికారి శరత్ చంద్ర, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వారం రోజుల్లో కొత్త భవనానికి భూమి పూజ చేస్తాం



**దేవరకద్ర ఆగస్టు 6 ప్రజా జ్యోతి** వారం రోజుల్లో కొత్త గ్రామపంచాయతీ భవనం కోసము పూజ చేయడం జరుగుతుందని ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. బుధవారము మండల పరిధిలోని వెంకటాయపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం మంగళవారం రోజు ఆకస్మికంగా పెచ్చులు ఊడి పడటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన గ్రామపంచాయతీ భవనం ను పరిశీలించారు. తాత్కాలికంగా గ్రామ మహిళా సమైక్య భవనం వాడుకోవాలని పంచాయతీ సెక్రెటరీ శివకు సూచించారు.వారం రోజుల లోగా కొత్త గ్రామపంచాయతీ భవనంకు భూమి పూజ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఎంపీడీవో తెలిపారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనాలను కొనసాగిద్దాం

– మక్తల్‌లో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 06 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధన కోసం ప్రతి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కృషి చేయాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నరసింహ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి నివాసంలో నిర్వహించిన జయశంకర్ సార్ జయంతి వేడుకలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఎంతో కీలకమైన పాత్రను ఎవరు మర్చిపోలేరని తెలంగాణ రాష్ట్రం ఉన్నంతవరకు జయశంకర్ సారును తెలంగాణ వాదులు హృదయాలలో చిరస్థాయిగా నిలుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జుట్ల చిన్న హనుమంతు, మాజీ కౌన్సిలర్ అన్వర్ హుస్సేన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అశోక్ కుమార్ గౌడ్, గుడిసెల నరసింహారెడ్డి శివారెడ్డి జుట్ల సాగర్, మహ్మద్ సాదిక్, ఎల్లగొండ బాలప్ప, మన్నన్, కరువ వినోద్, గుంటి రఘు, ఎస్.బి నాయుడు, అశోక్ రెడ్డి మహమద్ గఫర్ తదితరులు పాల్గొన్నారు.

### సేవా భారతి పాలమూరు జిల్లా వారి ఆధ్వర్యంలో

# ఉద్యోగ విరమణ అభినందన సత్కారం







**దేవరకద్ర ఆగస్టు 6 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని గోపన్ పల్లి గ్రామ యువకుడు కమ్మరి వినయ్ కుమార్, గత 20 సంవత్సరాలుగా దేశ రక్షణ సేవ ఆర్మీ లో బాధ్యతలు నిర్వహించి బుధవారం మా గ్రామాన్ని కి విచ్చేసిన మన వీర జవాన్ కు సేవా భారతి పాలమూరు జిల్లా వారి ఆధ్వర్యంలో స్వాగతం పలికి గ్రామ జిల్లా పరిషత్ హై స్కూల్ లో గ్రామ ప్రజలు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించి భరతమాత ఫోటో ను జ్ఞాపిక ను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవా భారతి జిల్లా అధ్యక్షుడు కొట్ల రాందేవ్ రెడ్డి,స్కూల్ హెడ్ మాస్టర్ అబ్దుల్ హక్ గ్రామ మాజీ సర్పంచ్ కమ్మరి రామాచారి శ్రీకాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి, కుమ్మరి రాంబాబు, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు ,కుమ్మరి బుచ్చన్న, వల్లభ్ రెడ్డి,వరుణ్ రెడ్డి,మహేందర్ రెడ్డి, కొండా రెడ్డి,రాంరెడ్డి,భగవంత్ రెడ్డి, మన్యంకొండ, కోట్ల సూరి, శ్రీకాంత్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలతో పేదలకు లబ్ధి

– బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కర్ని స్వామి, మాజీ ఎంపీటీసీ జి బలరాం రెడ్డి



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 06 (ప్రజా జ్యోతి):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలతో ఎంతగానో నిరుపేదలకు లబ్ధి చేకూరుతున్నదని, దీన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే ప్రచారం చేయాలని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కర్ని స్వామి, మాజీ ఎంపీటీసీ జి.బలరాం రెడ్డి అన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా మక్తల్ మండలం జక్లేర్ గ్రామంలో మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును ప్రజలకు వివరించారు. గత 11 నెలల మోదీ పాలనలో లక్షల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి అనేక పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని వారన్నారు. ప్రజలంతా మోదీ ప్రభుత్వానికి అండగా నిలబడాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి మక్తల్ రూరల్ మండల అధ్యక్షుడు ప్రతాపరెడ్డి, నాయకులు నరసింహులు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ గంజాయి మత్తు మహమ్మారిని తరిమికొట్టాలి

– పెడదారిన వెళ్తున్న యువత భవిష్యత్తును కాపాడాలి: సీఐ రాంలాల్ రాథోడ్



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 06 (ప్రజా జ్యోతి):** గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో డ్రగ్స్ గంజాయి మద్యానికి బానిస అవుతున్న యువత భవిష్యత్తును కాపాడాలని ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో సీఐ రాంలాల్, మక్తల్ సబ్ ఇన్స్పెక్టర్ భాగ్యలక్ష్మి రెడ్డిచే పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో యువత మొత్తం కూడా డ్రగ్స్ మత్తు పదార్థాలలో పడి చెడు మార్గాలు వెతుకుంటున్నారు. గంజాయి, మద్యం గ్రామీణ ప్రాంతంలో విరివిగా పారుతున్నాయి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వీటిపైనా ఎటువంటి చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నాయి. డ్రగ్స్, గంజాయి మత్తులో పడి యువత అక్కచెల్లి, తల్లి అని తేడాలేకుండా అత్యాచారాలకు ఒడిగడుతున్నారు. డ్రగ్స్ గంజాయి మహమ్మారిని తరిమికొట్టేందుకు యువత ముందుకు నడవాలని అన్నారు. నిండు జీవితాన్ని చెడువాలవాట్లకు బానిసలై తమ యొక్క నిండు ప్రాణాలను డ్రగ్స్ గంజాయి మహమ్మారికు బలిస్తున్న యువత చైతన్యవంతమై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టప్ప,టియుసిఐ జిల్లా అధ్యక్షుడు ఎస్ కిరణ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఏజీ భుట్టో పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి భాస్కర్ ప్రగతిశీల యువజన సంఘం నాయకులు తిరుమలేష్, గణేష్, కృష్ణ, గుయ్యాలి, రవి, అనిల్, రవి, శ్రీకాంత్ ఇతరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఆసుపత్రిలో పరిసరాలు

# అన్ని పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు

– సీజనల్ వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన ముందస్తు చర్యలు
– వివిధ విభాగాల వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలి
– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 6 (ప్రజా జ్యోతి):** వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పరిసరాలు అన్ని పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం ఉదయం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్ ఆసుపత్రి చుట్టూ పక్కల పరిసరాలను పరిశీలించారు. వెంటనే పరిసరాలు శుభ్రం చేయించాలని ఆదేశించారు. ఆసుపత్రి చుట్టూ అవసరమైన చోట సి.సి రోడ్డు, మురుగు కాలువ మరమ్మత్తు పనులు చేయించాలని అందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి పెట్టాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఆసుపత్రి వెనక భాగంలో ఉన్న ఖాళీ స్థలాన్ని వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ స్థలంగా ఉపయోగించుకోవాలని సూచించారు. డాక్టర్లు ప్రొఫెసర్లు హెడ్ క్వార్టర్లో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలి. ఆసుపత్రిలో ఈ.ఎన్.టి వార్డు, ఎ.ఆర్.టి వార్డులను పరిశీలించిన కలెక్టర్ సంబంధిత విభాగంలో సర్జన్ లు, డాక్టర్లు లేకపోవడాన్ని గమనించారు. అనంతరం సూపరింటెండెంట్ ఛాంబర్ లో వైద్య సిబ్బంది తో సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రిలో రోజుకు ఎన్ని సర్జరీ లు చేస్తున్నారు? ప్రసవాలు ఎన్ని? ఎంత మంది అవుట్ పేషెంట్ వస్తున్నారు ఎక్కువ మంది ఎలాంటి జబ్బులతో వస్తున్నారు ? ఎన్ని రక్త పరీక్షలు నిర్వహిస్తున్నారు అనే వివరాలు అడగటమే కాకుండా అందుకు సంబంధించిన రికార్డులు పరిశీలించారు. జ్వరం, వళ్ళు నొప్పులు వంటి వ్యాధి లక్షణాలతో వచ్చే రోగులకు తప్పనిసరిగా రక్త పరీక్షలు చేయాలని, ముఖ్యంగా డెంగ్యూ పరీక్షలు తప్పకుండా చేయాలని సూచించారు. జిల్లాలో డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధి రాకుండా కట్టుదిట్టమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 30 సంవత్సరాలు వయస్సు పై బడిన వారు ఆసుపత్రికి వస్తే ఖచ్చితంగా బి.పి. మధుమేహం పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. కంటికి సంబంధించిన కేటరాక్ట్ సర్జరీలు అవసరమైన వారందరికీ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని, కంటి వెలుగు ద్వారా కేటరాక్ట్ సమస్యలు గుర్తించిన వారిని గుర్తించి అవగాహన కల్పించి ఉచితంగా సర్జరీ చేయాలని ఆదేశించారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా. మల్లికార్జున్, జిల్లా వైద్య అధికారి డా శ్రీనివాసులు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రంగారావు, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. సాయినాథ్ రెడ్డి, డా. రామచంద్ర రావు, డా. పరిమళ, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి



**హసన్ పర్తి, ఆగస్టు-6(ప్రజాజ్యోతి) :** తెలంగాణ భావజాలానికి జీవం పోసిన మహానేత, ఉద్యమ శిఖరం, తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకొని 55వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ పార్టీ 55వ డివిజన్ అధ్యక్షుడు అటికం రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, "తెలంగాణ సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన జయశంకర్ సార్ సేవలు ఎనలేనివి" అని పేర్కొన్నారు. వేడుకల్లో హనుమకొండ జిల్లా రైతు బంధు సమితి మాజీ కన్వీనర్ సంగాల విక్టరీ బాబు, ఎర్రగట్టుగుట్ట దేవస్థాన మాజీ చైర్మన్ చింతల లక్ష్మణ్, గ్రామ అధ్యక్షుడు రాయకంటి సురేష్, డివిజన్ బీసీ సెల్ అధ్యక్షుడు బెతెల్లి యాకయ్య, బీఆర్ఎస్ జిల్లా నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ ప్రధాన కార్యదర్శి నాతి సమ్మయ్య, పోగుల రమేష్, మహిళా అధ్యక్షురాలు సంగాల సరోజన, చల్ల శేఖర్, యూత్ అధ్యక్షుడు గుంజె సాయికుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు మెరుగుత్తి రఘు, దేవర సమ్మయ్య, కోటగిరి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాంలను తనిఖీ చేసిన కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి ఆగస్టు 06, (ప్రజా జ్యోతి) :** వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లోని ఈవీఎం గోదాంలను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నెలవారి సాధారణ తనిఖీలలో భాగంగా జిల్లా కలెక్టర్ ఈవీఎం గోదాములను అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈవీఎం గోదాంల వద్ద పోలీస్ భద్రత, సీసీ కెమెరాలు పర్యవేక్షణ, రికార్డుల నిర్వహణ అంశాల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈవీఎం గోదాంలకు వేసి ఉన్న సీల్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జయశంకర్‌కు నివాళులు

### మండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్, జిల్లా కలెక్టర్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఆగస్టు 06, (ప్రజా జ్యోతి) :** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ ఏకశిలా పార్కులోని ఆచార్య జయశంకర్ విగ్రహానికి రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో, ప్రొఫెసర్ గా ఆయన చేసిన సేవలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ తహశీల్దార్ రవీందర్ రెడ్డి, ప్రొఫెసర్ జయశంకర్ కుటుంబ సభ్యులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దాలి

### - జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్






**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఆగస్టు 06, (ప్రజా జ్యోతి) :** విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారంలోని కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. కేజీబీవీ లోని తరగతి గదులు, స్టోర్ రూమ్, డార్మెట్రీ, వంటగదిని తనిఖీ చేశారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థినులు, ఉపాధ్యాయులతో కలెక్టర్ మాట్లాడారు. స్టోర్ రూమ్ లోని కూరగాయలు, నిత్యావసర వస్తువులను పరిశీలించారు. పాఠశాల ప్రాంగణం, పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విద్యార్థినుల అభ్యసన సామర్థ్యాలను మరింత మెరుగుపరచాలని అన్నారు. విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, తహసీల్దార్ సదానందం, పాఠశాల ప్రత్యేక అధికారి మాధవి, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## జయశంకర్ జయంతి వేడుకలు

### - మున్సిపల్ కమిషనర్ సుష్మ,



**పరకాల,ఆగస్టు 06, (ప్రజా జ్యోతి) :** తెలంగాణ సిద్ధాంతకర్త స్ఫూర్తి ప్రధాత ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ జయంతి వేడుకలను పరకాల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ సుష్మ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన ఆశయాలను గుర్తు చేసుకున్నారు. తడి పొడి చెత్త సేకరణపై అవగాహన కార్యక్రమాలు. పరకాల పురపాలక సంఘం లో నిరంతరం పారిశుద్ధ నిర్వహణలో భాగంగా పట్టణంలోని అన్ని వార్డులలో మహిళలకు తడి పొడి చెత్త వేరు చేసి ఇవ్వడం వలన కలిగే ప్రయోజనాల గురించి కమిషనర్ వివరించడం జరిగింది. విలీన గ్రామాలైన రాజుపేట, సీతారాంపురం గ్రామాలలో దోమల నివారణ కొరకు దోమల మందు పిచికారి చేయడం అలాగే ఫాగింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో కమిషనర్ తో పాటు సానిటరీ జవాన్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ వరంగల్‌లో బీటెక్ విద్యార్థులకై అభినందన కార్యక్రమం

### విద్యార్థులు సమర్థవంతమైన ఇంజినీర్లుగా ఎదగాలన్న ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డి





**హసన్ పర్తి, ఆగస్టు-06(ప్రజాజ్యోతి) :** కాకతీయ ఇంజినీరింగ్ & సైన్స్ సంస్థ వరంగల్ (కిట్స్‌డబ్ల్యూ)లో 2025-26 విద్యా సంవత్సరానికి కొత్తగా చేరిన బీటెక్ తొలి సంవత్సరం విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన "విద్యార్థి అభినందన కార్యక్రమం" (ఎస్ఓపీ) ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని సంస్థ ప్రాంగణంలోని అయిదు వేదికలైన ఆడిటోరియం, సిల్వర్ జూబిలీ సదస్సు మందిరం, న్యూ సెమినార్ హాల్, సివిల్ సెమినార్ హాల్, మెకానికల్ సెమినార్ హాల్‌లలో రెండు విడతలుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక్ రెడ్డి మాట్లాడుతూ, "ఇంజినీరింగ్ విద్యార్థులు పరిశ్రమలకు అనుగుణంగా మౌలిక విజ్ఞానం, నైపుణ్యాలను పొందాలని, సమాజం పట్ల మంచి విలువలు కలిగి ఉండాలని" ఆకాంక్షించారు. వారి దృష్టిని క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం వైపు మళ్లించుకోవాలని సూచించారు. నూతన విద్యా విధానానికి అనుగుణంగా విద్యార్థుల్లో సామర్థ్యాల పెంపుదల లక్ష్యంగా పాఠ్యాంశాలు రూపొందించామని వివరించారు. ఆవిష్కరణ, పరిశోధన, వ్యవస్థాపకత పట్ల ఆసక్తి పెంపొందించుకునేలా మార్గదర్శనం చేస్తున్నామన్నారు. డీన్ అకడమిక్ వ్యవహారాల అధికారి ప్రొఫెసర్ కె.వేణుమాధవ్ మాట్లాడుతూ, విద్యార్థులకు అన్ని శాఖల అధ్యాపకులను, ల్యాబ్‌లు, తరగతి గదులను పరిచయం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. తమ సంస్థ ఎనిమిదేళ్లుగా పసిడి వర్గ స్థాయి గుర్తింపు పొందుతోందని తెలిపారు. తొలి సంవత్సరానికి విద్యార్థుల అభివృద్ధి కోసం ఆగస్టు 7 నుంచి 14 వరకు జీవన నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నామని వెల్లడించారు. అదనంగా డ్యూయల్ డిగ్రీ విధానంలో గౌరవ డిగ్రీలు, చిన్న కోర్సులు కూడా అందుబాటులోకి తెచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. కోమల్ రెడ్డి, విభాగాధిపతులు ప్రొఫెసర్ శ్రీకాంత్ పబ్బా (మెకానికల్), ప్రొఫెసర్ కె. శివాని (ఎలక్ట్రానిక్స్), ప్రొఫెసర్ పి. నిరంజన్ (కంప్యూటర్ సైన్స్), ప్రొఫెసర్ ఎస్. నర్సింహారెడ్డి (కంప్యూటర్ విజ్ఞానం-ఏఐ), ప్రొఫెసర్ వీ. శంకర్ (నెట్‌వర్క్స్), డాక్టర్ ఎం.నర్సింహారావు (విద్యుత్), ఇతర డీన్స్, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు కలిపి దాదాపు 2000 మంది పాల్గొన్నారు.

## వికలాంగుల సింహ గర్జనను విజయవంతం చేయాలి

### ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి దుమ్ము వెంకటేశ్వర్లు



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 6 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణంలో వికలాంగుల మరియు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో వికలాంగుల సింహగర్జన విజయవంతం చేయడానికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని వికలాంగులు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని వికలాంగులకు 6000 వేలు రూపాయలు వితంతువులు వృద్ధులు ఒంటరి మహిళలు చేనేత బిడి గౌడ్ అన్నలకు 4000 రూపాయలు పించని ఇవ్వాలని డిమాండ్ చేశారు. మందకృష్ణ వికలాంగుల సింహ గర్జన ఆగస్టు 13వ. తేదీన లక్షలాది వికలాంగులతో భారీ బహిరంగ సభ పెడుతున్న సందర్భంగా మండల కేంద్రంలోని వికలాంగులు అత్యధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల జిల్లా అధ్యక్షులు మాచర్ల వంశీకృష్ణ గౌడ్ మాట్లాడుతూ మండల రాష్ట్రవ్యాప్తంగా వికలాంగుల సమస్యలు పరిష్కారానికి హైదరాబాదును చుట్టు ముట్టాలని మన హక్కులను సాధించుకునే వరకు ఎమ్మార్పీఎస్ మనకు అండగా ఉంటుందని ఈ తరుణంలో వికలాంగులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఆగస్టు 13న వికలాంగుల సింహ గర్జన విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా ఇన్చార్జ్ లు దుమ్ము వెంకటేశ్వర్లు, రుద్రారపు రామచంద్రం, జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మాచర్ల వంశీకృష్ణ గౌడ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్, వికలాంగుల మండల అధ్యక్షులు వీరగంటి సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి కన్నబోయిన కొమురక్క, వికలాంగుల టౌన్ ప్రెసిడెంట్ మీర్జా ముస్తాక్, అంజలి మరియు ఎమ్మార్పీఎస్ యూత్ అధ్యక్షులు మంథని రవితేజ, టౌన్ ప్రెసిడెంట్ చింతకుంట సదానందం, ప్రధాన కార్యదర్శి లింగాల సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు

### మాజీ ఎంపీపీ రాంబాబు గులాబీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించిన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి ఆగస్టు 6 ప్రజాజ్యోతి :** బిఆర్ఎస్ పార్టీ నాయకులను కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో ఇబ్బందులకు గురిచేయాలని చూస్తున్నదని కేసిఆర్‌ను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. బుధవారం ఆయన ఉకల్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో బిఆర్ఎస్ నాయకులను ఇబ్బందులు పెట్టాలని కాంగ్రెస్ నాయకులు ఆలోచిస్తున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలం అయిందని ఆయన తెలిపారు. టిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను ఇబ్బందులకు గురి చేస్తే ప్రజలు తిరగబడతారని ఆయన హెచ్చరించారు. బుధవారం ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఊకల్ గ్రామానికి చెందిన బీజేపీ పార్టీ నాయకులు, మాజీ ఎంపీపీ నాగపూరి రాంబాబు మరియు డికొండ దేవేందర్, డికొండ సుధాకర్, దామరాశెట్టి ఆగయ్య, బుర్ర రవి, కత్తి వెంకన్న, బండారి రాజు, రామగిరి భాస్కర్, అడ్లూరి రాంబాబు, చిదిరి రాజు, బండపల్లి సిద్దు తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరగా గులాబీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించిన.రాష్ట్ర మాజీ మంత్రిపాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,ఎంపీటీసీ పరిధి ఇంచార్జి ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కుంట బుచ్చమ్మ కుటుంబాన్ని పరామర్శించిన మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





**రాయపర్తి, ఆగస్టు 6, ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట రవి తల్లి కుంట బుచ్చమ్మ అనారోగ్యంతో మరణించగా, వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గారె నర్సయ్య మాజీ ఎంపిటిసి రామచందర్ మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి మండల పార్టీ నాయకులు పూస మదు స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బిల్ నాయక్ తండా వాసులకు డీజే బాక్స్ మైక్ సెట్ అందించిన శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి ఆగస్టు 6 ప్రజాజ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో డీజే బాక్స్ మైక్ సెట్ ను పంపిణి చేసిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలోఇటీవల తండా బాట కార్యక్రమంలో భాగంగా బీల్ నాయక్ తండా లో పర్యటించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ని స్థానిక మహిళలు తండాలో జరిగే ఉత్సవాల కోసం డీజే బాక్స్ మైక్ సెట్ అవసరం ఉందని కోరగా తక్షణమే స్పందించి బుధవారం బీల్ నాయక్ తండా ప్రజలకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన డీజే బాక్స్ మైక్ సెట్ ను మైలారం వారి స్వగృహం లో పంపిణి అందజేసినారు. ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడి ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఎనగందుల యాకనారాయణ, ఎంపీటీసీ పరిధి ఇంచార్జి ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ నాయకులు బిల్లా వెంకట్ రెడ్డి, ఐత రామ్ చందర్ ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, కోలా సంపత్, మండల పార్టీ నాయకులు బొడ్డు రంగయ్య, కుందూరు యాదగిరి రెడ్డి, సదా శ్రీనివాస్, గబ్బేట యాకయ్య, చందు రామ్, ఉబ్బని సింహాద్రి, రమేష్, గౌని అఖిల్, గుండె రాకేష్ స్థానిక నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలను కొనసాగిస్తాం

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి



**రాయపర్తి ఆగస్టు 6 ప్రజా జ్యోతి :** స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన స్వర్గీయ ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను కొనసాగిస్తామని రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం స్వరాష్ట్ర సాధనకై జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. రాయపర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో.. బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త ఉద్యమస్ఫూర్తి దాత స్వర్గీయ ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జన్మదినోత్సవ వేడుకలలోజయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించిన కార్యక్రమం నిర్వహించారు. రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డఆధ్వర్యంలో జరిగింది.సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాధనకై తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని, తెలంగాణ తొలి తరానికి ఊపిరి మలి తరానికి మార్గదర్శి అయిన జయశంకర్ జీవితం ఒక పాటనీయ గ్రంథమని మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి అన్నారు, జయశంకర్ ఆశయాలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కొనసాగిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హామ్య నాయక్, పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ పీఎం కృష్ణమాచార్యులు, రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్, మరియు మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారూ.

## తల్లిపాలు బిడ్డకు రోగ నిరోధక శక్తిని పెంచుతుంది



**శాయంపేట ఆగస్టు 6 ప్రజాజ్యోతి :** తల్లిపాలు బిడ్డకు పట్టియడం వల్ల రోగ నిరోధక శక్తిని పెంచుతుందని డాక్టర్ అభిరామిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పెద్ద కోడపాక గ్రామంలో ఉన్నటువంటి అంగన్వాడి కేంద్రాల్లో తల్లిపాల ఉత్సవాల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డాక్టర్ అభిరామిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ తల్లిపాల ఉత్సవాలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉంది అన్నారు. బిడ్డకు తల్లి పాలే అమృత మూర్ఛుపాలల్లో రోగనిరోధక శక్తి తల్లిపాలు తాగిన బిడ్డకు డయేరియా నియోనియా దరిచేరవు అన్నారు. తల్లిపాల విశిష్టత తల్లిపాలు బిడ్డకు పట్టిస్తే ఎంత క్షేమమో ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు తెలియజేయడం సంతోషమన్నారు. తల్లిపాల ఉత్సవాలు ప్రతి ఏటా గ్రామాల్లో నిర్వహించి కొత్తగా తల్లులైనటువంటి వారికి బాలింతలకి చిన్న చిన్న పిల్లల్ని అంగన్వాడికి తీసుకొచ్చే వారికి కూడా తల్లిపాలపై ఔన్నత్యం గురు నుండి అమృతంతో సమానమని అవగాహన కల్పించడం మంచి కార్యక్రమం అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సాంబ లక్ష్మి అంగన్వాడీ టీచర్లు కల్పన దేవి, సృజన, అరుణ, విజయ కుమారి ఆశ వర్కర్లు గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు ముద్దు డబ్బా పాలు వద్దు

### - అంగన్వాడి కేంద్రం 1లో తల్లిపాల వారోత్సవాలు

### - అవగాహన కల్పించిన అంగన్వాడి టీచర్ అంబాల విజయ



**ఎల్కతుర్తి ఆగస్టు 6 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ 1 కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని తేదీ, 01,08,2025 నుండి తేదీ, 07,08,2025 వరకు తల్లిపాల వారోత్సవాలు జరుపుతున్నాము. గర్భిణీ స్త్రీలు మంచి పోషకాహారం తీసుకుంటే డెలివరీ అయ్యాక పిల్లలకు సమృద్ధిగా పాలు వస్తాయి, పిల్లలకు పాలు సరిపోతాయి మునగాకు, ఆకు కూరలు, రాగులు, సజ్జలు, నువ్వులు, బెల్లం,పండ్లు దానిమ్మ, ఇలాంటివి ఆహారము తీసుకోవాలి బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు ముర్రుపాలు పట్టించాలి. ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుంది. కనీసం 6 నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలి, శిశువు పెరిగే కొద్దీ తల్లిపాలతో పాటు పోషక ఆహారం అలవాటు చేయాలి. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి సెంటర్ 1లో పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసము, గ్రహ సందర్శనలు చేయనైనది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రసూన, ఏఎన్ఎం స్వరూప, అంగన్వాడీ టీచర్ అంబాల విజయ, ఆశలు, రాధిక, రజిత, జమున, సుమలత, గౌతమి, జ్యోతి, లావణ్య, అశ్విని, జెడ్ పి హెచ్ ఎస్ హెచ్ ఎం దుర్గాభవాని, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఏఈ శిరీష్ కుమార్‌కు అభినందనలు



**హసన్‌పర్తి, ఆగస్టు-6 (ప్రజాజ్యోతి) :** టీజీఎన్‌పీడీసీఎల్ ఎస్సీ/ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఎన్నికల్లో హనుమకొండ జిల్లా కార్యదర్శిగా హసన్‌పర్తి విద్యుత్ అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ) శిరీష్ కుమార్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సమస్యలను సమీపించి, వాటిని పరిష్కరించేందుకు అండగా ఉంటాను అని హామీ ఇచ్చారు. శిరీష్ ఎన్నికపై హనుమకొండ జిల్లాలోని ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇంతకుముందు ఆత్మకూరు, కొత్తకొండలో బాధ్యతలు నిర్వర్తించిన శిరీష్, ప్రస్తుతం హసన్‌పర్తి ప్రాంతంలో అనేక ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసి, వినియోగదారుల సేవల విషయంలో ముందుండగా, కొత్త ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ పోల్‌ల ఏర్పాటు వంటి కార్యక్రమాల్లో చొరవ చూపారు. ఈ సేవలకు గుర్తింపుగా సీఎండీ చేత బెస్ట్ ఎంప్లాయీ అవార్డు అందుకున్నారు. ఆయన ఎంపికపై అసోసియేషన్ నాయకులు రౌతు రమేష్ కుమార్, రాజమౌళి, ధరావత్ శ్రీనివాస్, రాజు, వాజీద్ తదితరులు అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ నిషేధిత గుట్కా పాకెట్ల పట్టివేత



**శాయంపేట ఆగస్టు 6 ప్రజాజ్యోతి :** ప్రభుత్వ నిషేధిత ఉట్కా ప్యాకెట్లను పట్టుకున్న పోలీసులు, స్థానిక ఎస్సై పరమేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో పెట్రోలింగ్ చేస్తుండగా అదే గ్రామానికి చెందిన దూలం జయపాల్ కిరాణం షాపులో ప్రభుత్వ నిషేధిత గుట్కా అంబర్ ప్యాకెట్లు అమ్ముతున్నాడానే సమాచారం మేరకు కిరాణం షాపులో తనిఖీ చేయగా గుట్కా అంబర్ ప్యాకెట్లు లభించాయని వాటి విలువ 6513 రూపాయలు ఉంటుందని అట్టి పాకెట్లను మరియు షాప్ యజమాని ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామన్నారు. ఎవరైనా నిషేధిత గుట్కాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ కృష్ణమోహన్,సతీష్, క్రాంతి కుమార్,లలినా పాల్గొన్నారు.

## తెలంగాణవాదాన్ని ప్రపంచానికి చాటిన ప్రొఫెసర్ జయశంకర్ సార్

తుంగతుర్తి, ఆగస్టు 6(ప్రజాజ్యోతి): భారతశాబ్దాల తెలంగాణ ఉద్యమ చుక్కన్ని తెలంగాణ వాదాన్ని ప్రపంచాన్ని చాటిన మహజ్ఞని తెలంగాణ సిద్ధాంతకర్త ఉద్యమ స్ఫూర్తి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ అని బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ



కార్యాలయంలో జయశంకర్ జయంతి వేడుకలు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీతయ్య మాట్లాడుతూ..నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షకు ప్రతీక, తెలంగాణ మట్టిగడ్డ తీర్చిదిద్దిన ముద్దుబిడ్డ, సైద్ధాంతిక పునాదిని ఏర్పరిచిన గొప్ప దార్శనికుడు.. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ అని ఆయన జీవితం తెలంగాణకే స్ఫూర్తిదాయకం అన్నారు.ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని తన మార్గంలో పయనించడమే మనందరి ముందున్న ఏకైక లక్ష్యం. ఇదే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గుండగాని దుర్గయ్య, మాజీ సర్పంచ్ యాకు నాయక్,గోపగాని రమేష్,తడకమళ్ల రవికుమార్,గోపగాని వెంకన్న, సోమేశ్,లతీబ్,నల్లబెల్లి వెంకన్న, అశోక్, మల్లికార్జున్,మల్లేష్, మధు,సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

మిర్యాలగూడ, ఆగస్టు 06(ప్రజాజ్యోతి): తెలంగాణ సిద్దాంతకర్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని సబ్ కలెక్టరేట్



కార్యాలయంలో నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డి.ఎస్.పి రాజశేఖర్ రాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణకు జయశంకర్ సార్ చేసిన సేవలను కొనియాడారు. తెలంగాణ అస్తిత్వాన్ని ప్రజల్లోకి తీసుకుపోయి చైతన్యవంతం చేసి, ఉద్యమానికి ఊపిరిలూదిన జయశంకర్ సార్ స్ఫూర్తితో తెలంగాణను అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఏ.ఓ. శ్రీనివాస్ శర్మ, టూ టౌన్ సిఐ జెట్టి సోమ నరసయ్య, కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ జమాల్, సిబ్బందితోపాటు సీనియర్ జర్నలిస్టులు ఖాజా హమీదుద్దీన్, ఎండి అస్లాం,వెంకన్న, మంద సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదమరిస్తే అంతే సంగతులు..

### ప్రమాదకరంగా మారిన రోడ్డుపై గుంతలు ఇబ్బందులకు గురౌతున్న వాహనదారులు

వలిగొండ ఆగస్టు 6( ప్రజా జ్యోతి): భువనగిరి - చిట్యాల ప్రధాన రహదారిపై రోజు వందలాది వాహనదారులు, ప్రయాణికులు ప్రయాణిస్తుంటారు. వలిగొండ పట్టణ



శివారులోని డిబీఆర్ గార్డెన్ నుండి అక్కంపల్లి వరకు నడిరోడ్డుపై వర్షాలకు రోడ్డు దెబ్బతిని రోడ్డు మధ్యలో లోతైన గుంతలు ఏర్పడి రోడ్డుపై ప్రయాణించాలంటే వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భువనగిరి చిట్యాల ప్రధాన రహదారిపై హైదరాబాద్ కు వెళ్లాలంటే ఈ మార్గం ద్వారానే ప్రయాణం చేయాల్సి ఉ ఒటుంది.రోడ్డుపై లోతైన గుంతలు ఏర్పడడం వల్ల వర్షం రావడంతో గుంతలో నీరు రోడ్డుకు సమాంతరంగా నిలిచి ఉండటంతో ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి గుంతలో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్డుపై ప్రమాదకరంగా మారిన గుంతలకు మరమ్మత్తులు చేయించాలని వాహనదారులు ప్రయాణికులు ప్రజలు కోరుతున్నారు.

## పరిమితిని మించి వైద్యం చేయరాదు

### -మునగాల ప్రాథమిక వైద్యాధికారి రవీందర్

మునగాల ఆగస్టు 06 (ప్రజా జ్యోతి): మునగాల మండలంలోని ఆర్ఎంపీలతో బుధవారం మునగాల ప్రాథమిక వైద్యాధికారి రవీందర్ సమీక్ష సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఎంపీలు పరిమితిని వైద్యం చేసి ఇబ్బందులకు గురి కావద్దని ఏదైనా ఇబ్బందిగా ఉంటే ప్రభుత్వ వైద్యశాలలకు వెళ్ళమని చెప్పాలని ఆయన అన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకై ప్రభుత్వం

### కఠిన చర్యలు తీసుకోవాలి..!
### డి వై ఎఫ్ ఐ నాయకులు రవినాయక్, మల్లం మహేష్

మిర్యాలగూడ, ఆగస్టు 06,( ప్రజాజ్యోతి ): విద్యార్థులు, యువత గంజాయికి, డ్రగ్స్ కి బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, మాదకద్రవ్యాల నిర్మూలనకై ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రవినాయక్, మల్లం మహేష్ లు కోరారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్)కమిటి అధ్వర్యంలో మిర్యాలగూడ మండలం తడకమళ్ళ లో ర్యాలీ, సభ నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు గంజాయి, డ్రగ్స్ను నిర్మూలించాలని, ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లను నిషేదించాలని డిమాండ్ చేశారు. అనేక మంది విద్యార్థులు యువత గంజా యికి డ్రగ్స్కు బానిసలుగా మారి బంగారం లాంటి భవి ష్యత్తును నాశనం చేసుకొని ఉన్నత చదువులకు ఉద్యోగాలకు దూరమై కుటుంబాలకు భారమవుతున్నారని అన్నారు.యువత మత్తులోతేలియాడి జ్ఞానాన్ని, విచక్షణను, శక్తిసామర్థ్యా లను కోల్పోయి నిర్వీర్యమై, నిస్తేజంగా మారుతున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినా, గంజాయి డ్రగ్స్ వినియోగం



తగ్గడం లేదని ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం కఠిన చట్టాలను అమలు చేయాలన్నారు. నిరంతరం నిఘా పెట్టి అక్రమ రవాణాను అడ్డుకోవాలన్నారు. తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, ప్రభుత్వాలు, సమాజం అందరూ కలిసికట్టుగా పోరు సాగిస్తే మాదక ద్రవ్యాలు మహమ్మారిని తరిమివేయడం సాధ్యం అవుతుందన్నారు. డీవైఎఫ్ ఐ నిర్వహించే కార్యక్రమాల్లో విద్యార్థులు, యువత భాగస్వామ్యం కావాలన్నారు.జిల్లాలో అనేక పరిశ్రమలు ఉన్న స్థానిక యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడంలేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటినీ అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వాలు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకపోవడంతోనే యువత చెడు వ్యసానాలకు బానిసలు అవుతున్నారని అన్నారు. ప్రభుత్వాలు సరైన ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సైదమ్మ, వెంకటయ్య నాయకులు జిల్లా నగేష్,పంగ అశోక్, జిల్లోజు శ్రీను, కుమ్మరి సైదులు, గుండా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

### చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులు అర్పించిన కమిషనర్ గురులింగం

నాగార్జున సాగర్, ఆగస్టు 6 (ప్రజా జ్యోతి): నందికొండ మున్సిపాలిటీలో తెలంగాణ ఉ



ద్యమ స్ఫూర్తి ప్రదాతగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు,మున్సిపల్ సిబ్బందితో కలిసి కమిషనర్ గురులింగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, బుధవారం ఆచార్య జయశంకర్ 91వ జయంతి సందర్భంగా నందికొండ మున్సిపాలిటీ,కమిషనర్ జయశంకర్, చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు,ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్తగా,ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన మహనీయులు ఆచార్య కొత్తపల్లి జయశంకర్,ఆయన ప్రజల కోసం నిరంతరం తపించిన మహోన్నత వ్యక్తి జయశంకర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో,మున్సిపల్ అధికారులు,యం మహేష్,కే సంధ్య,బాలాజీ,అర్చన, రవికుమార్,సైదా,శ్రీను,మల్లేష్,హరికాంత్, మల్లేష్, సురేష్, శ్రీనివాస్, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

వలిగొండ ఆగస్టు 6 (ప్రజా జ్యోతి) బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పోరుబాట కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆయన అనుచరులతో కలిసి ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ బీసీలకు సామాజిక న్యాయం జరగాలంటే 42 శాతం రిజర్వేషన్ పార్లమెంట్లో అమలుచేసి బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన బీసీలను చిన్నచూపు చూస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తిని లింగయ్య,సహదేవ్ గౌడ్, పాలకూర వెంకటేశం గౌడ్, వంగాల అశోక్ గౌడ్, పల్సం సతీష్, కాసుల వెంకన్న, కొండూరు భాస్కర్, ఉలిపే మల్లేశం, బత్తిని చిన్న నాగేష్ గౌడ్, కొండూరు సాయి, మైసొల్ల ప్రవీణ్,పల్సం బాలరాజు, మాద శంకర్ గౌడ్ ,మైసొల్ల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కుంభం కీర్తి రెడ్డి జన్మదిన వేడుకలు

భువనగిరి,ఆగస్ట్ 6 (ప్రజాజ్యోతి): భువనగిరి,పట్టణంలోని స్థానిక ఏకే ప్యాలెస్ లో,కాంగ్రెస్ పార్టీ నాయకు రాలు మరియు భువనగిరి, ఎమ్మెల్యే కుమార్తె కుంభం కీర్తి రెడ్డి జన్మదిన వేడుకలు వస్తువుల సాయికిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారి జన్మదిన వేడుకల గుర్తుగా ఉప్పుతో, తయారు చేసిన బొమ్మ ను బహుకరించారు. ఈసందర్భంగా,వారు మాట్లా డుతూ రానున్న,రోజులలో కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్య కర్తలను కాపాడుకుం టానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్ చిస్తీ ఎండి మజర్,పిట్టల బాలరాజ్ యాదగిరి,గంగ శీను,ఈరపాక నరసింహ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

నిడమనూరు,ఆగస్టు 06,(ప్రజాజ్యోతి): తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు బుధవారం నిడమనూరు మార్కెట్ కార్యాలయంలో




నిర్వహించారు. ఈసందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణకు జయశంకర్ సార్ చేసిన సేవలను కొనియాడారు. అదేవిధంగా తెలంగాణ అస్తిత్వాన్ని ప్రజల్లోకి తీసుకుపోయి చైతన్యవంతం చేసి ఉద్యమానికి ఊపిరిలూదిన జయశంకర్ సార్ స్ఫూర్తితో తెలంగాణను అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి,పాలకవర్గ సభ్యులు సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## 100 రోజుల ప్రణాళికలో భాగంగా మొక్కల పంపిణీ

### ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు
### పాఠశాలల్లో మొక్కలు నాటుతున్న మున్సిపల్ సిబ్బంది

అలేరు, ఆగస్టు 7(ప్రజా జ్యోతి): రాష్ట్ర కమిషనర్, డైరెక్టర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాలు, జిల్లా





కలెక్టర్, అదనపు కలెక్టర్ సూచనలతో వంద రోజుల ప్రణాళిక కార్యక్రమంలో బాగంగా బుధవారం అలేరు పురపాలక సంఘ కార్యాలయం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల (బాలికలు)కు చెందిన విద్యార్థినీ విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేశారు. తెలంగాణ జాతిపిత ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్, మేనేజర్ బి. జగన్ మోహన్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ముందస్తు అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

- పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్
- ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి

నాంపల్లి, ఆగస్టు,06,(ప్రజా జ్యోతి): మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, చలో హైదరాబాద్ వెళ్లే కార్మికులను ముందస్తు అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదని,ముందస్తు అరెస్టులతో ఉద్యమాలని ఆపలేరని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అన్నారు. బుధవారం



మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ సిఐటియు పిలుపు మేరకు చలో హైదరాబాద్ విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు మండల కార్మికులను పోకుండా నాంపల్లి పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ కార్మికుల కనీస వేతనం అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు సకాలంలో బిల్లులు వేతనాలు రాక ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టలేక కుటుంబాలు గడపలేక కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులు వేతనాలు వెంటనే చెల్లించాలని కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా బిల్లులు వేతనాలు చెల్లించాలని,ప్రతీ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముందస్తు అరెస్టు అయిన వారిలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ కార్మికులు ప్రమిల, సైదమ్మ, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ సొసైటీ తరపున మృత కుటుంబానికి బియ్యం అందజేత

అలేరు, ఆగస్టు 7(ప్రజా జ్యోతి): ఆలేరు పట్టణానికి చెందిన జంగిటి మల్లేష్ తండ్రి జంగిటి ఓదాయ్య అనారోగ్య కారణంగా ఇటీవల అనారోగ్యంతో



మరణించగా విషయం తెలుసుకున్న సొసైటీ సభ్యులు వారి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. బుధవారం మల్లేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి శ్రీరామ్ సొసైటీ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కొరుటూరు సిద్ధిలింగం, ఉపాధ్యక్షులు జూకంటి సిద్ధులు, కోశాధికారి దూడల ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఏలగల శివుడు, తదితరులు కొరుటూరి భాస్కర్, జూల శ్రీకాంత్, కటుకూరి బాలరాజు, జంగిలిపురం రవికుమార్, కొరుటూరు ప్రశాంత్, కుమార్, కొరుటూరి రాజు పాల్గొన్నారు.

## దండుగుల యాదగిరి కుటుంబానికి కాంగ్రెస్ నేతల ఆర్థిక సహాయం

ఆలేరు, ఆగస్టు 7(ప్రజా జ్యోతి): మున్సిపల్ 6వ వార్డు క్రాంతి నగర్కు చెందిన దండుగుల యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాగా,



బుధవారం యాదగిరి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ 6వ వార్డు కంటెస్టెడ్ కౌన్సిలర్ అంగిడి ఆంజనేయులు వారి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా యాదగిరి కుటుంబ సభ్యులకు రూ. 5000 ఆర్థిక సహాయం అందించారు. వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్ రూ. 2500 సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.ఎ. ఎజాజ్, సీనియర్ నాయకులు కుళ్ళ నర్సింలు, వల్లేపు ఉప్పలయ్య, ఆలేటి పొండు, వల్లెపు కుమార్, వల్లెపు శ్రీను, వల్లెపు శంకర్ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## సుష్మా స్వరాజ్ వర్ధంతి సందర్భంగా ఆలేరు బీజేపీ నాయకుల నివాళులు

ఆలేరు, ఆగస్టు 6(ప్రజా జ్యోతి): బిజెపి సీనియర్ నాయకురాలు, కేంద్ర మాజీ మంత్రివర్యులు సుష్మా స్వరాజ్ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆలేరు మండలంలోని పలు గ్రామాలలో వర్ధంతి ఘనంగా నిర్వహించారు. బుధవారం బీజేపీ ఆలేరు పట్టణ కార్యాలయంలో తెలంగాణ చిన్నమ్మగా పేరుగాంచిన సుష్మా స్వరాజ్ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ



ప్రధాన కార్యదర్శి ఎలగల వెంకటేష్, సుంకరి సృజన్ కుమార్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ సుక్కరాజు, జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ, జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్డేమాన్ నరేందర్, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ వసతి గృహంలో వైద్య పరీక్షలు





**భిక్కనూరు ఆగస్టు 6 (ప్రజా జ్యోతి)** భిక్కనూర్ మండల కేంద్రంలోని బీసీ వసతి గృహాన్ని బుధవారం ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ యమీమా సందర్శించారు .14 అనుమానిత పిల్లలను పరీక్ష చేశారు వీరిలో 8 మందికి మలేరియా 6 డెంగ్యూ పరీక్షలు నిర్వహించారు .అందరికీ నెగటివ్ వచ్చిందని, పదిమంది పిల్లలు జ్వరము, గొంతు నొప్పితో బాధపడుతున్న రని, తెలుసుకొని వారికి మందులను ఇచ్చారు.హాస్టల్ పరిసరాలను మండల విస్తరణాధికారి వెంకటరమణ మరియు బహుళ ప్రయోజన ఆరోగ్య సహాయకుడు సతీష్ ,ఏఎన్ఎం శ్యామల, మరియు ఆశా కార్యకర్తలతో కలిసి పరిశీలించి పరిసరాలు అన్ని నీటి నిలువలు లేకుండా పరిశుభ్రంగా ఉన్నాయని పరిశుభ్రంగా ఉంచినందుకు వార్డెన్ సునీత ను అభినందించారు.పిల్లలందరికీ సీజన్లో వచ్చే వ్యాధులు ,వాటి నివారణ కొరకు తీసుకోవలసిన చర్యలను గురించి వివరించారు.

## తెలంగాణస సమాజానికి
# సేవలందించిన కొత్తపెల్లి జయశంకర్
### – జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి జూలై 6. (ప్రజాజ్యోతి)** ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ జయంతి సందర్భంగా బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారికంగా నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసిన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని రంగాలలో వెనుకబడిన తెలంగాణ సమాజాన్ని చైతన్య పరిచేందుకు ఆచార్య జయశంకర్ తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. ముఖ్యంగా ఉన్నత విద్యావంతుడైన ఆయన తెలంగాణ సమాజానికి జరుగుతున్న అన్యాయాలను చూసి చెలించి అన్ని దశల తెలంగాణ ఉద్యమాలలో క్రియాశీలకంగా పాల్గొని తన రచనలు, ప్రసంగాల ద్వారా తెలంగాణ సమాజాన్ని తట్టి లేపి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరి పోశారన్నారు. కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ గా వేలాదిమంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి మార్గదర్శక నిలిచారని ఆయన అడుగుజాడల్లో తెలంగాణ సమాజ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, కలెక్టరేట్ ఏవో, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, టీఎన్జీవో, టీజీవో నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విష జ్వరాల బారి నుండి ప్రజలను రక్షించండి



**భిక్కనూరు ఆగస్టు 6 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రానికి చెందిన జిల్లా సమాచార హక్కు రక్షణ చట్టం ప్రతినిధి గంగుల రవీందర్ బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజ్ కిరణ్ రెడ్డికి వినతి పత్రం అందించారు.ఇందులో భాగంగా గ్రామంలో పెరిగిన పిచ్చి మొక్కలను మరియు గడ్డిని తొలగించి దోమల బెడద నుంచి ప్రజలను రక్షించాలని కోరుతూ, గుంతలలో నీళ్లు నిలువ లేకుండా చూడాలని, దోమల నివారణకు దోమల మందుతో పిచికారి చేయించి సీజనల్ వ్యాధుల నుండి ప్రజలను అప్రమత్తం చేసే దిశగా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా తెలిపారు .అదే విధంగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ యమీమా మరియు విస్తరణాధికారి వెంకటరమణ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలలో ఎప్పటికప్పుడు విష జ్వరాల పట్ల అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నప్పటికీ, పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యం వల్ల గ్రామాలలో దోమల బెడద ఎక్కువగా ఉండటం వల్ల దోమల మందు పిచికారి చేయకపోవడంతో, ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారని తెలిపారు.కావున తక్షణమే మండల పరిషత్ అభివృద్ధి అధికారి పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రతినిధులు కర్నాల శ్రీను, రాజు, శేఖర్ పాల్గొన్నారు.

# ప్రయాణికుల విజ్ఞప్తిని పట్టించుకోని డిపో మేనేజర్




**భిక్కనూరు ఆగస్టు 6( ప్రజా జ్యోతి)** భిక్కనూరు మండలం ఇసన్నపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు గత నెలలో ప్రజా జ్యోతి ద్వారా విజ్ఞప్తి చేసిన విషయం తెలిసిందే, గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు బుధవారం ప్రజా జ్యోతి ద్వారా డిపో మేనేజర్ కర్ణశ్రీ తో టెలిఫోన్ ద్వారా మాట్లాడగా ఇస్సన్నపల్లి గ్రామానికి గత ఐదు సంవత్సరాల నుండి బస్సు రావడం లేదని ఉపాధి అవసరాల కోసం మరియు పాఠశాల కళాశాలలకు వెళ్లే విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని బస్సు సౌకర్యాన్ని కల్పించాలని అడగగా ఆమె నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడం జరిగింది.ఆమె నిర్లక్ష్య వైఖరికి నిరసనగా బీసీ సంక్షేమ సంఘ సహాయ కార్యదర్శి గుడిసె చిన్న యాదగిరి ఆధ్వర్యంలో గ్రామస్తులు త్వరలోనే డిపో ముట్టడికి యత్నిస్తామని హెచ్చరించారు.

## పట్టణ బీఆర్ఎస్ పార్టీ అద్వర్యంలో
# ఆచార్య కొత్తపల్లి జయశంకర్‌కి ఘన నివాళులు

**కామారెడ్డి ప్రతినిధి జూలై 6. (ప్రజాజ్యోతి)** ఆరు దశాబ్దాల తెలంగాణ ఉద్యమ చుక్కాని తెలంగాణ వాదన్ని ప్రపంచానికి చాటిన మహజ్ఞని తెలంగాణ సిద్ధాంతకర్త ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రైల్వే బ్రిడ్జి మరియు ఫ్రొబైల్ స్కూల్ వద్ద గల ఆచార్య కొత్తపల్లి జయశంకర్ విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించిన పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జూకంటి ప్రభాకర్ రెడ్డి, కామారెడ్డి నియోజకవర్గ అధికార ప్రతినిధి గైని శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ హఫీజ్ బెగ్, మాజీ కౌన్సిలర్లు గెరిగంటి లక్ష్మీనారాయణ, మాసుల లక్ష్మీనారాయణ, సంగి మోహన్, మల్లేష్ యాదవ్, నాయకులు జగదీష్ యాదవ్, నర్సగౌడ్,ఆనందరాములు, రమణరావు, కృష్ణ యాదవ్, శ్యాం, ముఖిద్, లత, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.




# కామారెడ్డి డిపో మేనేజర్‌కి వినతిపత్రం



**భిక్కనూరు ఆగస్టు 6 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రానికి చెందిన మానవ హక్కుల జిల్లా అధ్యక్షుడు జ్ఞాన ప్రకాశ్ రెడ్డి మంగళవారం కామారెడ్డి డిపో మేనేజర్ కర్ణ శ్రీని కలసి వినతిపత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..భిక్కనూరు ప్రయాణ ప్రాంగణంలో అన్ని డిపోలకు చెందిన బస్సులను ఆపాలని, ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్ ను అన్ని రకాలుగా అభివృద్ధి చేసినట్టు చెప్పారు.అన్ని డిపోల బస్సులు బిక్కనూర్ కు రావడం వల్ల ప్రయాణం మరింత సులభం అవుతుందని ఆయన తెలిపారు.

## ప్రొఫెసర్ జయశంకర్
# జయంతిని అడ్డుకున్న కళాశాల ప్రిన్సిపల్




**భిక్కనూరు ఆగస్టు 6(ప్రజా జ్యోతి )** భిక్కనూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని జరపడానికి కళాశాల ప్రిన్సిపల్ మరియు సిబ్బంది నిరాకరించారు.దీంతో నోడల్ ఆఫీసర్ సలీం అనుమతితో,కళాశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు టీజీవిపి మండల అధ్యక్షుడు భరత్ రాజ్ మరియు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ గాని సిబ్బంది గానీ పాల్గొనలేదు. ఇది సిగ్గుమాలిన చర్యగా విద్యార్థి నాయకులు సూచించారు.

## బీర్కూర్ జూనియర్ కళాశాలను
# సందర్శించిన ప్రభుత్వ అధికారులు



**ప్రజా జ్యోతి బీర్కూర్ ఆగస్టు 6.** బిర్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ప్రత్యేక అధికారి గౌరవ శ్రీ దాసరి ఒడ్డేన్న జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం తో కలిసి కళాశాలని సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా ఒడ్డెన్న మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలకు రెగ్యులర్ గా వస్తూ అధ్యాపకులు బోధించిన పాఠ్యాంశాలను అర్థం చేసుకొని మంచిగా చదువుకోవాలని అదే విధంగా ఫిజిక్స్ వాల కాన్ అకాడమీ వాళ్ళు నిర్వహిస్తున్న నీట్ ఎంసెట్ క్లాసులు విని ర్యాంకులు తీసుకురావాలని పిల్లలని సూచించారు తదనంతరం ప్రొఫెసర్ జయశంకర్ సార్ గారి జయంతి సందర్భంగా వారిని పుల మాల వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సార్ మోహన్ రెడ్డి, అధ్యాపకులు శివ, చంద్రశేఖర్, రమేష్, సత్యాన్న, రంజిత్, సౌమ్య దేవిసింగ్, సతీష్, నారాగౌడ్, సుభాష్, బాలకిషన్, రాకేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోనసముందర్‌లో
# ప్రొఫెసర్ జయశంకర్ జయంతి




**కమ్మర్ పల్లి ఆగస్టు06 ప్రజా జ్యోతి.** కమ్మర్పల్లి మండల కోనసమందర్ గ్రామంలో తెలంగాణ ఉద్యమ నేత, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ ఆవరణలో కార్యదర్శి నవీన్ గౌడ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సేవలను గుర్తు చేసుకున్నారు, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఆయన పోషించిన పాత్రను కొనియాడుతూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు, ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కారోబార్, మోహన్ కాంగ్రెస్ పార్టీ స్థానిక గ్రామ శాఖ అధ్యక్షులు సామా మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెంగల అశోక్ బాల్కొండ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బట్టల సతీష్,బద్దం గంగారెడ్డి ఏఎన్ఎం అమృత, ఆశ వర్కర్లు సుజాత, సత్య గంగు, సంధ్య. సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం తక్కువ వ్యయంతో పూర్తిచేయాలి



**భిక్కనూరు ఆగస్టు 6( ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని బస్వాపూర్ గ్రామంలోని ఎన్టీఆర్ కాలనీలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని బుధవారం తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ వి.పి గౌతమ్ అదనపు కలెక్టర్ చందర్ నాయక్ పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గృహ నిర్మాణ లబ్ధిదారులను పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు.ప్రధానంగా ఇసుక సరఫరా విషయంలో మండల తాసిల్దార్ ని ఉచితంగా లేదా తక్కువ ధరకు సరఫరా చేయాలని హెచ్చరించారు.మరియు అధిక వ్యయం కాకుండా తక్కువ ధరలకే లభించే వస్తువులను కొనుగోలు చేయాలని సూచించారు.ఇటుక మరియు కంకర క్వారీ యజమానులతో మాట్లాడి ధరలను నియంత్రించడానికి ప్రయత్నం చేయాలని డిస్టిక్ హౌసింగ్ సుభాష్ మరియు డిస్టిక్ హౌసింగ్ పీడీ విజయ పాల్ రెడ్డి సూచించారు.అనంతరం లబ్ధిదారులను బిల్లులు సకాలంలో అందుతున్నాయా లేదా విషయాలను అడగగా అందరూ లబ్ధిదారులు కూడా సకాలంలో అందుతున్నాయని తెలుపగా సంతృప్తి చెందారు.అనంతరం భిక్కనూరు మండల కేంద్ర పరిధిలో నిర్మించిన నమూనా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ నిధులు ఐదు లక్షలలో ఐదు లక్షలలో ఇంటి పూర్తి నిర్మాణం అయ్యే విధంగా చూసుకోవాలని ,లబ్ధిదారులు అప్పుల పాలు కావద్దని ఆయన తెలిపారు.అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజ్ కిరణ్ రెడ్డిని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ అదనపు కలెక్టర్ చందర్ నాయక్ , జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ విజయపాల్ రెడ్డి , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుభాష్ ,మండల ప్రత్యేక అధికారి శ్రీ పివి శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి రాజ్ కిరణ్ రెడ్డి తహసిల్దార్ సునీత దేవి మరియు ఆయా పంచాయతీ కార్యదర్శులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో
# పూజ సామాగ్రి, ప్రసాద దుకాణాల వేలంపాట





**ఎడపల్లి ఆగస్ట్ 06(ప్రజాజ్యోతి)** ఎడపల్లి మండలంలోని జానకపేట గ్రామ శివారులో గల పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో బుధవారం ఉదయం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో వేలంపాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈనెల 23వ తేదీన శనివారం అమావాస్య పర్వదినం వస్తున్న నేపథ్యంలో వేలంపాట కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించినట్లు ఆలయ ఈవో గింజుపల్లి వేణు తెలిపారు. వేలం పాటలో చిరు వ్యాపారులు ముందుకు వచ్చారు. కొబ్బరికాయలు, నవధాన్యాలు పూజా సామాగ్రి అమ్ముకొనుటకు జి సురేష్ నిజామాబాద్ 48,000/ రూపాయలకు వేలం పాటలో దక్కించుకున్నారు. లడ్డు, పులిహోర అమ్ముకొనుటగాను జీ. నితిన్ నిజామాబాద్ అనే వ్యక్తి 42,000/ రూపాయలకు, సైకిల్ స్టాండ్ నిర్వాహన కొరకు నీలం సుమన్ జానకంపేట గ్రామానికి చెందిన వ్యక్తి 5,500/- రూపాయలకు వేలం పాటలో దక్కించుకున్నారు. వేలం పాట కార్యక్రమంలో ఎన్ సుమన్ జూనియర్ సహాయకులు, సహాయ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయం నిజామాబాద్ ఆధ్వర్యంలో వేలం వేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు.ఈ వేలంపాట కార్యక్రమంలో ఆలయ జూనియర్ అసిస్టెంట్ రఘు, జానకంపేట గ్రామ పెద్దలు రాధా కిషన్ గౌడ్, కిషోర్, యూత్ సభ్యులు వ్యాపారవేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పౌల్ట్రీఫారాన్ని తనిఖీ చేసిన
# జిల్లా వ్యవసాయశాఖ అధికారి



**ఎడపల్లి ఆగస్ట్ 06(ప్రజాజ్యోతి)** ఎడపల్లి మండలం పోచారం గ్రామ శివారులో గల మహమ్మద్ నయీమ్ పౌల్ట్రీఫారాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం గోవింద్ తనిఖీ చేశారు. సబ్సిడీపై పంపిణీ చేసే యూరియాను పౌల్ట్రీ ఫారం లో ఏమైనా వాడుతున్నారా అని పౌల్ట్రీ ఫారం యజమాని మహమ్మద్ నయీమ్ ను అడిగి తెలుసుకున్నారు. పౌల్ట్రీ ఫారాన్ని ఆయన పరిశీలన చేశారు. పౌల్ట్రీ ఫారంలో యూరియా వాడకూడదని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవిందు తెలిపారు. ఆయన వెంట ఎడపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్ధి రామేశ్వర్ ఉన్నారు.

## జంతర్ మంతర్‌లో సిరికొండ
# కాంగ్రెస్ నేతల రిజర్వేషన్ గళం
### – రూరల్ ఎమ్మెల్యే డా భూపతిరెడ్డి నాయకత్వంలో ప్రజా ఉద్యమానికి మద్దతు






**సిరికొండ ఆగస్ట్ 6(ప్రజా జ్యోతి)** సిరికొండ మండలంలోని కాంగ్రెస్ నాయకులు న్యూఢిల్లీలో జంతర్ మంతర్ ప్రాంగన వేదికపై నినాదాలు, జోష్ నింపుతూ నిలిచిన తెలంగాణ నేతలు.అందులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం.కేంద్ర ప్రభుత్వ బిసి లకు 42 శాతం రిజర్వేషన్ ప్రవేశపెట్టాలని ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర బుధవారం ధర్నా నిర్వహించారు. ప్రజావిరుద్ధ విధానాలను నిరసిస్తూ నిర్వహించిన దేశవ్యాప్త ధర్నాలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. భూపతిరెడ్డి పిలుపుతో నిజామాబాద్ రూరల్,సిరికొండ మండలంలోని చెందిన కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొన్నారు.సాధారణ ప్రజలపై భారం మోపుతున్న రైతు చట్టాలు, విద్యా రంగంలో వసూళ్ల పెంపు, ఉద్యోగ అవకాశాలపై పెనుమబ్బులపై గళమెత్తారు.జై కాంగ్రెస్ %-% జై రాహుల్ గాంధీ నినాదాలతో జంతర్ మంతర్ పరిసరాలను హోరెత్తించారు. సిరికొండ నుంచి వచ్చిన యువజన నేతలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు డా. భూపతిరెడ్డి కి పూర్తి మద్దతుగా కనిపించారు. వీరంతా ఒక్కటిగా ఉద్యమ స్ఫూర్తిని ప్రదర్శిస్తూ, కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల నేతలు ఎమ్మెల్యే భూపతిరెడ్డి తో కలిసి గ్రూప్ ఫోటోలు దిగుతూ తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు.వారి ఉత్సాహం, నిబద్ధత అక్కడకు వచ్చిన ప్రతి ఒక్కరి దృష్టిని ఆకర్షించగా,తెలంగాణ కాంగ్రెస్ శ్రేణుల్లో నిజామాబాద్ రూరల్ సిరికొండ నేతల హాజరే హైలైట్ గా నిలిచింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాకారం రవి, జిల్లా యువ నాయకుడు ఉమ్మ నరేష్, చిన్న వాల్గోట్ మాజీ సర్పంచ్, సీనియర్ నాయకుడు దేగం సాయన్న, రూరల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా మూలా నక్షత్ర విశేష పూజలు

- విశేష అలంకరణలో శ్రీవిద్యాధరి అమ్మవారు




వర్గల్ ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో బుధవారం మూలా నక్షత్ర విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు అమ్మవారికి విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజలు, లక్ష పుష్పార్చన, చండీ హెూమం తదితర ఘనంగా నిర్వహించారు. కాగా మొదటగా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో మూల మహెూత్సవానికి అంకురార్పణ చేశారు. అనంతరం తులసి, వివిధ రకాల పుష్పాలతో అమ్మవారి విశేషాలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. క్షేత్రానికి తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు

మెదక్ (ప్రజాజ్యోతి) మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్లు మల్లికార్జున్ గౌడ్ బట్టి జగపతి, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు,మాజీ కౌన్సిలర్ లు,నాయకులతో బుధవారం ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ లు మల్లికార్జున గౌడ్ బట్టి జగపతి, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమస్ఫూర్తి ప్రదాత, ప్రజల్లో ఉద్యమ చైతన్యాన్ని నింపిన సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉద్యమంలో ప్రొఫెసర్ సేవలను గుర్తు చేసుకున్నారు.తెలంగాణ ఏర్పాటు కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని అన్నారు. తెలంగాణ ఉద్యమ నిర్మాణంలో కేసీఆర్కు వెన్నంటి ఉండి,రాష్ట్రసాధనలో భాగస్వాములయ్యారని చెప్పారు. తెలంగాణ సాధనే ఊపిరిగా శ్వాస ఉన్నంతవరకు ఉద్యమించారని కొనియాడారు. జయశంకర్ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని కోరారు.భూపాలపల్లి జిల్లాకు, అగ్రికల్చర్ యూనివర్సిటీ కి జయశంకర్ సార్ పేరు పెట్టడంతో పాటు, ఏటా ఆయన జయంతి, వర్ధంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించేలా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయించారు. జయశంకర్ సార్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని వారి మార్గంలో పయనించడమే వారికి మనమిచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు జయరాజ్,ఆర్కే శ్రీనివాస్, భీమరి.కిషోర్ అంకం. చంద్రకళ మాయ మల్లేశం, నాయకులు లింగారెడ్డి, మోచి. కిషన్, రవి,మమ్మద్,ఇస్మాయిల్, జుబేర్ అహ్మద్, మోహన్ నాయక్, కిరణ్ భువన్ తదితరులు పాల్గొన్నారు.

## టీజీఐసీ అధికారులు నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు.?

- కొండాపూర్ పారిశ్రామిక వాడలో ఇష్టారాజ్యంగా ప్లాస్టింగుల ఏర్పాటు
- బ్లాస్టింగ్ల బెడదతో బోరుబావిలు కూలిపోతున్న పట్టించుకోని సంబంధిత అధికారులు



మనోహరాబాద్, ఆగస్టు 06 ( ప్రజా జ్యోతి ) కొండాపూర్ పారిశ్రామిక వాడలో ప్రభుత్వ అనుమతులు లేకుండా ఓవర్ బ్లాస్టింగ్ మాత్రం పారిశ్రామికవాడల చుట్టుపక్కల ఉన్న వారి రైతుల బోరుబావులు అక్రమ బ్లాస్టింగ్ చేయడంతో బోర్ బావులు కూలిపోవడంతో పాటు బావి మోటర్లు ఇరుక్కుని రైతుల సతమతమవుతూ మోటర్ బోరుబావి నుంచి బయటకు తీయాలంటే అప్పుల పాలవుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే టి జి ఐ ఐ సి ప్రభుత్వం వారు. పారిశ్రామికవేత్తలకు ప్లాట్ల రూపంలో భూమి కేటాయించి రోడ్లు విద్యుత్ మాత్రమే మా బాధ్యత అని. టి జి ఐ ఐ సి వారు తెలిపారు. మిగతా ఏవి ఉన్నా ప్రభుత్వ అనుమతులు తీసుకొని పనులు నిర్వహించుకోవాలని టి.జి.ఐ.సి అధికారులు భూములు కేటాయించినప్పుడే సంబంధిత డాక్యుమెంట్లో పొందుపరిచినట్లు టి జి ఐ ఐ సి వారు తెలిపారు. వీరికి విరుద్ధంగా ప్రభుత్వం పేరు చెప్పుకొని అక్రమాలకు పాల్పడుతున్న పారిశ్రామికవేతలపై ఇతర కాంట్రాక్టర్లపై చర్యలు ఉండవా అని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా టి జి ఐ ఐ సి అధికారులు చీము నెత్తురు సిగ్గు ఉంటే వీరిచ్చిన అనుమతల మించి ఎవరైనా ఇల్లీగల్ దందాలకు పాల్పడితే వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఢిల్లీకి తరలిన సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు



సిద్ధిపేట( ప్రజా జ్యోతి ) కేంద్ర ప్రభుత్వం బిసి బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేస్తూ రాష్ట కాంగ్రెస్ ప్రభుత్వము ఢిల్లీలో చేపట్టిన బిసి ధర్నాను విజయవంతం చేస్తామని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించనున్న బిసి ధర్నాలో పాల్గొనాలని సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు వివేక్ పొన్నం ప్రభాకర్ సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ సిద్ధిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో చేయని విధంగా బిసి కులగణన చేసి బిసి బిల్లును వెంటనే ఆమోదించాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్రానికి బిల్లును పంపించారని అన్నారు. కానీ ప్రధానమంత్రి మోడీ బిల్లు ఆమోదించకుండా కాలయాపన చేస్తున్నారు అని అన్నారు. ముస్లింలకు రిజర్వేషన్ పెరుగుతుందని ఆరోపణలు చేస్తూ మోడీ ప్రభుత్వం బీసీ బిల్లును వ్యతిరేకిస్తున్నది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి ఏ వర్గమూ మీద ప్రేమ లేదు అని కేవలం అదానీ అంబానీలా మీద ఎక్కడలేని ప్రేమ చూపిస్తున్నాడు అని అన్నారు. బిసిల పట్ల మోడీ కి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో బయటపడింది అని అన్నారు. బిసిల వర్గానికి కట్టుబడి ఉండి బిసి అభివృద్ధి అభ్యున్నతి కోసం వెంటనే బిల్లు ను ఆమోదించాలి అని అన్నారు. కేంద్రం ప్రభుత్వం ప్రధానమంత్రి మోడీ మెడలు వచ్చి బిల్లు పాస్ చేయిస్తాం అని అన్నారు. పార్లమెంటులో బిల్లు ఆమోదించాలి అని రాహుల్ గాంధీ ఖర్గే సోనియా గాంధీ ప్రియాంక గాంధీ లు ఆధ్వర్యంలో పోరాటం చేస్తాం అని అన్నారు. ఇప్పటికైనా మోడీ బిసి ప్రజల అభ్యున్నతి దృష్టిలో పెట్టుకుని బిల్లును పార్లమెంట్ లో పాస్ చేయించాలి అని అన్నారు. గయాజుద్దీన్ హర్షద్ ఆలకుంట మహేందర్ మల్లేశం రఘు గోవర్ధన్ రాజు నాయకులు పాల్గొన్నారు

## ఉద్యమకారునికి దక్కిన అరుదైన గౌరవం

- పాలకుడు కాదు సమాజ సేవకుడు - మల్లెపెల్లి బిడ్డకు గౌరవ డాక్టరేట్ - ఆగస్టు 30న అవార్డు ప్రధానం



కొండాపూర్ ప్రజా జ్యోతి మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామానికి చెందిన ఐల్. రెడ్డి గారి నరసింహారెడ్డి ఇప్పటివరకు మల్లేపల్లి గ్రామంలో అమ్మాయి అబ్బాయిల పెళ్లిలకు గాను 33 మందికి పుస్తె మెట్టెలకు గాను సుమారుగా 5.00000 లక్షల రూపాయలు ఇచ్చారు.మల్లేపల్లి .గోపులారం. గుంతపల్లి. గ్రామాలకు మూడు శివలింగాలు ఇప్పియడం జరిగిందని మల్లేపల్లి లో కేతకి భ్రమరాంబ మల్లికార్జున స్వామి విగ్రహాలను ఇప్పియడం జరిగిందని మల్లేపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఇప్పియడం జరిగిందని మల్లేపల్లి లో స్వామి వివేకానంద అంబేద్కర్ విగ్రహాలకు నాకు తగినంత ఆర్థిక సహాయం చేయడం జరిగిందని మల్లేపల్లి హనుమాన్ మందిర్ లో శ్రీ సీత .రాముల లక్ష్మణ విగ్రహాలను కూడా ఇప్పియడం జరిగిందని మల్లేపల్లి హైస్కూల్లో గత నాలుగు సంవత్సరాల నుండి ఎవరైతే పదవ తరగతి ఫస్ట్ క్లాస్ లో పాస్ అవుతున్నారో వాళ్ళకి పదివేల రూపాయల పారితోషికం ఇస్తున్నానని మల్లేపల్లి సిఎస్ఐ చర్చ్ నూతన నిర్మాణానికి నా వంతుగా100000 లక్ష రూపాయలు ఇవ్వడం జరిగిందని ప్రతి రంజాన్ పండుగకు పేద ముస్లింల కోరిక మేరకు 15. మందికి కొత్త బట్టలు ఇవ్వడం జరుగుతుందని దసరా పండుగ సందర్భంగా 100. చీరలు పంచడం అలాగే ఒక 20 మందికి బట్టలు ఇవ్వడం క్రిస్టమస్ పండుగ కూడా కొత్త బట్టలు ఇవ్వడం మల్లేపల్లి లో నాలుగు సంవత్సరాల నుండి ఎవరైతే పేదవాళ్లు చనిపోతారో వాళ్ళ అంతిమ సంస్కారానికి. 5000. రూపాయలు ఇవ్వడం మల్లేపల్లి లో 15 ఆగస్టు నాడు సరస్వతి విగ్రహాన్ని ఏర్పాటు చేశామన్నారు. డాక్టర్ ఐల్ రెడ్డి గారి నరసింహారెడ్డి చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల కల్చర్ అండ్ రీసెర్చస్ఫూర్తి అకాడమీ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ ఏషియన్ వేదిక్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ ప్రొఫెసర డాక్టర్ ఫిరోజ్ థామస్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావు , ఫిలిం యాక్టర్ డాక్టర్ ఘర్షణ శ్రీనివాస్ ఫిలిం ప్రొడ్యూసర్ అండ్ యాక్టర్ వందే భారత్ సేవ్ ఇండియా మూవీ డైరెక్టర్ డాక్టర్ మల్లం రమేష్ గూడూరి చెన్నారెడ్డి స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా నేషనల్ అడ్వైజర్ మరియు ఇండియన్ ప్రజా కాంగ్రెస్ నేషనల్ జనరల్ సెక్రెటరీ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కంటెస్టెంట్ అభ్యర్థి మరియు స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో కోఆర్డినేటర్ డాక్టర్ ఆకుల మంజుల మరియు ముఖ్య అతిధుల చేతుల మీదుగా సురవరం ప్రతాపరెడ్డి యూనివర్సిటీ నాంపల్లి లో ఆగస్టు 30 2025 న డాక్టర్ ఐల్ రెడ్డి గారి నరసింహారెడ్డి కు గౌరవ డాక్టరేట్ ను అందించనున్నారు

## తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




మెదక్( ప్రజాజ్యోతి) 06 ఆగస్టు : జీవితమంతా తెలంగాణ ఉద్యమానికి, స్వరాష్ట్ర ఏర్పాటుకు అంకితం చేసిన గొప్ప వ్యక్తి ఆచార్య జయశంకర్ అని , వారి సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ లు అన్నారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ 91 వ జయంతి పురస్కరించుకుని వారి చిత్ర పటానికి కలెక్టర్ రాహుల్ రాజ్, పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ నే ఆశ, శ్వాసగా జీవించి ఉద్యమానికి దిక్సూచిగా నిలిచారని కొనియాడారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పోరాడి మలి దశ ఉద్యమంలో స్వరాష్ట్ర సాధనకు ఆచార్య జయశంకర్ మార్గదర్శనంగా నిలిచారన్నారు. ఆచార్య జయశంకర్ మన మధ్య లేనప్పటికీ అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని వెల్లడించారు. ఆచార్యుని ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు, ఏవో యునస్ ,బీసీ సంక్షేమ అధికారి జగదీష్ , సహాయ అధికారి, గంగా కిషన్ . ఎస్సీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, వసతి గృహ సంక్షేమ అధికారులు, బీసీ సంఘం నాయకులు,కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమం: ఎస్సై మహేష్



సిర్గాపూర్ ఆగస్టు06(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో బుధవారం నాడు ఎస్సై మహేష్ ఆదేశాలమేరకు ఎస్సై 2 నారాయణ సైబర్ నెరాలపై ప్రజలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై 2 నారాయణ మాట్లాడుతూ గుర్తుతెలియని వ్యక్తులు ఎవరైనా ఏదయినా వస్తువు కొనుక్కోని ఫోన్ పే, గూగుల్ పే ద్వారా డబ్బులు చెల్లించినట్టు గ్రీన్ కలర్ వచ్చే ఫేక్ అప్ లు ఉపయోగించి డబ్బులు కొల్లగొడుతున్నారని తెలిపారు. ఎవరైనా డబ్బులు చెల్లించినా వెంటనే ఫోన్లో డబ్బులు వచ్చినాయ లేదా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ లు ఇనోక్, మచ్చేందర్, పోలీస్ సిబ్బంది సాయికిరణ్, ప్రశాంత్, ఫర్హాన్, రాధికా, సంగీత తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రైతు మహాధర్నాని విజయవంతం చేయాలి



చిన్నశంకరంపేట(ప్రజా జ్యోతి) గురువారం నిర్వహించే బి.ఆర్.ఎస్ రైతు మహా ధర్నాను విజయవంతం చేయాలని బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న రైతు మోసాలపై మెదక్ ఎ ే ది ఠ ్ గ ా జంగ్సైరన్కు బీఆర్ఎస్ సన్నద్ధ మవుతున్నదని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు రాజు తెలిపారు.అసంపూర్తి రుణమాఫీ, కోతల రైతు భరోసాలతోపాటు బోనస్ ఎగవేత తదితర అంశాలపై రైతుల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీసేందుకు మెదక్ కలెక్టరేట్ ధర్నా చౌక్ వేదికగా మహాధర్నాకుపిలుపునిచ్చారుబి.ఆర్.ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి, అధ్యక్షతన, మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు ,సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ధర్నాకి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. మండలంలోని తాజా మాజీ సర్పంచ్ లు తాజా మాజీ ఎంపీటీసీ లు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, విద్యార్థి యువజన నాయకులు, మరియు రుణమాఫీ కానీ రైతులు, బోనస్ రాని రైతులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా ఆచార్య జయశంకర్ సార్ జయంతి వేడుకలు



టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి): టేక్మాల్ చౌరస్తాలో ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా అధ్యాపకులు,విద్యార్థులు ,నాయకులు ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప మాట్లాడుతూ..తెలంగాణ ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయులు తెలంగాణ ఉద్యమ మార్గదర్శకులు స్వరాష్ట్ర సాధనలో ప్రత్యేక పాత్ర పోషించిన ఉద్యమకారులు నేటితరం ప్రజానీకానికి ఆదర్శప్రాయులుగా నిలిచిన ఆచార్య జయశంకర్ సర్ అని కొనియాడారు.ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలు అన్ని రంగాలలో వెనుకబడి పోతున్నారని నిధులు, నీళ్లు , నియామకాలలో తీవ్ర అన్యాయం జరుగుతుందనే విషయాన్ని గ్రహించిన ఆచార్య జయశంకర్ సర్ ఎలాగైనా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవాలనే దృఢ నిశ్చయంతో తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకులు అయ్యారని అన్నారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా మాజీ సీఎం కేసీఆర్ తో పాటు లక్షలాదిమంది తెలంగాణ ఉద్యమకారులు, మేధావులతో కలిసి తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడపడంలో ఆయన పోషించిన పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. తెలంగాణ తొలి ఉద్యమ సమయంలో నాటి నుంచి స్వరాష్ట్రాన్ని సాధించుకునేంతవరకు ఆయన పోరాటపటిమ నేటితరం నాయకులకు, ప్రజానీకానికి ఆదర్శనీయమని అభిప్రాయపడ్డారు. ఇడ్లీ సాంబార్ గో బ్యాక్, ముల్కీ నాన్ ముల్కీ అనే నినాదాలతో మొదటి దశ తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర లక్షలాదిమంది తెలంగాణ ప్రజలను జాగృతం చేసిందని అన్నారు. మహా మేధావి అయిన ఆచార్య జయశంకర్ సార్ జయంతి సందర్భంగా అన్ని వర్గాల ప్రజలు ఘన నివాళు లర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువత కార్యదర్శి నాయకోటీ భాస్కర్,మాజీ ఎంపిటిసిలు కమ్మరి సిద్దయ్య ,సురేందర్ రెడ్డి మాజీ మండల కోప్షన్ మజ్జార్,మాజీ సర్పంచ్ ఆకులపల్లి పాపయ్య, నాయకులు సుబేధర్ సురేష్,మహేందర్ డా.సాయి,ఎల్లుపేట రాజు,బొబ్బిడి సుధాకర్,సాయిలు,సత్య ,చంద్రశేఖర్,సుభాష్ ,యాదయ్య, విద్యార్థులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సాధనకు త్యాగం చేసిన మహనీయుడు

- ప్రొపెసర్ జయశంకర్ సార్ - డి ఎస్పీ ప్రసన్న కుమార్




మెదక్ (ప్రజాజ్యోతి) ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు మెదక్ డియస్పి డి. ప్రసన్న కుమార్ ప్రొఫెసర్ జయశంకర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా అధికారులు, డీపీవో సిబ్బంది చిత్ర పటానికి పూలు వేసి నివాళులుఅర్పించారు. ఈ సందర్భంగా మెదక్ డియస్పి డి. ప్రసన్న మాట్లాడుతూ సిద్ధాంత కర్తగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం తన జీవిత కాలం రాష్ట్ర సాధనకే త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. తెలంగాణ ఏర్పాటు కోసం ఎన్నో ఉద్యమాలు 1969 తెలంగాణ ఉద్యమం, ఇడ్లీ సాంబార్ గో బ్యాక్, నాన్ ముల్కి ఉద్యమం, మలిదశ తెలంగాణా ఉద్యమంలో పాల్గొని దేశ వ్యాప్తంగా వేదికల ద్వారా తన ప్రసంగాలతో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గురించి తెలియజేశారు అని తెలిపారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పి ఉద్యమ స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం, స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజలకు పోలీస్ శాఖ ద్వారా మరింత మెరుగైన సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డియస్పి రంగా నాయక్, ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఆర్ఐ లు రామకృష్ణ, శైలెందర్ డీసీఆర్ బీ ఇన్స్పెక్టర్ మధుసూదన్ గౌడ్ ,ఏఓ శ్రీమతి మణి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇండ్ల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలని పంచాయతీ ఆఫీస్ ముందు సీపీఎం ధర్నా



కొండాపూర్ ప్రజా జ్యోతి ఇండ్ల స్థలాల పొజిషన్ కలిగి పట్టా సర్టిఫికెట్లు ఉన్న వారికి ఇంటి నిర్మాణాలకు పర్మిషన్లు ఇవ్వాలని గంగారం పంచాయతీ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.. పంచాయతీ ఆఫీస్ ముందు బైఠాయించి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడం జరిగింది.. పంచాయతీ కార్యదర్శిని ఇళ్ల స్థలాల పట్టాలి ఇచ్చి పొజిషన్ చూపెట్టి రెండు సంవత్సరాలైనా ఎందుకు ఇండ్ల నిర్మాణానికి పర్మిషన్లు ఇవ్వడం లేదని నిలదీశారు.. పర్మిషన్లు ఇచ్చేంతవరకు ఆందోళన విరమించమని అనడంతో పంచాయతీ కార్యదర్శి తహసిల్దార్ గారితో ఫోన్లో మాట్లాడినారు.. ఇండ్ల స్థలాల పట్టాలు ఉన్నవారు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకుంటే పర్మిషన్ ఇస్తామని, ఆగస్టు 15 తర్వాత తహసీల్దారు వచ్చి పరిశీలిస్తారని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ గంగారం గ్రామంలోని సర్వే నెంబర్ 1,5,243లో గల ప్రభుత్వ భూమిలో నిరుపేదలకు సుమారు 100 మందికి రెండు సంవత్సరాల క్రితం ప్రభుత్వ అధికారులు ఇండ్ల స్థలాలకు పట్టాలిచ్చి పొజిషన్ చూపెట్టారని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఇంటి నిర్మాణం కోసం పర్మిషన్లు ఇవ్వాలని కోరగా నిర్లక్ష్యం చేయడంతో ఆందోళన చేయవలసి వస్తుందని అన్నారు. ఈ గ్రామంలోని మూడుసార్లు ఇండ్ల స్థలాలు పట్టాలి ఇచ్చి వాటి కాలపరిమితి అయిపోయిందనే సాకుతో పట్టాలని రద్దుచేస్తూ నిరుపేద ప్రజలకు మోసం చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం పట్టాలున్న వారందరికీ ఇండ్ల నిర్మాణం కోసం పర్మిషన్లు వెంటనే ఇవ్వాలని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.. ఏ విధంగా అయితే సర్టిఫికెట్లు అందజేసిందో అదే విధంగా ఆ స్థలాలలో ఇందిరమ్మఇంటి నిర్మాణం కొరకు వెంటనే పర్మిషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోకపోతే పోరాటం తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే. రాజయ్య, మండల కమిటీ సభ్యులు బాబురావు,ప్రవీణ్, గ్రామస్థాయి నాయకులు సాల్మన్, ప్రశాంత్, గ్రామస్తులు ఆంజనేయులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 75 శాతం సబ్సిడీతో పశుగ్రాస గడ్డి విత్తనాలు

**– జిల్లా పశు వైద్యాధికారి సదానందం**



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్ట్ 06 (ప్రజా జ్యోతి) :** పాడి రైతులు తమ భూములలో పశుగ్రాసం సాగుచేయడం కోసం పశు సంవర్ధక శాఖ ద్వారా 75 శాతం సబ్సిడీ పై మేలుజాతి హైబ్రీడ్ గడ్డి విత్తనాలు జిల్లాలోని అన్ని పశు వైద్యశాలలో అందుబాటులో ఉన్నాయని జిల్లా పశు వైద్యాధికారి సదానందం ఒక ప్రకటనలో తెలియజేశారు. 5 కేజీల మినీకిట్స్ పూర్తి ధర రూ.500 కాగా సబ్సిడీ రూ.375 పోను రైతులు చెల్లించవలసిన ధర రూ.125 లని అన్నారు. పశువుల మేత కోసం పశు గ్రాసభూములు తక్కువ అయిన ఈ రోజులలో పాడి రైతులు తనకున్న కొద్దిపాటి భూమిలోనే సంవత్సరం పొడుగునా గడ్డి అందుబాటులో ఉంచుకొని అదికంగా గడ్డి ఉత్పత్తి పొంది అదికంగా పాలు ఉత్పత్తి చేసుకొని రైతులు ఆర్థికంగా ఆరోగ్యంగా లాభాలు పొందవచ్చునని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## బిజెపి మండల అధ్యక్షుడు మృతి



**తాండూర్ ఆగస్టు 6ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూర్ మండల భారతీయ జనతా పార్టీ(బీజేపీ) అధ్యక్షుడు ప్రభు శంకర్ అనారోగ్యం కారణంగా మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందినట్లు ఆ పార్టీకి చెందిన నాయకులు, తెలిపారు. పార్టీకి మంచి సేవలు అందించిన ప్రభు శంకర్ హఠాన్ మరణం పార్టీకి తీరనిలోటని చెప్పారు. అయన ఆత్మకు శాంతి చేకూరాలని పలువురు బిజెపి నాయకులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే జైలు తప్పదు





**మోమిన్ పేట్, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి) :** మద్యం తాగి వాహనాలు నడిపితే జైలు తప్పదని ఏఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ అన్నారు బుధవారం మోమీన్పేట్ మండల కేంద్రంలో వాహనాలను ఏఎస్ఐ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మైనర్ వాహనాలు ఇవ్వకూడదని సూచించారు వాహనం నడిపేవారు పత్రాలు వెంటనే పెట్టుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ బలరాం, కానిస్టేబుల్స్ శ్రీనివాసులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి





**పరిగి, ఆగస్టు 06 (ప్రజా జ్యోతి) :** పరిగి పట్టణంలో కోర్టు ముందు ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ ఏర్పాటుకు పరిగి మాజీ శాసన సభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ప్రొఫెసర్ జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించారు. పరిగి పట్టణంలో త్వరలో ఏర్పాటు చేయబోతున్న తెలంగాణ వాధి ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తమ సొంత నిధులతో విగ్రహాన్ని ఏర్పాటుకు పూర్తి బాధ్యత తీసుకుంటానని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మాజీ ఎంపీపీ కరణం అరవిందరావు, మండల అధ్యక్షులు ఆంజనేయులు, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, శివనోళ్ల భాస్కర్, విశ్వకర్మ సంఘం అధ్యక్షులు పాండు, గోపాల్ చారి, ముకుంద నాగేశ్వర్ ,కృష్ణ, మాజీ ఎంపిటిసి మాణిక్యం, మాజీ కౌన్సిలర్లు కృష్ణ , జాక్ రవికుమార్, మాజీ కౌన్సిలర్లు మీర్ తహేర్ అలీ, వారాల రవి, సీనియర్ నాయకులు బషీర్, మీదిగడ్డ శ్రీనివాస్, నయీమ్, ఆసిఫ్, యాదన్న, ప్రవీణ్, దుంపల్లి వెంకటేష్, ఆనం నరేష్, బలాల, కుమార్, సాయి, పృథ్వి , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు న్యాయం చేయాల్సిందే ప్రజా సంఘాల డిమాండ్

**– అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసిన ప్రజాసంఘాలు**



**తాండూర్ ఆగస్టు 6 ప్రజాజ్యోతి :** దళితులపై జరుగుతున్న దాడులను నియంత్రించి దళితులకు న్యాయం చేయాలని ప్రజా సంఘాల నాయకులు పోలీస్ ఉన్నత అధికారులను డిమాండ్ చేశారు. ఎస్సీ,ఎస్టీ కేసుల నమోదు విషయంలో పోలీసు అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. బాధితులకు న్యాయం చేయకుండా నిందితులకు వత్తాసు పలుకుతున్నారని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే శ్రీనివాస్, దళిత ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రోజు తాండూర్ బస్టాండ్ సమీపంలో గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీల పైన అగ్ర కులానికి చెందిన వ్యక్తులు దాడులు చేస్తున్నప్పటికి ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. దళితులకు న్యాయం చేయకపోతే జిల్లా వ్యాప్తంగా నిరసన ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. న్యాయం చేయాల్సిన అధికారులే ప్రజా సంఘాలను సైతం అవమాని స్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమలో టియంహెచ్ పి ఎస్ పట్టణ అధ్యక్షుడు సాజిక్, కెవిపిఎస్ తాండూర్ ఇంచార్జ్ బ్యాగరి మొగులప్ప,కేవీపీస్ పెద్దేముల్ ఇంచార్జి కోళ్ల గోపాల్,వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాల అభివృద్ధికి పన్నులను తప్పనిసరిగా చెల్లించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ ఎం.సుధీర్**





**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 06 (ప్రజాజ్యోతి) :** గ్రంథాలయాలను అభివృద్ధిపరిచేందుకు గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలు గ్రంథాలయ పన్నులను తప్పనిసరిగా చెల్లించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎం.సుధీర్ అధికారులను ఆదేశించారు. బుధవారం గ్రంథాలయ పన్ను వసూలు కమిటీతో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) తన ఛాంబర్ లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రంథాలయ సంస్థలకు ప్రధాన ఆదాయ వనరులు గ్రంథాలయ పన్ను మాత్రమేనని, పన్నుల వసూలు ను బట్టి జిల్లాలో అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీ లు చెల్లించాల్సిన గ్రంథాలయ పన్నులను సకాలంలో చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అదేవిధంగా గత 5 సంవత్సరాలుగా చెల్లించాల్సిన గ్రంథాలయ బకాయి పన్నును చెల్లించే దిశగా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు.

గ్రంథాలయాలను జ్ఞానాన్ని పెంపొందించే దిశగా తీర్చిదిద్దాలని, భవిష్యత్ తరాలకు కూడా ఎంతగానో ఉపయోగపడే విధంగా గ్రంథాలయాలను తీర్చిదిద్దాలని ఆయన తెలిపారు. అధికారులు గ్రంథాలయాలను సందర్శిస్తూ అవసరాల మేరకు పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను సమకూర్చేందుకు తమ తోడుపాటు అందించాలని ఆయన తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్ బాబు, గ్రంథాలయ కార్యదర్శి సురేష్, మున్సిపల్ కమిషనర్లు బలరాం నాయక్, విక్రమ్ సింహారెడ్డి, వెంకటయ్య లు పాల్గొన్నారు.

## మహా సంపర్క్ అభియాన్‌లో భాగంగా... ఇంటింటికీ బీజేపీ ప్రతి గడపకు బూత్ అధ్యక్షుడు





**పరిగి, ఆగస్టు 06 (ప్రజాజ్యోతి) :** పరిగి మండలంలోని మిట్టకోడూరు గ్రామంలో పరిగి మండల అధ్యక్షురాలు నీరటి అనసూయ శ్యామ్ ఆధ్వర్యంలో మహా సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఇంటింటి కీ బీజేపీ ప్రతి గడపకు బూత్ అధ్యక్షుడు కార్యక్రమం నిర్వహించారు. గ్రామం లో ఉన్న బూత్ అధ్యక్షులు రవి, మండల ఉప అధ్యక్షులు కె.మల్లేశం, బూత్ నంబర్ 193, 194లలో వెళ్లి కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించారు. అదేవిదంగా గోవిందపూర్ గ్రామంలో బూత్ అధ్యక్షుడు ఇంటింటి కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు నీరటి అనసూయ శ్యామ్ ఆ గ్రామంలో ఉన్న బూత్ నంబర్ 229 లో బీజేపీ కార్యకర్తలు జంగయ్య, మల్లయ్యా ఆనంద్, మహేశ్, వెంకటేష్, మైపాల్, శ్రీనివాస్, అంజి వారు అందరు బీజేపీ ఇంటింటి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**రూప్ ఖాన్ పేట్‌లో మహా సంపర్క్ అభియాన్ :** మహా సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఇంటింటి కీ బీజేపీ ప్రతి గడపకు బూత్ అధ్యక్షుడు కార్యక్రమం రూఫ్ ఖాన్ పెట్ గ్రామం లో 226, 228 బూత్ లలో శక్తి కేంద్రం ఇంచార్జ్ యం.నరేశ్ ఆధ్వర్యంలో ఇంటింటి కీ తిరిగి కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా గడప గడపకు వెళ్లి 11ఏళ్ల మోదీ పాలనలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గురించి చెప్పడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల పట్ల చేస్తున్న మోసాలను కరపత్రాలను మా బీజేపీ కార్యకర్తలతో పంపిణీ చేశారు. తెలంగాణ ప్రజల ను వంచిస్తున్నా కాంగ్రెస్ పార్టీ కీ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తారు అని అన్నారు. బీజేపీ కీ మద్దతుగా 92400 15366 నంబర్‌కు మిస్ కాల్ ఇచ్చి మద్దతు చేయాలని ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సెక్రటరీ పి.నర్సింలు, ఎన్. నర్సింహా మరియు బీజేపీ యువ నాయకులు జి. అనంత రాములు, ఐ. కృష్ణ, ఇ. నవీన్, వెంకటేష్ బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైబర్ నేరలపట్ల కళాశాలలో అవగాహన కార్యక్రమం





**దౌల్తాబాద్ ఆగస్టు,06(ప్రజాజ్యోతి) :** దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను, వికారాబాద్ జిల్లా నోడల్ అధికారి “శంకర్ నాయక్ ” సందర్శించారు. గతంలో దౌల్తాబాద్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ గా బాధ్యతలు నిర్వహించిన నోడల్ అధికారి, ఆ బాధ్యతలను నూతన ప్రిన్సిపాల్ గా పదోన్నతి పొందిన టి. వసంత కి ఆ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులతో ముచ్చటించారు. విద్యార్థులకు దిశానిర్దేశం చేస్తూ, వారి జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దడమే మన ప్రధాన లక్ష్యమని, దానికోసం అధ్యాపకులందరూ సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి, వారి సమస్యలను తెలుసుకున్నారు. వీలైనంత తొందరగా కళాశాలకు, విద్యార్థులకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పిస్తానన్నారు. ఈ కార్యక్రమ అనంతరం దౌల్తాబాద్ నూతన ఎస్.ఐ గా బాధ్యతలు చేపట్టిన రాజ్ కుమార్ సైబర్ క్రైమ్, మాదాకా ద్రవ్యాల నియంత్రణ వంటి విషయాలను వివరిస్తూ, కళాశాలలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై బంగారు రాజు కుమార్ మాట్లాడుతూ%లల% సెల్ ఫోన్ వాడకం పట్ల, ఆన్లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. అలాంటి మోసాలకు ఎవరైనా పాల్పడినా, ఆ మోసాల వల్ల ఎవరైనా నష్టపోయిన వెంటనే పోలీసులను సంప్రదించాలన్నారు. విద్యార్థులు డ్రగ్స్‌కి, మద్యపానం, ధూమపానం వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ టి.వసంత విద్య యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ, విద్యార్థులకు మార్గ నిర్దేశనం చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా, అవసరాలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే, తప్పకుండా పరిష్కరిస్తానన్నారు. తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొ. జయశంకర్ జన్మదిన సందర్భంగా ఆయన గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ప్రొ. జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి, వారికి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా వచ్చిన వికారాబాద్ జిల్లా నోడల్ అధికారి శంకర్ నాయక్ కి, విశిష్ట అతిథిగా వచ్చిన దౌల్తాబాద్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ రాజ్ కుమార్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, పోలీస్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జబీసీ రిజర్వేషన్ల పెంపుపై ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నా

**– జహాజరైన షాద్ నగర్ అమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వాల ఛైర్మెన్ వీర్లపల్లి శంకర్**




**షాద్ నగర్, అగస్టు 6 (ప్రజాజ్యోతి) :** బీసీ రిజర్వేషన్లు 42శాతం కేంద్రప్రభుత్వం అమలు చేయాలని కాంగ్రెస్ నేతలు బుధవారం పార్లమెంట్ ఎదుట ధర్నా చేపట్టారు. ధర్నాకు షాద్ నగర్ ఎమ్మెల్యే ,రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఢిల్లీ వేదికగా జరిగిన 42% బీసీల రిజర్వేషన్ పై వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించాలని ఈ బిల్లుకు ఆమోదం తెలపాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ రిజర్వేషన్ల పరిమితిని తక్షణమే సవరించాలని డిమాండ్ చేశారు. తరతరాలుగా వెనుకబడిన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తమిళినాడులో 69 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయని తెలియజేశారు .పెరియార్ కాలం నుంచి రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ ఉందని గుర్తుచేశారు. దేశంలో పోరాటం చేసి బిసి రిజర్వేషన్లు పెంచుకున్న ఏకైక రాష్ట్రం ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం అని నొక్కిచెప్పారు. బీసీ రిజర్వేషన్లు పెంపునకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ప్రయత్నాలకు దేశవ్యాప్తంగా చాలా ప్రభుత్వాల నుండి పూర్తి మద్దతు ఇస్తోందని ప్రకటించారు. సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ప్రయత్నాలకు అన్ని స్థాయిల్లో మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. పార్లమెంటులో కూడా ఈ అంశంపై తెలంగాణ ఎంపీలు చేసే పోరాటానికి డీఎంకే మద్దతు ఉంటుందని ఎంపీ కనిమొళి పేర్కొన్నారనీ ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ తెలిపారు. 42 శతం బీసీల రిజర్వేషన్ అమలు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రాజీలేని పోరాటం చేస్తుందని కేంద్రం మెడలు వంచైన బీసీలకు రిజర్వేషన్ అమలు చేస్తామని వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ నియోజకవర్గం ప్రజల తరఫున ప్రభుత్వ ప్రతినిధిగా తాను కూడా మద్దతు తెలియజేస్తున్నారని అన్నారు.

## ఘనంగా ఆచార్య జయశంకర్ సార్ జయంతి వేడుకలు



**షాద్ నగర్, అగష్టు 06(ప్రజాజ్యోతి):** షాద్‌నగర్ పట్టణంలో బుధవారం పార్టీలకు అతీతంగా నాయకులు, ఆచార్య జయశంకర్ సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆచార్య జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకుని విగ్రహాలకు నివాళలు అర్పించి వారు మాట్లాడుతూ తెలంగాణ ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయులు, తెలంగాణ ఉద్యమ మార్గదర్శకులు, స్వరాష్ట్ర సాధనలో ప్రత్యేక పాత్ర పోషించిన ఉద్యమకారులు, నేటితరం ప్రజానీకానికి ఆదర్శప్రాయులు ఆచార్య జయశంకర్ సార్ అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలు అన్ని రంగాలలో వెనుకబడి పోతున్నారని, నిధులు, నీళ్లు, నియమకాలలో తీవ్ర అన్యాయం జరుగుతుందనే విషయాన్ని గ్రహించిన ఆచార్య జయశంకర్ సార్ ఎలాగైనా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవాలనే దృఢ నిశ్చయంతో తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకులు అయ్యారని గుర్తు చేశారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా లక్షలాదిమంది తెలంగాణ ఉద్యమకారులు, మేధావులతో కలిసి తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడపడంలో ఆయన పోషించిన పాత్ర వెలకట్టలేనిదని గుర్తు చేశారు . తెలంగాణ తలెత్తి నిలవాలంటే ఆచార్య జయశంకర్ సార్ ఆశయాలు నెరవేరాలని గుర్తు చేశారు. తెలంగాణ తొలి ఉద్యమ సమయంలో నాటి నుంచి స్వరాష్ట్రాన్ని సాధించుకునే అంతవరకు ఆయన పోరాటపటిమ నేటితరం నాయకులకు, ప్రజానీకానికి ఆదర్శనీయమని అభిప్రాయపడ్డారు. ఇడ్లీ సాంబార్ గో బ్యాక్, ముల్కీ నాన్ ముల్కీ అనే నినాదాలతో మొదటి దశ తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర లక్షలాదిమంది తెలంగాణ ప్రజలను జాగృతం చేసిందని చెప్పారు. మహా మేధావి అయిన ఆచార్య జయశంకర్ సార్ జయంతి సందర్భంగా అన్ని వర్గాల ప్రజలు ఘన నివాళులర్పించాలని కోరారు.


## జిల్లా విద్యాధికారిని కలిసిన హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు



**పరిగి, ఆగస్టు 06 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లాలోని పరిగి మండలంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించి ఆర్టిఐ ద్వారా కోరిన సమాచారం పరిగి మండల విద్యాధికారి ఇవ్వని నేపథ్యంలో హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ నేషనల్ సెక్రటరీ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జనగాం వెంకట్ రెడ్డి తోపాటు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ షా మొహమ్మద్ హుస్సైని వికారాబాద్ జిల్లా విద్యాధికారి రేణుకాదేవి ని కలిసి అధికారికంగా అప్పీల్ అందజేశారు. అదేవిధంగా కుల్కచర్ల మండలంలోని ముజాహిద్‌పూర్ మోడల్ స్కూల్‌లో పీయం శ్రీ నిధుల వినియోగంలో జరుగుతున్న అవకతవకలు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ నియామకాలలో అక్రమాలపై కూడా అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి స్పందిస్తూ సంబంధిత మండలాల విద్యాధికారుల తోపాటు స్కూల్ ప్రిన్సిపాల్‌లతో మాట్లాడి ఆర్టిఐ లకు తగిన సమాధానాలు వచ్చేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలి

**– అదనపు కలెక్టర్ ఎం.సుధీర్**



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 06(ప్రజాజ్యోతి) :** తెలంగాణా సిద్దాంత కర్తగా పేరు పొందిన ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్ అన్నారు. బుధవారం కాల్లెక్ట్రేట్ కార్యాలయ సమావేశము హాలు నందు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి జిల్లాఅదనపు కలెక్టర్ అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి లతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయ శంకర్ 91వ జయంతి వేడుకలు పురస్కరించుకొని వారి యొక్క సేవలను కొనియాడారు. తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ బాషలలో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ తెలంగాణా ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. తెలంగాణా ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని, తెలంగాణా ఉద్యమ సిదంతా కర్త అని వారి ఉద్యమ స్ఫూర్తిని, సేవలను కొనియాడారు. జయశంకర్ కలలుగన్న తెలంగాణ మనకు సిద్ధించిందని ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అబివృద్ధి అధికారి ఉపేందర్, డిఆర్ డి ఎ శ్రీనివాస్, జిల్లా అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు పంచాయతీ కార్యదర్శులకు షోకాస్ నోటిస్‌ల జారి


**– జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పరుగులు తీసిన పంచాయతీ కార్యదర్శులు**



**తాండూర్ ఆగస్టు 06 ప్రజాజ్యోతి :** పంచాయతీ కార్యదర్శులకు అన్ని గ్రామాలలో బయోమెట్రిక్ విధానం అమలు చేయడంతో విధులకు గైరాజరవుతున్న పంచాయతీ కార్యదర్శులపై వేటు తప్పడం లేదు. తాజాగా తాండూరు మండలంలోని అల్లాపూర్, చెంగోల్ పంచాయితీ కార్యదర్శులకు జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి(డిపిఓ) కార్యాలయం ద్వారా షోకాజ్ నోటీస్ జారీ చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయానికి చేరుకోకుండానే తప్పుడు లొకేషన్ తో బయోమెట్రిక్ హాజరును నమోదు చేసినట్లు గుర్తించిన అధికారులు షోకాజ్ నోటీసు జారి చేసినట్లు మండల ఎంపీఓ సుశీల్ కుమార్ వివరించారు. అదేవిధంగా పెద్దేముల్ మండలానికి చెందిన 6 మంది పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అందులో ఖానాపూర్, పాషాపూర్ తాండ, ఓమ్లా నాయక్ తాండ,గొట్ల పల్లి, మారేపల్లి తాండ, బండపల్లి కార్యదర్శులకు నోటీసులు చారి చేసినట్లు ఆ మండల ఎంపీవో రతన్ సింగ్ చెప్పారు. బయోమెట్రిక్ విధానంలో హాజరు నమోదు చేసేందుకు గ్రామపంచాయతీలపై ప్రత్యేక దృష్టి కేంద్రికరించినట్లు సమాచారం.

## పార్టీ బూత్ స్థాయి అసిస్టెంట్ నియామకానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**– జిల్లా ఆదనపు కలెక్టర్ ఎం.సుధీర్**



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 06(ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లాలో పోలింగ్ కేంద్రాలకు ప్రతి పార్టి నుండి బూతు స్థాయి అసిస్టెంట్లు నియామకానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. బుధవారము అదనపు కలెక్టర్ ఛాంబర్ లో పోలింగ్ స్టేషన్ ల హేతుబద్ధీకరణకు సన్నాహాలు, కొత్త పోలింగ్ స్టేషన్ ఏర్పాటుతో పాటు భవనాల గుర్తింపు తదితర అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీలనుద్దేశించి అదనపు కలెక్టర్ సుదీర్ మాట్లాడుతూ బూతు స్థాయి అసిస్టెంట్లు ప్రాధాన్యత ఎంతో అవసరమని, వారి నియామకానికి ప్రత్యేక చొరవ చూపాలన్నారు. పోలింగ్ కేంద్రంలో 1200 మంది కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉండకూడదనే నిబంధనల మేరకు ఎన్నికల కమిషన్ అనుమతి మేరకు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయవలసి ఉంటుందని ఆయన తెలిపారు. జిల్లాలో 284 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, బూత్ స్థాయి అసిస్టెంట్ల ను ఏర్పాటు చేసి ఎన్నికల కమిషన్ కు అప్లోడ్ చేసి వారి పర్మిషన్ తెసుకోవలసి ఉంటుందని అన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో బిఎల్‌ఓలు, బిఎల్‌ఎలు సమన్వయంతో పని చేస్తూ ఓటరు జాబితాలో పేర్లు మార్పులు చేర్పులు చేయాల్సి ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో వికారాబాద్ తహసిల్దార్ లక్ష్మీనారాయణ, డిటి అనిత, వివిధ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఐపీఎస్

జగిత్యాల, ఆగస్టు 6, (ప్రజాజ్యోతి)
జగిత్యాల జిల్లాలోని మండల కేంద్రంలో గల మోడల్ స్కూల్ పెగడపల్లి పాఠశాలను జిల్లా కలెక్టర్ బుధవారం రోజు ఆకస్మికంగా సందర్శించారు.పాఠశాలలో నిర్వహిస్తున్న భోజన నాణ్యతను, వంట



సరుకులను పరిశీలించి నిర్వాహకులకు తగు సూచనలు చేయనైనది. అలాగే పదవ తరగతిలోని విద్యార్థులతో కలిసి కూర్చొని పరిశీలిస్తూ స్టాటిస్టిక్స్ కు సంబంధించిన ప్రశ్న వేసి విద్యార్థిచే సమాధానం రాబట్టి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కిచెన్ షెడ్ నిర్మాణాన్ని పరిశీలించారు.విద్యార్థుల హాజరు 100% ఉండేలా అలాగే ఎఫ్ఆర్ఎస్ కూడా 100% ఉండేలా చూడాలని, కిచెన్ గార్డెనును మంచిగా నిర్వహించాలని సూచించారు.వీరి వెంట జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారి కే .రాము ఉన్నారు.

## ఏసీబీ దాడుల్లో పట్టుబడ్డ జగిత్యాల జిల్లా రవాణా అధికారి బద్రు నాయక్

### ఈ ఆగస్టు 31న పదవి విరమణ చేయనున్న డిటిఓ బద్రు నాయక్

జగిత్యాల అర్బన్,ఆగస్టు06,(ప్రజాజ్యోతి)
జగిత్యాల జిల్లా తాటిపల్లి ఆర్‌టీఏ కార్యాలయంలో అవినీతి కల్లోలంగా బయటపడింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, జిల్లా రవాణా అధికారి బద్రు నాయక్ తన అధికార స్థానాన్ని దుర్వినియోగం చేస్తూ ఒక వ్యక్తి నుంచి రూ. 22,000 లంచం



స్వీకరించినట్లు నిర్ధారణ అయింది.ఈ వ్యవహారాన్ని గమనించిన అవినీతి నిరోధక శాఖ అధికారులు, సమాచారం మేరకు అప్రమత్తమై బుధవారం దాడులు నిర్వహించారు. లంచం మొత్తం ఆయన పర్సనల్ డ్రైవర్ ద్వారా తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు ముట్టడి చేశారు. పట్టుబడి నిఖార్సైన సాక్ష్యాలతో బద్రు నాయక్‌ను ప్రశ్నించి, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు.ఈ ఆగస్టు 31న పదవి విరమణ చేయనున్న డిటిఓ బద్రు నాయక్.జిల్లా ఆర్టీఏ కార్యాలయంలో ఉద్రిక్తత నెలకొంది. ప్రజలు, డ్రైవింగ్ లైసెన్సులు, రిజిస్ట్రేషన్ల కోసం వరుసలో నిలబడే వారు అధికారుల అవినీతి మాయాజాలంలో చిక్కుకుంటున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అవినీతి నిరోధక శాఖ అధికారులు పూర్తి విచారణ కొనసాగిస్తున్నట్టు తెలుస్తుంది.మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## జగిత్యాల విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

జగిత్యాల టౌన్,ఆగస్టు 6, (ప్రజాజ్యోతి)
జగిత్యాల జిల్లా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా జిల్లా విద్యుత్ సూపరింటెండెంట్ ఇంజనీర్



సుదర్శనం ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమంలో జయశంకర్ సేవలను వారి త్యాగాలను కొనియాడారు.ఈ సందర్భంగా డిఈ లు గంగారాం గోపీకృష్ణ,ఏడిఈ లు జిల్లా ఆఫీసులోని విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతలకు మాతలచే శ్రావణమాసం ప్రత్యేక పూజలు

జగిత్యాల రూరల్, ఆగస్ట్ 06, ప్రజాజ్యోతి:
జగిత్యాల పట్టణంలో ప్రతి సంవత్సరం శ్రావణమాసం నెలలో బుధవారం,శుక్రవారం రోజుల్లో మాతలు అమ్మవారి ఆలయాలు సందర్శించి దేశంలోని ప్రజలు అందరు సుభిక్షంగా ఆయార్



ఆరోగ్యలతో ఉండాలని అలాగే వర్షాలు సంవృద్ధిగా పడి పాడి పంటలు పండాలని మన రక్షణ కొరకు కుటుంబాలకు దూరంగా ఉంటున్న జవాన్లు ,వారి కుటుంబాలు సంతోషం గా ఉండాలని పట్టణం లోని మాతలు మహాలక్ష్మి టెంపుల్, తాతమ్మ,పొచమ్మతల్లి, ఎల్లమ్మ,కాళికా మాత అమ్మవార్ల ఆలయంలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు

# జీవితం ఒక మేడిపండు కాదు - అది ఒక విత్తనం!

ప్రొఫెసర్ డా. గంప విజయకుమార్

జగిత్యాల, ఆగస్ట్06,ప్రజాజ్యోతి:

మనిషి జీవితం చాలా సందర్భాలలో మేడిపండును పోలి ఉంటుంది. దూరం నుండి చూస్తే అది ఎంతో ఆకర్షణీయంగా, తీపిగా, పుష్టిగా కనిపించవచ్చు. కొందరి జీవితం మనకెంతో మెరిసేలా కనిపించొచ్చు కానీ వారు బాగా సంపాదిస్తున్నారనిపించవచ్చు, విదేశాల్లో తిరుగుతున్నారు, సోషల్ మీడియా లో నవ్వులు చిందిస్తున్నారు, విలాసవంతమైన జీవితం గడుపుతున్నట్టే అనిపించవచ్చు.కానీఆమేడిపండులోపల ఎక్కడో పురుగు దాక్కుంది అన్నది మనకు కనిపించదు. అలాగే వారి లోపలి బాధలు, ఒత్తిడులు, కలతలు, అణచివేతలు మనకు బయటపడవు. ఇదే జీవన యథార్థం.మనిషి ముఖంపై చిరునవ్వు కనిపించొచ్చు %-% కానీ ఆ నవ్వుకు ముల్లులు ఎంత గుచ్చాయో తెలియదు. ఎవరి జీవితంలోనైనా ఓ నాటకీయత, ఓ అసంతృప్తి, ఓ బాధ తప్పనిసరిగా ఉంటుంది. అది విపరీతంగా బయటపడకపోవచ్చు కానీ లోపల మాత్రం సతమతమవుతుంది. అందుకే ఎవరినైనా చూసి అసూయ పడే ముందు %-% వారి జీవితాన్ని లోతుగా అర్థం చేసుకోవాలన్న దృష్టికోణం మనలో పెరగాలి. ఒకరు ఎదగడాన్ని చూసి తమని తాము చిన్నచూపు చూసుకునే ప్రవర్తన మన వ్యక్తిత్వాన్ని క్షీణింపజేస్తుంది.

ప్రత్యేకించి నేటి యువత సామాజిక మాధ్యమాల ప్రభావానికి బలై %-% ఇతరుల ప్రకాశవంతమైన ఫొటోలు, ప్రయాణాల వీడియోలు, డబ్బు సంపాదనల కథలు చూసి తామెంత వెనుకపడ్డామో అనే భ్రమలో పడిపోతున్నారు. కానీ ఆ వెనుక ఉన్న ఒత్తిడులు, ఓర్పు, రాత్రింబవళ్ల శ్రమ, నిద్రలేకుండాపోయే జీవితం %-% ఎవరికీ కనిపించదు. ప్రతి విజయానికి ఓ వేదనదారిగా మారిన గతం ఉంటుంది.
ఇవే విషయాలు మన యువత గుర్తించాలి. మిగతావారి జీవితాన్ని చూసి తాము మోటివేషన్ పొందవచ్చు, ఉత్తమతను అభినందించవచ్చు. కానీ తమని తాము నిరుత్సాహపర్చుకోవడం మాత్రం సరైంది కాదు. ఎందుకంటే ప్రతీ మేడిపండులోనూ తీపి ఉండకపోవచ్చు. దాని లోపల పురుగు ఉండే అవకాశం ఎప్పుడూ ఉంటుంది. ఒకరి వెలుగు చూసి తమ చీకటిని తిరస్కరించకూడదు. ఎందుకంటే మన జీవితం సైతం వెలుగునే ప్రసరిస్తుంది %-% కానీ మన కంటికి మాత్రమే అది ఇంకా ఆవిష్కృతం కాలేదేమో!
నిజమైన జీవితం అంటే %-% సమస్యల మధ్య నిలబడటం. కన్నీళ్లను దాచుకుని చిరునవ్వుని ధరించగలగడం. బాధను ఒప్పుకుని పోరాటాన్ని సాగించడం. సౌందర్యం లేని సందర్భాల్లో కూడా సౌలభ్యంగా జీవించగలగడం. ప్రతి మనిషి జీవితానికి ఓ కథ ఉంది %-% అది తీపి కథ కావచ్చు, చేదు అనుభవాల చాప్టర్ కావచ్చు. కానీ ఆ కథని గర్వంగా నడిపించగలగడమే అసలైన విజయం.



వాస్తవానికి మేడిపండులా మెరుస్తున్న జీవితాలకి నిన్నటిదాకా ఎంతో వర్షం తట్టుకోవలసి వచ్చింది. తాపత్రయాలతో నిండిన క్షణాలు గడిపారు. వర్షపు నీళ్లతో తడిసి మరలే మెరుపుగా మెరుస్తున్నారు. కాబట్టి మనం జీవితం ఒక మేడిపండుగా కాకుండా %-% ఒక విత్తనం లా భావించాలి. మట్టిలో పడి, నినాదంలో నానిపించి, కష్టాలను తట్టుకుని, మొక్కగా ఎదిగి, చెట్టుగా మారి, ఫలంగా మారే ప్రయాణాన్ని అంగీకరించాలి.
జీవితంలో నవ్వడం ఒక కళ. సమస్యల మధ్య చిరునవ్వుని నిలుపుకోవడం ఒక శక్తి. ప్రతి యువతి, యువకుడు ఈ గుణాన్ని అలవర్చుకోవాలి. మనకూ సమస్యలుంటాయి, మనకి కన్నీళ్లు వస్తాయి, మనపైనా ఒత్తిడులు ఉంటాయి. కానీ వాటిని ఎదుర్కొంటూ ముందుకు సాగడమే అసలైన శౌర్యం. ఈ ప్రపంచంలో గొప్పవాళ్లు అందరూ సమస్యల్ని తట్టుకున్నవారే. వారి విజయాలు ఒక్కరోజులో రాలేదు. మట్టిలో పడిన విత్తనంలా పెరిగారు.
ఇకపై మనం ఇతరుల వెలుగు చూసి తమ చీకటిని నిందించకుండా %-% చీకటిలోనే మన వెలుగును వెతుక్కోవాలి. ప్రతి మనిషి జీవితం గొప్పదే %-% ఆ జీవితం బయట కనిపించే మెరుపులో కాదు, లోపల దాగి ఉన్న ధైర్యంలో ఉంటుంది. జీవితం మేడిపండులా మెరుస్తూ కనిపించవచ్చు, కానీ దాని విలువ అది ఎలా తినగలిగేదో ఆధారపడి ఉంటుంది. అదీ నిజమైన జీవనబోధ!
చివరగా ఇకనైనా మేడిపండులను చూడడాన్ని మానుకుని, విత్తనాలను నాటేందుకు సిద్ధపడండి. ఎందుకంటే జీవితం తీపిగా కాకపోయినా %-% వృద్ధిగా ఎదగాలన్న ఆశయంతో ముందుకెళ్లాలి. అదే నిజమైన జీవన విజయం!

## తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రధాత ఆచార్య జయ శంకర్

- **తల్లీ తెలంగాణ విమోచనం కోసం పోరాడిన శిఖరం.**
- **కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అదోగతి**
- **మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత**

జగిత్యాల టౌన్,ఆగస్టు 6, (ప్రజాజ్యోతి)
ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా జగిత్యాల పట్టణంలోని జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ లోని 4కోట్ల మంది ప్రజల ఆరాధ్య దైవం ఎవరైనా ఉన్నారు అంటే అది జయశంకర్ అని అన్నారు. దాదాపు ఆరు దశాబ్దాల నుండి తెలంగాణకు జరుగుతున్న అన్యాయాల గురించి పోరాడి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి తెలియజేసిన గొప్ప నాయకుడు అని అన్నారు.గల్లి నుండి ఢిల్లీ దాకా డిల్లి నుంచి అమెరికా దాకా తెలంగాణ భావజాలాలను వ్యాప్తి చెందించి ఎంతో మంది విద్యార్థులను వారి మార్గదర్శకంలో నడిపించారు అని అన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర రాకముందే ప్రొఫెసర్ జయశంకర్ మరణించడం చాలా బాధాకరమని తెలంగాణలోని అనువణువులో సద్బుండ వర్గాల ప్రజల్లో జయశంకర్ ఆశయాలు కొనసాగుతాయని అన్నారు. జయశంకర్ అందించిన స్ఫూర్తి తోటి కేసిఆర్ గత పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని



పరిపాలించి ప్రపంచంలోనే తెలంగాణను నెంబర్ వన్ గా తీర్చి తీర్చిదిద్దారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో జయశంకర్ జయంతి అట్టహాసంగా నిర్వహించేదని ఇప్పుడున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని అన్నారు.జై తెలంగాణ అనని వ్యక్తి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండడం మన దౌర్భాగ్యం అని అన్నారు. ఆంధ్ర పాలకుల నుండి విముక్తి చెంది తెలంగాణ రాష్ట్రం సాధించుకుంటే ఇప్పుడు మళ్లీ పరాయి పాలనలోకి తెలంగాణ వెళ్లి తెలంగాణ తల్లిని మార్చడం అంటే జయశంకర్ ఆత్మ క్షోభిస్తుందని అన్నారు.జయశంకర్ ఇచ్చిన ఉద్యమ స్ఫూర్తి ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు టీవీ సత్యం రూరల్ మండల అధ్యక్షులు ఆనంద్ రావు పట్టణ ఉప అధ్యక్షుడు వొళ్ళం మల్లేశం పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్ మాజీ జడ్పీటీసీ మహేష్ మాజీ సర్పంచ్ లు బుర్ర ప్రవీణ్ గౌడ్ మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ఆసిఫ్ నాయకులు ఎల్లా రాజన్న గంగాధర్ దయాల మల్లారెడ్డి దామోదర్ రావు వెంకటేశ్వర్ రావు గాజుల శ్రీనివాస్ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాగంపేట గ్రామంలో అత్యధికంగా ఉపాధి హామీ పనులు

చొప్పదండి, ఆగస్టు 6 (ప్రజా జ్యోతి):
చొప్పదండిమండలంలోనే అత్యధికంగా ఉపాధి కూలీలకు పనులు కల్పించిన గ్రామంగా రాగంపేట నిలవడం పట్ల తాజా మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో బుధవారం ఉపాధి హామీ సామాజిక తనిఖీ సందర్భంగా జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ రాగంపేటలో ఉపాధి కూలీలకు మోడీ ప్రభుత్వం 636 మంది కూలీలకు 33.80 లక్షల రూపాయలు ఆర్థిక సంవత్సరంలో వేతనాలుగా చెల్లించిందని చెప్పారు. ఇందుకు కృషి చేసిన ఉపాధి కూలీలను, ఉపాధి హామీ సిబ్బందిని, గ్రామ, మండల స్థాయి అధికారులను నాయకులకు కృష్ణారెడ్డి అభినందించారు. సామాజిక తనిఖీలో ఆడిటర్లు లేవనెత్తిన అభ్యంతరాలను తక్షణమే పరిష్కరించుకోవాలని గ్రామ కార్యదర్శికి, ఉపాధి హామీ సిబ్బందికి ఆయన సూచించారు.గ్రామసభలో రైతులు కోరిన విధంగా కాలువలలో పూడిక తీయాలని, బాటలు నిర్మించాలని ఆయన అధికారులను కోరారు. కాలువల బాటలు నిర్మించడానికి ఆక్రమణ దారుల అనుమతులు కావాలని కోరడం వంటి అసంబద్ధ నిబంధనలు అడ్డంగా ఉన్నాయని రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకొని బాటలు, కాలువలు ఆక్రమించిన ఆక్రమణ దారులను తొలగించాలని అన్నారు. ఉపాధి హామీలో అద్భుతమైన బాటలు నిర్మించడమే కాకుండా కూలీలకు మరింత పని కల్పించినవారమవుతామని




అధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు. గ్రామంలో ఉపాధి హామీ నిధుల ద్వారా యాంసానిమల్లేశం పశువుల శాల నిర్మించుకున్నారని, సింగసాని ఓదెలు, రాచకొండ మహేష్ లు మామిడి తోటలు పెంచడం అభినందనీయమని అన్నారు. రైతులు పశువుల శాలలు, పండ్ల తోటలు పెంచుకుంటే ప్రభుత్వం అందివ్వడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఉపాధి హామీ ఆడిటర్లు గ్రామంలో నాటిన మొక్కలు 95 శాతం బ్రతికే ఉన్నాయని , అదేవిధంగా పనులు రికార్డులు సరిపోలుతున్నాయని, ఉపాధి హామీలో నిర్మించిన సామాజిక ఇంకుడు గుంతలకు చిన్నపాటి రిపేర్లు చేస్తూ సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అనిల్ కుమార్, సామాజిక తనిఖీ సిబ్బంది మహేష్, సంతోష్, గ్రామపంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ ఫీల్డ్ సిబ్బంది, ఉపాధి హామీ సామాజిక తనిఖీ బృందం, గ్రామస్తులు బొమ్మరవెన నారాయణ, బొమ్మరవెన లచ్చయ్య, అడిగొప్పుల శంకరయ్య, నగునూరు రాయమల్లు, దీకొండ వెంకటయ్య, భూస భీమయ్య, మామిడి కిష్టయ్య, కనకట్ల పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

### రామన్నపేట గౌడ సంఘం ఎన్నిక

కొనరావుపేట: ఆగస్టు. 6(ప్రజా జ్యోతి)
మండలంలోని రామన్నపేట గ్రామంలో గౌడ సంఘం అధ్యక్షులుగా సుధ గోని



రవీందర్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఉపాధ్యక్షులుగా బుర్ర పెద్ద ఆంజనేయులు గౌడ్ కోశాధికారి బండారి రమేష్ గౌడ్ లను ఎన్నుకున్నారు

## విద్యార్థులను పరామర్శించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు6 (ప్రజాజ్యోతి)

ఆటో ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి పరామర్శించారు. మంగళవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో



జరిగిన ప్రమాదంలో బొప్పాపూర్ గ్రామానికి చెందిన హర్షద్ రిజ్వాన్ కాలు విరిగి గాయపడగా, ప్రస్తుతం అశ్విని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా గోపి విద్యార్థులకు పరామర్శించి, ధైర్యం చెబుతూ, విద్యార్థుల ఆరోగ్యం పై వివరాలు తెలుసుకున్నారు. ఆయనతో పాటు మాజీ మండల అధ్యక్షులు పొన్నాల తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షులు రేపాక రామచంద్రారెడ్డి, నేతలు చల్ల సత్యం రెడ్డి, నంది నరేష్, కిరణ్ నాయక్, దాసరి గణేష్ తదితరులు ఉన్నరు.

## గుర్తుతెలియని శవం లభ్యం

చొప్పదండి, ఆగస్టు 6 (ప్రజా జ్యోతి):
చొప్పదండి మండలం ఆర్నకొండ శివారు వ్యవసాయ బావిలో బుధవారం గుర్తు తెలియని ఒక మగ వ్యక్తి శవం లభ్యమైంది.



మృతుడు సుమారు 40 నుండి 45 సంవత్సరాల వయసు ఉండి ఒంటిపై బిస్కెట్ రంగు చొక్కా, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నాడు. ఎడమ చేతికి ఓం సింబల్ గల ఆరెంజ్ రంగు దారం ఉంది.మృతుని వివరాలు తెలిసినవారు స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ (8712670766), సిఐ (8712670721)లకు సమాచారం ఇవ్వాలని ఎస్సై నరేష్ రెడ్డి కోరారు. ఆర్నకొండ పంచాయతీ సెక్రెటరీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

## రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే సంస్థ ధ్యేయం

కోనరావుపేట:ఆగస్టు. 6(ప్రజా జ్యోతి)

రైతులకు నాణ్యమైన విద్యుత్ తో పాటు లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించడమే ధ్యేయంగా సెస్ పని చేస్తుందని వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి అన్నారు కొనరావుపేట మండలం కనగర్తి



గ్రామంలో లో వోల్టేజ్ సమస్యల పరిష్కార దిశగా 100 కెవిఎ నూతన ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సెస్ ఏఈ దివ్య లైన్ ఇన్స్పెక్టర్ వైకుంఠం కోనరావుపేట సింగిల్ విండో వైస్ చైర్మన్ అనుపాటి భూమిరెడ్డి వంగపల్లి దేవరాజు పుట్ట రాజిరెడ్డి గోపాల్ రెడ్డి రైతులు పాల్గొన్నారు

## ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు.. హాజరైన డాక్టర్ మట్టా.

సత్తుపల్లి ఆగస్టు06(ప్రజా జ్యోతి).

తెలంగాణ రాష్ట్ర ఉద్యమ ఊపిరిగా,తన జీవితాన్ని తెలంగాణ రాష్ట్ర సాధనకు అంకితం చేసిన ప్రొఫెసర్, తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ సార్ 90వ జయంతి వేడుకలను పట్టణంలో యుపిఎస్ పాఠశాలలో బుధవారం తెలంగాణ రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్




నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ప్రొఫెసర్ స్థాయిలో ఉండి తెలంగాణ రాష్ట్రం సాధించడంలో, ఉద్యమానికి ఊపిరిగా ఉన్నారని, సొంత రాష్ట్రం సంపాదించుకుంటే ఎంతో ఉపాధి కలుగుతుందని, అనేక ఉద్యమాలు చేసి రాష్ట్ర సాధనలో ఎంతో పోరాడి తన జీవితాన్ని ధారబోసిన మహనీయుడని అన్నారు. ఆయన సిద్ధాంతాలను, భావజాలాలను రాబోయే తరాలకు అందించే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా అంగన్వాడి ప్రీ స్కూల్ ను సందర్శించి చిన్నారులకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనందబాబు, గాదె చెన్నారావు, కమల్ పాషా,మట్టా చెన్నారావు,మానుకోట ప్రసాద్,రామారావు,గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మహిళల పాల్గొన్నారు.

## బెటాలియన్ లో ఘనంగా ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు.

సత్తుపల్లి ఆగస్టు06(ప్రజా జ్యోతి).

మండల పరిధిలోని గంగారం గ్రామంలో బుధవారం నాడు 15వ పోలీసు బెటాలియన్ నందు కీర్తిశేషులు దివంగిత నేత ప్రొఫెసర్ శ్రీ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బెటాలియన్



కమాండెంట్ శ్రీ యన్.పెదబాబు పాల్గొని ప్రొఫెసర్ శ్రీ కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జయశంకర్ మంచి విద్యావేత్త అని, అతను తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరుపొందారని కొనియాడరు.అంతేకాకుండా తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేశారని వివరించారు. నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్- ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్ళారా చూడాలని ఉందని తరుచుగా చెప్పిన జయశంకర్ 2011, జూన్ 21న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ముందే మరణించారని కాబట్టి అటువంటి మహనీయుల ఆశయ సదనకై మనమందరము కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి బెటాలియన్ సహాయ దళాధిపతి ఎస్ డి.రంగారెడ్డి , ఆర్ ఎస్ ఐ లు,పటాలపు ఇతర అధికారులు మరియు సిబ్బంది మరియు మినిస్టీరియల్ స్టాఫ్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎర్రబోరులో వైద్య శిబిరం

చర్ల , ఆగష్టు 06:(ప్రజా జ్యోతి ):

చర్ల మండలంలో గల సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ఎర్రబోరు గ్రామంలో బుధవారం డాక్టర్ దివ్య నయన ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది.ఈ శిబిరంలో పాఠశాలలోని పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించటం జరిగింది.ఈ హెల్త్ క్యాంప్ యందు సాధారణ వ్యాధులకు కూడా మందులు ఇవ్వడం జరిగింది ఈ సందర్భగా వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలను ప్రతి నెల పరీక్షలు కొరకు ప్రాథమిక ఆరోగ్య



కేంద్రానికి రావాలని సురక్షితమైన సుఖప్రసవం కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తప్పకుండా రావలెను అని చెప్పడం జరిగింది. అనంతరం గృహ సందర్శనలు చేసి డ్రై డే కార్యక్రమాలు చెయ్యడం జరిగింది.
అలాగే వర్షాకాలం కాబట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని
నీళ్లు నిల్వలేకుండా చూసుకోవాలని
దోమ తెరలను వినియోగించుకోవాలని
ఎల్లపుడు పరిశుభ్రమైన నీటిని తీసుకోవాలని
నిల్వ ఉన్న నీళ్లలో టేమోపాస్ ద్రావణాన్ని చల్లాలని ఆశా కార్యకర్తకు చెప్పడం జరిగింది.
ఈ కార్యక్రమంలో డాక్టర్ దివ్య నయన, మెడికెల్ ఆఫీసర్ బాబురావు ,హెచ్ ఈ ఓ సంధ్య ,ఎమ్ హెల్ హెచ్ పి వరప్రసాద్ హెల్త్ అసిస్టెంట్ ,ఆశా కార్యకర్త భూలక్ష్మి,పాఠశాల ఉపాధ్యాయులుతదితరులు పాల్గోనడం జరిగింది.

# అమ్మ ఒడి – అంగన్వాడి బడి.

### చిన్నారుల పౌష్టిక ఆహారాలకు నిలయం అంగన్వాడి కేంద్రాలు.
### కల్లూరు విశ్వబ్రాహ్మణ కాలనీలో పిల్లలు లేక వెలవెలబోతున్న ంగన్వాడి కేంద్రం.

కల్లూరు ఆగస్టు 06 ప్రజా జ్యోతి
పిల్లలు లేని అంగన్వాడి కేంద్రాలు ఇద్దరు పిల్లలు కూడా రాకపోవటం గ్రామంలోని అనేక నిరుపేద కుటుంబాలు ఉన్నాగాని అంగన్వాడి లో చేర్పించాల్సిన వయసు కలిగిన పిల్లలను ఆయా గ్రామాల సంబంధించిన అంగన్వాడి టీచర్ సర్వే చేసి పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు తరలించాల్సిన బాధ్యత అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టవలసిన అంగన్వాడీ టీచర్ పిల్లలు లేరు ఒక్కరే అంగన్వాడి కేంద్రంలో ఇద్దరు పిల్లల నమోదు ఇద్దరూ గైర్హాజరు అద్దె భవనం ఇదంతా కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని విశ్వబ్రాహ్మణ కాలనీలో అంగన్వాడి సెంటర్ నందు జరుగుతున్న తీరు గ్రామస్తులను ఆశ్చర్యపరుస్తుంది. అంగన్వాడి కేంద్రాలకు వెళ్ళవలసిన పిల్లలు అంగన్వాడి కేంద్రానికి రావడం లేదు అంటే టీచర్ లోపమా, లేక గ్రామంలో పిల్లలు లేరా, ఈ సందర్భంగా పూర్తి స్థాయిలో ఉ ండవలసిన రికార్డులు సైతం గర్భిణీలు బాలింతలు నమోదు ప్రక్రియలు ప్రాథమిక సమాచారం ఒక్క అంగన్వాడి కేంద్రంలోని



లభిస్తుంది.అటువంటి అమ్మ బడి వంటి అంగన్వాడి కేంద్రం నేడు వెల వెలబోతుంది. దీనిపై అధికారులు స్పందించి గ్రామాల్లో ఉన్న పిల్లలను గుర్తించి అంగన్వాడీలకు చేర్పించేందుకు అంగన్వాడి టీచర్లకు అవగాహన కల్పించాలని గ్రామస్తులు పలువురు తమ యొక్క అభిప్రాయాలను తెలిపారు. దీనిపై కల్లూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారులు స్పందించి అంగన్వాడి కేంద్రాలలో పిల్లలు వేగవంతం నమోదయ్యేలా తగు ప్రణాళికలు తయారు చేస్తే అవగాహన కల్పిస్తే పిల్లలు విరివిగా చేరతారంటూ గ్రామస్తులు తెలిపారు.

## నైపుణ్యం ఉన్న యువతకు ఏ.టి.సి. కోర్సులతో ఉపాధి భరోసా

- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
- **ఖమ్మం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో ఏటిసి కేంద్రం ఏర్పాటు**
- **నూతనంగా ఏటీసీ 6 కోర్సులలో యువతకు శిక్షణ**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక యువతకు ఏ.టి.సి. కోర్సులతో ఉపాధి ఉద్యోగాలకు భరోసా లభిస్తుందని, జిల్లాలోని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఖమ్మం టేకులపల్లిలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థను అప్ గ్రేడ్ చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏటీసీ నూతన భవనంలో ఏర్పాటు చేస్తున్న అత్యాధికమైన మిషనరీలను పరిశీలించారు. పరికరాల పనితీరును ట్రైనర్స్, అధికారులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు,యువతకు కావలసిన సౌకర్యాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఐటీఐలు ఇప్పుడు కొత్త సాంకేతికత తో అత్యాధునిక వసతులు,ల్యాబ్లు,టాటా టెక్నాలజీస్ సహకారం తో యువతకు నైపుణ్యంతో కూడిన శిక్షణను అందించనున్నట్లు తెలిపారు. పలు రకాల మెషనరీపై రియల్



టైం ప్రాక్టికల్ ట్రైనింగ్,ఇంతకుముందు ఎప్పుడూ లేనటువంటి అత్యాధునిక పరికరాలతో శిక్షణ ఉంటుందని అన్నారు. మారుతున్న కాలంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు నిష్ణాతులైన ట్రైనర్ల పర్యవేక్షణలో శిక్షణ ఇస్తామని, మెషనరీపై పనిచేస్తూనే పని నేర్చుకుంటారు అవకాశం కలుగుతుందని తెలిపారు.ఉద్యోగాలకు లేదా సొంత వ్యాపారం చేసుకోవడానికి వీలుగా రూపొందించిన పలు కోర్సులు,ఇండస్ట్రీ అవసరాలకు తగిన విధంగా డిజైన్ చేసిన పూర్తిస్థాయి శిక్షణ అందిస్తామని వివరించార.10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఏ.టి.సీ. కోర్సులు పొందేందుకు అర్హులని అన్నారు. ఈ కోర్సులతో మల్టి నేషనల్ కంపెనీలలో ఉ ద్యోగావకాశాలు లభిస్తాయని అన్నారు.ప్రస్తుతం మార్కెట్ డిమాండ్ ప్రకారం టాటా కన్సల్టెంట్స్ వారితో సమన్వయం చేసుకొని ఈ కోర్సులను డిజైన్ చేశామని అన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని కోర్సులలో జాయిన్ కావాలని కలెక్టర్ కోరారు.నూతనంగా ఏటీసీ కోర్సులకు సంబంధించి ప్రాక్టికల్స్ నిర్వహణకు అవసరమైన పరికరాలను నూతనంగా నిర్మించిన భవనంలో అమర్చడం వలన విద్యార్థులకు మరింత నాణ్యమైన బోధన అందుతుందని అన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు,శిక్షకులు,అధికారులుతదితరులు ఉన్నారు.

## అసౌకర్యాలకు అడ్డాగా ఎస్సీ ఎస్టీ హాస్టళ్లు

- **చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్న పినపాక బాలుర ఎస్సీ,ఎస్టి విద్యార్థులు**
- **బాత్రూంలో గుట్కా ప్యాకెట్లతో దర్శనమిస్తున్నాయి**
- **పారిశుద్ధ్యం లోపంతో పినపాక హాస్టల్**
- **మరమ్మత్తులకు నోచుకోని పినపాక ఎస్సీ హాస్టల్**

పినపాక, ఆగష్టు 06(ప్రజాజ్యోతి):

ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు అసౌర్యాలకు నిలయంగా మారాయి. పలు హాస్టళ్లు అద్దె భవనంలో, ఇరుకు గదుల్లో నిర్వహిస్తుండగా మరికొన్ని సొంత భవనాలు ఉన్నప్పటికీ నిర్వహణ లోపంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు.
ఎక్కడి సమస్యలు అక్కడే..
నిర్వహణలోపంతో వార్డెన్లు, ఉన్నతాధికారులు ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు అసౌర్యాలకు నిలయంగా మారాయి. పలు హాస్టళ్లు అద్దె భవనంలో, ఇరుకు గదుల్లో నిర్వహిస్తుండగా మరికొన్ని సొంత భవనాలు ఉన్నప్పటికీ నిర్వహణ లోపంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ హాస్టళ్ల వార్డెన్ల నిర్లక్ష్యం, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. వార్డెన్లు తమ సొంత పనులకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల హాస్టళ్లలో సకాలం లో సౌకర్యాలు కూడా ఉండటం లేదని పినపాక మండల హాస్టళ్ల విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్‌లో మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా లేకపోవడం వల్ల దుర్గంధం వెదజల్లుతోంది. ఇందుకు వార్డెన్ నిర్లక్ష్యమే కారణమని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. రాత్రి వేళల్లోనూ బయట తిరుగుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలవుతున్నారని, విద్యార్థులను క్రమశిక్షణగా ఉంచడంలో వార్డెన్లు, సిబ్బంది విఫలమవడమే ఇందుకు కారణమని తల్లిదండ్రులు వాపోతున్నారు.

విద్యార్థులకు వారు ఉంటున్న గదులు, వాడుతున్న మరుగుదొడ్ల వినియోగంపై కనీస అవగాహన కల్పించే వారు కరువయ్యారు. పలు హాస్టళ్లలో ఇప్పటి వరకు బెడ్‌షీట్స్, పుస్తకాలు, దుస్తులు అందలేదు అపరిశుభ్రంగా ఉండటం వల్ల దోమలు వృద్ధి చెంది విషజ్వరాల బారిన పడే అవకాశం ఉంది . భోజనం కూడా వసతుల మధ్య పినపాక , వసతి గృహాల్లో విద్యార్థులు కాలంవెళ్లదీస్తున్నారు.
హాస్టళ్లలో పారిశుధ్య లోపం
పినపాక , లోని ఎస్సీ, ఎస్టి హాస్టళ్లలో పారిశుధ్యం లోపించింది. విద్యార్థులు భోజనం చేసిన అనంతరం మిగులు ఆహార పదార్థాలను బకీట్లలో నింపి ఉంచడంలో ఈగలు, దోమలకు నిలయంగా మారింది.





నాణ్యతగా అందడం లేదని ఆయా వసతి గృహాల విద్యార్థులు తెలిపారు. ఇప్పటికైనా సంక్షేమ హాస్టళ్ల నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, వివిధ సంఘాల నాయకులు కోరుతున్నారు.
సమస్యల వలయంలో ఎస్సీ హాస్టళ్లు
మండల కేంద్రాల్లోని ఎస్సీ బాలుర వసతి గృహంలో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. కొన్నాళ్లుగా విద్యార్థులు లేక మూతపడిన ఈ రెండు హాస్టళ్లను ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుంచి తిరిగి ప్రారంభించింది. పినపాక హాస్టల్ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. హాస్టల్ భవనం పెచ్చులూడి కింద పడుతున్నాయి. దీనికితోడు డైనింగ్ హాల్ లేకపోవడం వల్ల విద్యార్థులు ఆరుబయటే భోజనం చేయాల్సిన దుస్థితి నెలకొంది. వంటలు చేసేందుకు వంట గది సరిగా లేదు హాస్టల్‌లో మాత్రం గదుల తలుపులు, కిటికీలు పాడైనప్పటికీ మరమ్మతులు చేయించడం లేదు. అరకొర గుంతల్లో వర్షపు నీరు నిలువడంతో దోమలు వృద్ధి చెంది విద్యార్థులకు వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. ఎస్టీ సెల్ఫ్ మేనేజ్మెంట్ కాలేజీ విద్యార్థులు సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో ఉంటూ హాస్టల్ పేరును భ్రష్టు పట్టిస్తున్నారు మందుకు బానిసలుగా మారి, సిగరెట్లు,గుట్కాలు, అంబార్లు,తింటున్నారు, అయినా హాస్టల్ వార్డెన్లు విద్యార్థులను ఎందుకు గాలికి వదిలేసారని ఆరోపణలు, వస్తున్నాయి, పేపర్లో వార్త ప్రచురుతమైన, పట్టించుకోని హాస్టల్ వార్డెన్లు,జిల్లా షెడ్యూల్డ్ కులాల అధికారులు ట్రైబల్ వెల్ఫేర్ జిల్లా అధికారులు పట్టించుకోకపోవడంపై, అనుమానాలు వెలువెత్తుతున్నాయి,

## తల్లి పాలు బిడ్డకి శ్రేష్టమైనవి వ్యవసాయ అధికారిని రూప.

కల్లూరు ఆగస్టు 06 ప్రజా జ్యోతి
కల్లూరు మండల పరిధిలో ముచ్చవరం గ్రామ పంచాయతీలో అంగన్వాడి కేంద్రం నందు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ సుజాత ఆధ్వర్యంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని, ఈ ముర్రుపాలు తాగటం వలన బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉ ంటుందని జీవితాంతం అనారోగ్య సమస్యలు రావని తెలియజేసి తల్లులకు బాలింతలకు గర్భిణీలకు సూపర్వైజర్ తగు సూచనలు సలహాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సులోచన శైలజ వెంకటలక్ష్మి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు వైద్య ఆరోగ్య సిబ్బంది ఆశ కార్యకర్తలు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## గిరిజన ఆశ్రమ పాఠశాలను పరిశీలించిన జిల్లా అధికారిని డి ఎం హెచ్ వో డాక్టర్ కళావతి భాయ్.

కల్లూరు ఆగస్టు 06 ప్రజా జ్యోతి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి భాయ్ బుధవారం కల్లూరు ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. అల్పాహారం పడక విద్యార్థినిలు అస్వస్థత



గురైన సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో వంట శాలను పరిసరాలను పరిశీలించి హాస్టల్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సీజనల్ వ్యాధుల పట్ల క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని మరియు ప్రభుత్వ డెలివరీల సంఖ్యను పెంచాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సీతారాం జిల్లా మలేరియా అధికారి డాక్టర్ వెంకటరమణ వైద్య అధికారి డాక్టర్ నవ్య కాంత్ హెచ్ ఈ ఓ రామారావు ఏఎన్ఎమ్స్ ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు

## ఆచార్య జయశంకర్ సేవలు మరువలేనివి

ఇల్లందు, ఆగస్ట్ 6, ప్రజాజ్యోతి:

తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త, ఆచార్య జయశంకర్ సేవలు మరువలేనివని మాజీ జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్ కొనియాడారు. బుధవారం జయశంకర్ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర స్వప్నికుడు ప్రొఫెసర్ జయశంకర్ అన్నారు. ఉమ్మడి పాలనలో నాడు తెలంగాణ రాష్ట్రంలో జరిగిన నష్టాలను కష్టాలను వివరిస్తూ,



తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షలను, ప్రజల్లో ఉద్యమ భావాజాలాన్ని ప్రొఫెసర్ జయశంకర్ రగిలించారని పేర్కొన్నారు. జయశంకర్ స్ఫూర్తితో ఉద్యమాన్ని కొనసాగించి మొక్కవోని దీక్షతో సాహసోపేత పోరాటం చేసి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని స్పష్టం చేశారు. జయశంకర్ ఆశించినట్టుగానే స్వయం పాలనలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్. రంగనాథ్, టిబిజికెఎస్ ఇల్లందు ఉపాధ్యక్షుడు మహమ్మద్ జాఫర్ హుస్సేన్, నాయకులు ఎర్రబెల్లి కృష్ణయ్య, అబ్దుల్ నబీ, మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, గిన్నారపు రాజేష్, నారపాక వసంతరావు, సామల రవితేజ, చాంద్ పాషా, మునిగంటి శివ, లలిత్ కుమార్ పాసి, పాలడుగు రాజశేఖర్, రామ్ లాల్ పాసి, కిషన్ పాసి, పరకపెల్లి రవి, బజారు సత్యనారాయణ, ఇమ్రాన్, బొప్పి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చుట్టూ 20 మంది ఆంధ్ర దోపిడీదారులు

- రాష్ట్రాన్ని దోచుకు తింటున్న రేవంత్ రెడ్డి అనుచరులు
- సమయం వచ్చినప్పుడు సీఎం బండారం బయటపెడతా
- మరోమారు సీఎం రేవంత్ రెడ్డి పై రెచ్చిపోయిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 06, (ప్రజాజ్యోతి) : తెలంగాణ సంపదను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్ర దోపిడీదారులకు దోచి పెడుతున్నాడని మునుగోడు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరో మారు సీఎం రేవంత్ రెడ్డి పై రెచ్చిపోయారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చుట్టూ 20 మంది ఆంధ్ర పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్లు, దోపిడీదారులు ఉన్నారని వారంతా రాష్ట్రాన్ని అన్ని వైపుల నుంచి దోచుకు తింటున్నారని ధ్వజమెత్తారు. సమయం వచ్చినప్పుడు వారి బండారం బయటపెడతానని తీవ్రంగా హెచ్చరించారు. గత వారం 10 రోజులుగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై పరోక్షంగా ప్రత్యక్షంగా విరుచుకుపడుతున్నారు. మంగళవారం సంస్థాన్ నారాయణపురం మండల పర్యటనలో ముఖ్యమంత్రి పై తీవ్రమైన ఆరోపణలు చేశారు. అవసరమైతే మునుగోడు ఎమ్మెల్యేగా రాజీనామా




చేసి ఉప ఎన్నికలు తెస్తానని హెచ్చరించారు. ముఖ్యమంత్రి పదవి ఆయనకే నిధులు ఆయనకేనా అంటూ ధ్వజమెత్తారు. బుధవారం తాజాగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హైదరాబాదులోని తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అనుచరుల ద్వారా కాంట్రాక్టులు, ప్రాజెక్టులు ,ఇసుక, మైనింగ్, భూ దోపిడీలకు పాల్పడుతున్నాడని తీవ్రమైన అవినీతి ఆరోపణలు చేశారు. తనకు మంత్రి పదవి రావడం లేదని దానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కారణమని భావిస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గత కొన్ని రోజులుగా ముఖ్యమంత్రి పై పరోక్షంగా, ప్రత్యక్షంగా ఆరోపణలకు దిగుతున్నారు. ఆయన చేసే పనులపై, మాటలపై వ్యతిరేకంగా స్పందిస్తూ రాష్ట్ర రాజకీయాలలో సంచలనంగా నిలుస్తున్నారు.

## ఓవైపు బీసీ రిజర్వేషన్ల పోరాటం.. మరోవైపు రాజగోపాల్ రెడ్డి ఆరోపణల పర్వం

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ తో ఢిల్లీలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో గత రెండు రోజులుగా జంతర్ మంతర్లో ధర్నా చేస్తున్నారు. ఈ ధర్మాకు ఇండియా కూటమి ఎంపీలంతా వచ్చే సంఘీభావం తెలుపుతున్నారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ స్వయంగా బీసీ రిజర్వేషన్ల కోసం ధర్నాలో పాల్గొంటూ బిజెపి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నారు. ఈ సమయంలో రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మునుగోడు



ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి రాలేదని ఆరోపిస్తూ కాంగ్రెస్ అధిష్టానాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఆరోపణలు గుప్పిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అంతా ఒకవైపు ఉండగా, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోవైపు నిలుస్తూ సొంత ప్రభుత్వం పైనే ఆరోపణలు గుప్పిస్తు సంచలనం రేపు తున్నారు. కేవలం మంత్రి పదవి రాలేదని కోపంతోనే రాజగోపాల్ రెడ్డి బ్లాక్ మెయిల్ రాజకీయాలకు దిగుతున్నాడని ప్రతిపక్ష పార్టీలు ప్రజలు గుసగుసలాడుతుండడం విశేషం.

# నేలకొరిగిన ఎర్రమందారం

- రాజులను ఎదురొడ్డి పేదలకు భూ పంపిణీ చేసిన అయోధ్య..
- కష్టకాలంలో కమ్యూనిస్టు పార్టీని కాపాడుకున్న యోధుడు
- అయోధ్య మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు
- శోకసంద్రంలో భద్రాద్రి జిల్లా ప్రజలు
- వివిధ రాజకీయ పార్టీ నాయకుల సంతాపం



సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు, సీనియర్ కమ్యూనిస్ట్ నాయకులు బొల్లోజు అయోధ్య చారి బుధవారం ఉదయం సూర్యాపేట నుండి హైదరాబాద్ వెళ్తున్న క్రమంలో ప్రమాదానికి గురై దుర్మరణం చెందడంతో ఓ ఎర్రమందారం నేలకొరిగింది. అయోధ్య చారి మరణ వార్త నియోజకవర్గ వ్యాప్తంగా వ్యాపించడంతో ప్రజలు దుఃఖ సాగరంలో మునిగిపోయి విషాద ఛాయలు అలుముకున్నాయి. మణుగూరు పట్టణంలో సంతాప సూచికగా చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో పట్టణంలో స్వచ్ఛంద బంద్ కు పిలుపునిచ్చారు.

మణుగూరు ఆగస్టు 06, (ప్రజాజ్యోతి) :

### కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలలో చురుకైన పాత్ర..

అయోధ్య చారి రామనుజవరం గ్రామానికి చెందినవాడు. వీర తెలంగాణ విప్లవ పోరాట గడ్డ నల్లగొండ జిల్లా నుండి ఈ ప్రాంతానికి వలస వచ్చారు. ఐదు దశాబ్దాల క్రితం ఈ ప్రాంతంలో భూస్వాములకు, పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించారు. భూ పోరాటాలు నిర్వహించి భూములు పేదలకు పంచారు. 18వ ఏట నుండి కమ్యూనిస్టు పార్టీ భావజాలాలు కలిగి పార్టీలో సభ్యుడుగా ప్రస్థానం ప్రారంభించి అనేక ఉద్యమాలు నిర్వహించారు. వృత్తిరీత్యా వడ్రంగి పని చేస్తూ అనంతరం ట్రాక్టర్ డ్రైవర్ గా రాణిస్తూనే కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలలో చురుకైన పాత్ర నిర్వహించారు.

### ఉద్యమాలకు ఊపిరి పోశాడు..

తమ రాజకీయ గురువు అయిన పాకాలపాటి వెంకటేశ్వరరావు (పెద్దబ్బాయి) అనుచరుడుగా పినపాక నియోజకవర్గంలో ప్రజా ఉద్యమాలకు ఊపిరి పోశాడు. పామరుడైనప్పటికీ గ్రామస్థాయి నుండి మండల కార్యదర్శి, నియోజకవర్గ కార్యదర్శి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా పనిచేశారు. ప్రస్తుతం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచేస్తున్నారు. అకుంఠిత దీక్షతో క్రమశిక్షణ కలిగి అంచలంచెలుగా ఎదిగారు. మణుగూరు జడ్పిటిసిగా గెలుపొంది ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులుగా పని చేశారు. ఈ ప్రాంతంలో ప్రతి పల్లె ప్రతి గ్రామంలో అయోధ్య అభిమానులు ఎందరో ఉన్నారు. ఆయన మరణ వార్త ఈ ప్రాంత ప్రజలలో తీవ్ర విషాదాన్ని నింపింది. అయోధ్య చారి లేని లోటు ఎవరు తీర్చలేరని పలువురు రాజకీయ పార్టీ నాయకులు కొనియాడారు.

### నేలకొరిగిన వామపక్ష గళం....

పీడిత తాడిత అణగారిన వర్గాల వైపు నిలబడి గొంతెత్తిన వామపక్ష గళం నేలకొరిగిన అరుణతార మూగబోయింది. నమ్మిన సిద్ధాంతాన్ని వీడకుండా పేద ప్రజల శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అర్పించిన కామ్రేడ్ బొల్లోజు అయోధ్య. ప్రజల గుండెల్లో స్థిరంగా నిలిచిపోయి కమ్యూనిస్టు పార్టీ కోసం పాటుపడ్డ గొప్ప నాయకుడు అయోధ్య. బడుగు బలహీన వర్గాల కోసం పోరాటాలు చేసిన మహానేత, తను నమ్మిన సిద్ధాంతం కోసం తన జీవితాన్ని ధారపోసిన త్యాగధనుడు. కార్మిక, కర్షక, పేద ప్రజల కోసం ఎనలేని%ష్ట్ర% పోరాటాలు చేసి విజయాలు సాధించి ప్రజల హృదయాలను గెలుచుకున్న యోధుడు. సిద్ధాంతానికి కట్టుబడి రాజకీయాల్లో మకుటం లేని రారాజుగా కమ్యూనిస్టుల వేగుచుక్కగా పేరుందిన మహానేత అయోధ్య. మణుగూరు మండలం రామానుజవరం గ్రామపంచాయతీ పరిధిలో



రాజులకి భూస్వాములకి ఎదురొడ్డి భూస్వాముల దగ్గర ఉన్న%బ% భూములను పోరాడి సాధించి పేద ప్రజలకు పంచిపెట్టిన చరిత్ర అయోధ్యది. ఎన్ని కష్టాలు వచ్చినా భారత కమ్యూనిస్టు పార్టీని వదలకుండా వివిధ పార్టీల నుండి పదవుల ఆఫర్లు వచ్చినా వాటిని తృణప్రాయంగా వదిలేసి పేద ప్రజల కోసం ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసి మణుగూరు ప్రాంతంలో ఉమ్మడి బూర్గంపాడు నియోజకవర్గం, ప్రస్తుత పినపాక నియోజకవర్గం వివిధ మండలాల్లో గ్రామాల్లో కమ్యూనిస్టు పార్టీ అంటే అయోధ్య, అయోధ్య అంటే కమ్యూనిస్టు పార్టీ అనే చందంగా ఈ ప్రాంతంలో అత్యంత సీనియర్ నాయకుడిగా పేరొందిన మహా నాయకుడు అయోధ్య. ఎర్ర జెండాకు నిలువెత్తు నిదర్శనం అలుపెరగని పోరాట యోధుడు ఎర్ర పూలవనంలో పూసిన మందార పువ్వు అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేసిన ఓ విప్లవ కెరటం. అయోధ్య మాటలు అణగారిన వర్గాలను వెన్ను తట్టి లేపేవిగా ఉండేది.

### మరో రాజకీయ శిఖరం నేల కొరిగింది..

భారత కమ్యూనిస్టు ఉద్యమంలో మరో రాజకీయ శిఖరం నేల కొరిగింది. ఐదు దశాబ్దాల పాటు



ఎర్రజెండా నీడలో పయనించిన కామ్రేడ్ బొల్లోజు అయోధ్య విశ్రమించారు. బుధవారం తెల్లవారు జామున సూర్యపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. పినపాక నియోజకవర్గంలో ప్రజా పోరాటాల సారథిగా, ఏజెన్సీ ప్రాంతంలో కమ్యూనిస్టు పోరాటాలకు, ఉద్యమాలకు ఆయన ఒక చిరునామా. కమ్యూనిస్టు విలువలకు, త్యాగానికీ, ఆదర్శాలకు, నిబద్ధతకూ నిలువెత్తు నిదర్శనం. ఆయన రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం. మచ్చలేని మహా నాయకుడు. విప్లవోద్యమమే ఊపిరిగా శ్వాసించి, జీవితమంతా ప్రజల కోసమే పరితపించి జనం మదిలో ప్రజా ఉద్యమ ధ్రువతారగా నిలిచి వెలిగారు.

### అలుపెరుగని విప్లవసూరీడు..

78 ఏళ్ళ జీవన గమనంలో జనమే తప్ప వ్యక్తిగతం లేని అలుపెరుగని విప్లవసూరీడాయన, నేటి రాజకీయ చదరంగంలో పదవుల కోసం అనేక రాజకీయ పార్టీలు మారుతూ స్వార్ధ రాజకీయాలు రాజ్యమేలుతున్న ఈ రోజుల్లో జీవితాంతం నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి చనిపోయే వరకూ కమ్యూనిస్టు యోధుడిగా కామ్రేడ్ అయోధ్య నిలిచారు. తన రాజకీయ పయనంలో ఎన్నెన్నో అణిచివేతలు, నిర్బంధాలకు గురైనా, గుండె నిబ్బరంతో తాను పట్టుకున్న ఎర్రజెండాను సమ్మున్నతంగా నిలబెట్టిన ధీశాలి. పినపాక నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా తను అండగా నిలిచారు. పేదలకు భూములనుపంచడంలో విశిష్ట పోరాటాలు నిర్వహించారు. నియోజకవర్గంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐని%ష్ట్ర% బలోపేతం చేయటంలో కీలక పాత్ర పోషించారు. దశాబ్దాలకు పైగా ప్రజా పోరాట ఉద్యమాల్లో పీడిత జననేతగా వెలుగొందారు. సుదీర్ఘ రాజకీయ చరిత్రలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తనదైన ముద్రతో ముక్కుసూటిగా అజాత శత్రువుగా, ప్రజా సమస్యలపై గళం వినిపించే నాయకుడిగా పేరొందారు. అపార రాజకీయ అనుభవంతో పినపాక నియోజకవర్గంలో రాజకీయాలను శాసించారు. కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యేలను గెలిపించడంలోను, పార్టీని విస్తరించడంలో కీలక పాత్ర పోషించారు. రాజకీయాలలో సుదీర్ఘ కాలం పాటు పని చేసి తన రాజకీయ చతురతతో ప్రత్యర్థులని మట్టి కరిపించారు. కమ్యూనిస్టు రాజకీయాలలో భీష్మునిగా నిలిచారు. నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా, క్రమ శిక్షణకు మారుపేరుగా ఎదిగారు. పేదలకు భూ పంపిణీ చేయడంతో పాటు అనేక ఉద్యమాల్లో ఆయన చురుగ్గా వ్యవహరించారు. అనుకోకుండా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన మరణంతో ఏజెన్సీ ప్రజలు పోరాటల సారధి అండను కోల్పోయారు. అయోధ్య మరణ వార్తతో మణుగూరు ప్రాంతంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

### వివిధ పార్టీ నాయకుల సంతాపం..

కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజా సంఘాల నాయకులు శోకసంద్రంలో మునిగారు. వివిధ పార్టీల నాయకులు సంతాపం ప్రకటించారు. ఎర్రజెండా ముద్దుబిడ్డగా, కమ్యూనిస్టు ఉద్యమ దివిటిగా నిలిచి, నింగికెగసిన కామ్రేడ్ బొల్లోజు అయోధ్య చారికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ విప్లవ జోహార్లు అర్పించారు. వారి కుటుంబానికి సానుభూతిని ప్రకటించారు.

అవినీతిపరుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన మహా నాయకుడు అయోధ్య. అణగారిన ప్రజల ఉద్యమాలకు కార్మిక, కర్షక పోరాటాలకు ముఖచిత్రంగా ఉండే ఓ గొప్ప యోధుడు, నికార్సైన కమ్యూనిస్టు నాయకుడు కామ్రేడ్ అయోధ్య 50 ఏళ్లుగా పినపాక నియోజకవర్గంలో ఎవరికి ఏ ఆపద, కష్టమొచ్చిన నేనున్నానంటూ ముందు నిలిచే ధీశాలి అయోధ్య. ప్రజా ఉద్యమాల కాలంలో ప్రభుత్వపరంగా ఎన్ని నిర్బంధాలు ఉన్నా నమ్మిన సిద్ధాంతం కోసం వెన్ను చూపని మహా నాయకుడు. అవినీతికి తావు లేకుండా ప్రజా ఉద్యమాలను నడిపించిన అలుపెరుగని పోరాట యోధుడు కామ్రేడ్ అయోధ్య. పేదలకు పెద్దదిక్కుగా అర్థ శతాబ్ద కాలం అవిశ్రాంతంగా ప్రజల కోసం కష్టజీవుల కోసం పరితపించి చివరి శ్వాస వరకు ప్రజల కోసమే పనిచేసిన మహానాయకుడు కామ్రేడ్ అయోధ్య.

# సీఎం పదవి ఆయనకే.. నిధులు కొడంగల్ కేనా..!?

- అవసరమైతే మళ్లీ మునుగోడు ఉప ఎన్నికకు సిద్ధం
- నిదిలివ్వకుంటే సెక్రటేరియట్ వద్ద రాస్తారోకో చేస్తా
- యుద్ధానికి పదివేల మంది సిద్ధంగా ఉండాలి
- నాకంటే జూనియర్లకు మంత్రి పదవులు ఇచ్చారు
- నాకు మంత్రి ఇస్తానని హై కమాండ్ మాటతప్పింది
- సీఎం రేవంత్ పై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాట్ కామెంట్స్
- అధికార కాంగ్రెస్ పార్టీలో రాజగోపాల్ రెడ్డి రాజకీయ దుమారం

సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 05, (ప్రజాజ్యోతి) : ముఖ్యమంత్రి పదవి ఆయనకే నిధులు కొడంగల్ కేనా అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. కొడంగల్ కు 5000 కోట్ల నిధులు కేటాయించడంతో తనకు నిద్ర పట్టడం లేదన్నారు. అవసరమైతే మునుగోడు లో మళ్ళీ ఉప ఎన్నికకు కూడా వెనకాడ బోనని కాంగ్రెస్ హై కమాండ్ ను కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హెచ్చరించారు. రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అయిన కోమటిరెడ్డి రాజగోపాల్



రెడ్డి కి మంత్రి పదవి రాకపోవడంతో నిత్యం సొంత పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఏదో ఒక సాకుతో రాజగోపాల్ రెడ్డి విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. ఇటీవల ఓ పత్రిక వార్షికోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓనమాలు రాని వారు కూడా విలేకరులుగా చలామణి అవుతూ నిజమైన జర్నలిస్టులకు మచ్చ తేస్తున్నారని విమర్శించారు. అంతకుముందు 10 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా తానే ఉంటానని రేవంత్ రెడ్డి ప్రకటించుకున్నారు. ఈ రెండు అంశాలపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్యమంత్రిని సోషల్ మీడియా ద్వారా విమర్శిస్తూ వస్తున్నారు. మంగళవారం ఒక అడుగు ముందుకు వేసి ఏకంగా పదవి ఆయనకే నిధులు కొడంగల్ కేనా అని నిలదీశారు. మంత్రి పదవి ఇస్తానని కాంగ్రెస్ హై కమాండ్ మాట తప్పారని ధ్వజమెత్తారు. మునుగోడు అభివృద్ధికి నిధులు ఇవ్వకుంటే పదివేల మందితో సెక్రటేరియట్ ముందే రాస్తారోకోకు దిగుతానని హెచ్చరికలు చేశారు. మరో అడుగు ముందుకేసి అవసరమైతే మునుగోడులో మరో ఉప ఎన్నికకు వెనకాడ బోనని స్పష్టం చేశారు. దీనితో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాటలు సంచలనం రేపుతున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీలో ఉంటూ సొంత పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై రాజకీయ విమర్శలకు దిగుతుండడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, ప్రతిపక్ష పార్టీల నాయకులు ఒకింత ఆశ్చర్యానికి గురవుతున్నారు. తాను బిజెపిలో ఉన్న సమయంలో తన వద్దకు వచ్చి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని నీకు మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చి పార్టీలోకి తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఎల్బీనగర్ నుంచి తనను పోటీ చేయమని చెప్పినా మునుగోడు ప్రజలే నాకు ముఖ్యమని ఇక్కడి నుంచి పోటీ చేశానని, భువనగిరి పార్లమెంటు సభ్యుని ఒంటి చేత్తో గెలిపించాలని కాంగ్రెస్ హై కమాండ్ కు గుర్తు చేశారు. తాను రాకుంటే మునుగోడు తో పాటు పలువురు ఎమ్మెల్యేలు ఓడిపోయే వారిని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక పోయేదని



రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఇంత చేసినా తనకు మంత్రి పదవి ఇవ్వలేదని విమర్శించారు. మంత్రి పదవి ఇచ్చినా ఇవ్వకపోయినా తాను మునుగోడు ప్రజల అభివృద్ధి కోసమే పని చేస్తానని స్పష్టం చేశారు. మంత్రి పదవి రాకపోవడంతో ఆగ్రహంతో ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన మాటల ద్వారా ప్రభుత్వం పై, కాంగ్రెస్ నాయకులపై తన అక్కసు అక్కడక్కడ సమావేశాలలో వెలగకుతున్నారు.

### మునుగోడు ప్రజల అభివృద్ధి ముఖ్యం:

వెనకబడిపోయిన మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి కోసం తాను నిరంతరం కృషి చేస్తున్నానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం సంస్థాన్ నారాయణపురం మండలం లోని లచ్చమ్మ గూడెం లో 33/11 కెవి విద్యుత్ సబ్స్టేషన్ ప్రారంభించారు. చిమిర్యాల గ్రామంలో 33/11 కెవి విద్యుత్ సబ్స్టేషన్కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ వెనకబడిపోయిన మునుగోడు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి తాను నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. విద్యా, విద్యుత్తు, ఆరోగ్యం, రోడ్లు కరెంటు, ప్రాజెక్టుల వంటి సమస్యల పరిష్కారం కోసమే నిరంతరం ఆలోచిస్తున్నట్టు తెలిపారు. ఈ అభివృద్ధి ని తానొక్కడి నే చేయలేనని తనకు సోదరునిగా పనిచేస్తున్న సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సహకారం ఉండాలన్నారు. తనతో పాటు అధికారులు, ప్రజలు, కార్యకర్తలు కూడా సహకరించాలని సూచించారు. అందరం కలిస్తేనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందని దీనికోసం ఎంతవరకైనా పోరాడుదాం అని వివరించారు.

### చర్లగూడెం ప్రాజెక్టు, రాచకొండ లిఫ్టును సాధిస్తాం:

చర్లగూడెం ప్రాజెక్టు తో పాటు, సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలాలకు సాగునీరు అందించడానికి రాచకొండ లిఫ్టును సాధిస్తానని రాజగోపాల్ రెడ్డి వివరించారు. రాచకొండ లిఫ్ట లేకుంటే ఈ రెండు మండలాలకు సాగునీరు సాధ్యం కాదని, ఎక్కడి నుంచి నీళ్లు రావని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉందని ఇప్పటికే 1800 కోట్లతో ఎద్దుల రిజర్వాయర్ పనులు కోసం టెండర్లు పూర్తయ్యాయన్నారు. రాచకొండ లిఫ్ట్ ఇరిగేషన్ కు 1200 కోట్ల రూపాయలు అవసరమవుతాయని అంచనా వేస్తున్నట్లు వివరించారు. రోడ్లు ,ప్రాజెక్టులు, విద్యుత్తు విద్యా తో పాటు పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయిస్తానని వివరించారు. ఈ కార్యక్రమాలలో సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, డిసిసిబి ఛైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి. రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ మాజీ ఛైర్మన్ వెన్ రెడ్డి రాజు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జక్కలి ఐలయ్య యాదవ్, ఆర్డీవో శేఖర్ రెడ్డి, తాసిల్దారు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీలు గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, వాంకుడోత్ బుజ్జి నాయక్, మాజీ జెడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేశం, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, కలకొండ సంజీవ, మాజీ సర్పంచులు దోనూరు జయపాల్ రెడ్డి, కరెంటు శ్రీను నాయక్, కొండేటి నరసింహ, మానుపాటి సతీష్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ వెలిజాల రామచంద్రం, కాంగ్రెస్ నాయకులు మందుగుల బాలకృష్ణ, ఎండి అక్బర్, ఏపూరి సతీష్ కుమార్, కుక్కల నరసింహ, ఉప్పల లింగస్వామి, పర్సనబోయిన నరసింహ, జక్కలి విక్రం, గుత్తా శేఖర్ రెడ్డి, పగిళ్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967